విజ్ఞప్తి.

పాఠకమహాశయులారా !

ఈనాటకములోని కథ చాలవఱకు స్వకపోల కల్పితము. గీర్వాణోత్తరహరివంశములోని చిన్నసారాంశమును మాత్రి మీ కథాకల్పవల్లి కతికితిని.

ఇంతకుమున్ను 'సురభికుసుమ' మను నవల మాత్రమే వ్రాసి యున్నాను. నాటకములు వ్రాయుట కిదియే నాప్రథమ ప్రయత్నము. భాషాపరిచయముగాని, నాటకరచనావిధానము గాని యంత బాగుగా నెఱుంగని నేను నాటకరచనకు దొరకొనుటకుఁ గల కారణము దృశ్యప్రబంధమునందు నాకుఁ గల్గియున్న యమితానురాగమును, గాథయందున్న భక్తియుఁ గాని సమర్థుడ ననికాదు. ఇం దనేకస్ఖాలిత్యములు మీకు గాన్పించును. వానినన్నియుఁ దమరు నాకెఱింగించిన చో మీకు నమస్కారశతంబు లర్పించుచు ద్వితీయముద్రణమునం దాదోషములు సవరించుకొందును. ఇందన్యగ్రంథములనుండి గైకొనిన పద్యములకు గుర్తుంచితిని.

దీనిని రచించుసందర్భమున నాకుఁ దగు ప్రోత్సాహమొసంగిన మ॥ రా॥ శ్రీ భాస్కరుని వీరరాఘవరావుపంతులుగారికి నేను కృతజ్ఞతాపూర్వకవందనశతంబు లర్పించుచున్నాడను. ఈగ్రంథము తాలూకు సర్వహక్కులును కురుకూరి సుబ్బారావుగారి కొసంగి వైచితిని.

ఇట్లు భాషాభిమాని,
కె. వి. హనుమయ్య,
గ్రంథకర్త.

పెరుమాళ్లపల్లె,
వినుకొండ తాలూకా.

ఈనాటకమున వచ్చు ముఖ్యపాత్రములు.

పురుషులు.

1. శ్రీకృష్ణుఁడు — అవతారపురుషుఁడు.
2. అక్రూరుఁడు—శ్రీకృష్ణభక్తాగ్రగణ్యుఁడు.
3. ఉద్ధవుఁడు — కృష్ణుని చెలికాఁడు.
4. వేదవుఁడు—ఒకయాదవుఁడు.
5. గోపబాలుఁడు — వేదవుని భటుఁడు.
6. పుంగవుఁడు—వేదవుని మామ.
7. నారదుఁడు—దేవర్షి.

నలువురు పెద్దలును ఎనమండ్రు మాయవేదవులును సందర్భానుసారముగాఁ బ్రవేశింతురు.

స్త్రీలు.

1. చంద్రముఖి—వేదవుని భార్య.
2. మాలిని—చెలికత్తె.
3. రాధ—శ్రీకృష్ణుని ప్రియురాలు.
4. గోపిక—రాధ చెలికత్తె.
5. రుక్మిణి — కృష్ణుని పట్టమహిషి.

శ్రీ

రాధాకృష్ణలీల

అను

చంద్రముఖీగర్వభంగము.

నాంది—ప్రస్తావన.

ఉ. శ్రీవసుధాభరంబును హ । రింపగ దుష్టుల సంహరించి భ
క్తావళిబ్రోచి ధర్మము స । మాధృతి నిల్పఁగ నుద్భవించి రా
ధావనితామణిన్ గడుము । దంబునఁ గౌఁగిటఁజేర్చు గోపికా
దేవుఁడుఁ బ్రోచుఁగాత శుభ । దృష్టిని సభ్యుల నెల్లవేళలన్.

ప్రస్తావన.

సూత్ర—[కుసుమములంజల్లి సభనెల్ల కలయజూచి] ఓహోహో ! కథాగౌరవ మెదనిల్పి యేతత్కథాశ్రవణకుతూహలురై సభ్యులెల్ల సకాలమునకే విచ్చేసి తమతమ స్థానంబు లలంకరించి యుండిరి. ఇంకాలస్యమెందులకు ? (అని తెరవైపు జూచి) నటీ ! ఇటురమ్మా.

నటి—(ప్రవేశించి) మనోహరా ! సేవకురాలి కేమియాజ్ఞ?

సూత్ర—నాయాజ్ఞ నీవిదివరకే యెఱుంగుదువు ; మఱల నడిగెద వేల ?

నటి—ఏదేనొక నాటకము బ్రదర్శించి సభ్యుల నానందింపజేయవలయు నని యాజ్ఞాపింప వల్లెయంటిని. అట్లే యంతయు సిద్ధముగానున్నది. ఏనాటకము బ్రదర్శించుట కాజ్ఞయని యడుగుచుంటిని.

సూత్ర—ఏదియైనను భక్తిరసప్రధానమగు నాటకము బ్రదర్శింపవలయును.

నటి—ఇప్పటి జనులకు సాంఘిక ప్రదర్శమందున్న గౌరవము భక్తి

రసప్రధానశీలనము దిలకించుటయందు లేదేమోయని సం
శయించుచున్నాను.

సూత్ర—సాంఘికదురాచారము లడంచుట కవి యుత్తమము లేకాని
వానికంటె నివి యెక్కువగా జూడవలయును. కారణమేమం
టువా ?

తే. గీ. పలురసంబులయందు నా। భక్తిరసమె
శాశ్వతంబయి నిల్చు ని। జగతియందు
నారసాస్వాదనానంద। మనుభవించు
మనుజులకు ముక్తి కరతలా। మలకమగును.

కావున భక్తిరసమునకు మించినరసము లేదు. అందుచే రాధాకృష్ణ
లీలయను చంద్రముఖీగర్వభంగ మనునూతననాటక మిప్పు
డాడుదము.

నటి.—ప్రాణేశ్వరా ! మీయాజ్ఞ కనుంగొందాటఁ జాలను. ఈనాటక
మేకవి విరచితమో యెఱుంగఁ జేయ బ్రార్థితులు.

సూత్ర—వెఱ్ఱిదానా ! కవిపేరును బట్టియా గుణంబులు విమర్శింతువు!
కానిమ్ము. నీయభిలాష మేలగాదనవలయును. ఈతఁడు శ్రీ
రామభక్తుండగు కంచెర్ల గోపన్నగారి వంశీకుఁడు. ఆత్రేయ
సగోత్రుఁడు. యాజ్ఞవల్క్యసూత్రబ్రాహ్మణుఁడు. కంచెర్ల
వేంకటహనుమయ్యనామధేయుఁడు.

నటి—అట్లనా? భక్తకుటుంబములో నివాఁడగుటచే నీతనిగ్రంథమునం
దుగూడ భక్తిరసము చిప్పిలుచుండవచ్చును. తప్ప కీనాటక
ము బ్రదర్శించి ప్రేక్షకుల నానందింపజేయుదమురండు.

(అని యిర్వురు నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.

శ్రీ

రాధాకృష్ణలీల

అను

చంద్రముఖీగర్వభంగము.

ప్రథమాంకము.

ప్రథమరంగము.

స్థలము :— రేపల్లెవాడలోని యొకవీధి.

[నారదుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

నార— 1 వ అనుబంధము.

ఆహా! కాల మొంతివ్యత్యాసమై కనుపడుచున్నది.

మ. కని లోకంబులు మోసపోవునటు పూ । ర్వస్నానముల్ జేసి సం
ధ్యను మాన్యాలల దొమ్మరింగ్ల కెలమిన్ । దారాపుసన్ సామ్యమున్
జనులాడన్ వినియుంటిగాని యదియే । సత్యంబుగా ద్వాపరం
బుననే కన్పడె నింక నాకలియుగం । బున్ జూడ నెట్లుండునో?
ఎట్లుండునో యని సంశయింపవలసిన యగత్యమేమియు లేదు.

సీ. మనుజుల భ్రమపెట్టి । ధనలాభమును బొంద
కపటసన్యాసులై । గ్రాలువారు,

మాతాపితురుభక్తి । లేశంబున లేక
　　　　పైపయినటన గ । న్పఱచువారు,
ఉదరపూజను గోరి । యెదలేని హరిభక్తి
　　　　గలయట్లు జరియింపఁ । దలఁచువారు,
మగల మోసముజేయ । మహిత పాతివ్రత్య
　　　　మహిమాన్వితల యట్లు । మసలువారు
తలఁపఁగా "ధనమూలమి । దం జగత్తు"
టంచు నెంచి మోసమున న । ర్తించువారగ
లీయుగంబుననే యిట్టు । లెనయుచుండఁ
గలియుగము కోటిగుణితంబు । కాకపోనె!

సందియము లేదు. కోటిగుణితం బన్నమాటయేమి? శతసహస్ర కోటిగుణితంబుగా వచ్చుననుటకు సందియము లేదు..... ... ఔరా! చంద్రముఖి కెంతగర్వము. వెనుకటి మహాపతివ్రత లెవ్వరును దన కాలిగోటి కెనగారని గర్వించుచున్నది. వారి యం దేమేమియో లోపంబు లెత్తి చూపుచు, తనయం దట్టి లోపంబులేమియు లేవని నిరూపించుచు నెవ్వరెక్కుడువారో జెప్పుమని తన చెలినడిగి నప్పు డామె నిజమెఱింగింప నిష్ట ముండియు నట్లెఱింగించినచో దనబ్రదుకు జెడిపోవునను భయంబు పెంపున విధిలేక "అమ్మా! మీకాపతివ్రతలు సాటి రారని జెప్పినది." ఆమాటలతో నిక్కముగా దానే మహాపతి వ్రతనియు, తనవలననే జగముద్ధరింపఁ బడుచున్నదనియు దలంచి మహామహులనేని లెక్కింపకుండ నున్నది. ఔరా! ఇట్టి పనికిమాలినవారింక నెందఱున్నారో గదా?

సీ. పనికిమాలినపొట్ట । కునుదాసులై నీచ
　　　　పనులెన్నొ జేయ బా । ల్పడెడివారు,

నిజమాడ మెడబట్టి । యజమాని గెంటునన్
భయమున నన్నృతము । బలుకువారు,
కాసులు రెండుండఁ । గండ్లమూసుకపోయి
క్రిందు మీఁదెఱుఁగక । ప్రేలువారు,
తనదోష మొరులపై । ననువుగాఁ బడద్రోసి
తామహాత్ములమంచు । దలఁచువార,
లాత్మ సంస్తుతి పరనింద । లందు మునిఁగి
యననిఁ దమయంతవారు లే । రని తలంచి
యన్నిటను మాయ లెన్నెన్నో । బన్నువారు
వాయు వట్టుల జగమెల్ల । వరలుచుండె.

మహాపతివ్రతామణినని విఱ్ఱవీగి యందఱను నిందించుచున్న నీచం
ద్రిముఖి కొకమారు శృంగభంగం బొనరించి యేదాసిచే
నిప్పుడిది మెప్పించు కొనుచున్నదో కట్టకడపట కాదాసిచేత
నే నిదినిందింపఁ బడునట్లొనర్చి జగమెల్ల మేలమాడు నట్లొ
నర్పవలయును. కావున నేనరిగి శ్రీకృష్ణభగవానున కీయు
దంతం బెఱింగించి యాపైన నీమె గర్వపరిహారమగున ట్లేదేని
యొకయుక్తి బన్నించి యీమె నధఃపాతాళములలోని కణచి
తీరెదఁగాక.

2. వ అనుబంధము.

(నిష్క్రమించును.)

ద్వి తీ య ర ం గ ము.

స్థలము:—చంద్రముఖ గృహాంతర్భాగము.

[చంద్రముఖియు, మాలినియుఁ గూర్చుండియుండఁగా దెర లేచును.]

మాలి—దేవదేవు డెందులకమ్మా! ఇంతరాత్రిమున కాతఁడుగూడ రావలయునా? మన నందయ్య కుమారుఁ డెట్టి పతివ్రతా మణినైనను నిముషములోఁ లోఁగదీసి తనదానినిగా నొనర్చు కొనును. బృందవృత్తాంత మీవెఱుంగవు గనుకనా?

చంద్రి—మాలినీ! బృంద సంగతి నాచెంతఁ జెప్పకుము. మాయ వేషమును గాంచి మగడనుకొని పరపురుషాలింగనం బొన ర్చుకొనిన బృందగూడ మహాపతివ్రతయే యనుకొనుచుం టివా? ఎంద ఱెన్నిమాయ వేషములు వేసికొనివచ్చి యెన్ను న్నను నిజముగు తనభర్త యెవ్వఁడో గనిపెట్టఁజాలని చాఁదు దియేగా దనవలసి నప్పుడు మహాపతివ్రతయని యనుటకు నోరాడునా?

కం. చాయగతి తనదుచిత్తము
పాయక తనభర్తయందుఁ బరిగిన యేనిన్
న్యాయముదప్పిన పురుషుల
మాయారూపంబుగాంచి మనుతం బడునే?

నిక్కముగు సాధ్వియైన దానిని దేటిబాటి చూచుట కానందయ్య కుమారునకుఁ గాదుగదా ముక్కంటికైననుఁ దరముగాదు.

మాలి—అమ్మా! అట్లనకుము. మననందయ్య కుమారుండన సామాన్యుండు గాఁడు. అతఁడురాధికాస్వాంతుఁడు. గోపికావ ల్లభుఁడు. గోపికాంగన లెంద ఱాతనికిఁ బ్రియురాండ్రైయు న్నారో జూడుము. తమతమ భర్తల యనుజ్ఞలం బడయకయే శ్రీకృష్ణపాదారవింద సేవ జేసి తరింపవలయునని నిత్య మెంద

ఈ వనితారత్నము లామహామహునిచెంత కరుగుచుండుట లేదు. నీవు చూచుచుండుట లేదు.

చంద్రి—వారందరునుజారాంగనలే యనవలయును. నిజనాథునికంటె దైవము కాంతకులేదని వేదములుఘోషించుచుండ, నిజనాథుని మోమైనఁజూడక, నిజనాథునియాజ్ఞయైనబడయక, పరపురుష సందర్శనోత్సాహంబున బరుగులెత్తువారు జారాంగనలుగారా? అట్టివారికి స్వర్గ మాకాశకుసుమముగాదా? వారికే కాక వారిముఖావలోకన మొనర్చిన వారికిగూడ నరకము కరతలామలకమైయుండును. కృష్ణుఁడైనను దన్ను గౌరవించు జారస్త్రీల యొద్దకే వెడలునుగాని నావంటి సతీరత్నముల యొద్దకెన్నడును రాడు. సంగతి సందర్భంబు లెఱుంగక వచ్చినను బృంద చెంత సాగినట్లు నాచెంత సాగదు.

[చాటుగా శ్రీకృష్ణనారదులు బ్రవేశింతురు.]

కృష్ణు—(అపవారించి) నారదా! ఇప్పుడు మాట్లాడినదే చంద్రముఖయైయుండును. దీని కామాలిని యేమిసమాధానం బిచ్చునో వినదము.

మాలి—అమ్మా! ఈపురంబున మీలొక్కరిట్లనుచున్నారు. మిగిలిన తరుణీమణులందఱేమనుకొనుచున్నారో మీరెప్పుడైన వినియున్నారా? ఆశ్రీమన్నారాయణుని యవతారములలో నీకృష్ణావతారమొకటియనియు, యీమహామహుని పాదసేవయొనర్చి యీతనిఁ బొందగలిగినచో దమకింక జన్మలేదనియు వైకుంఠము గరతలామలకమై యుండుననియు దలంచుచున్నారు. ఆదివ్యమంగళవిగ్రహము నొక్కసారి కన్నులార జూచినచో నెట్టి ఱాయివంటిహృదయముగల స్త్రీయైనను నగ్నిపైఁ బడ్డవెన్నచందంబున నగునందును. నీవాతని నెన్నఁడును జూడ

లేదనుకొందును. ఆకురులయందము — ఆముక్కు—కన్నుతీరు— ఆముఖకాంతి— ఆకనుబొమ్మలపొందిక— కమలములవంటి యాకనులయందము— ఆకస్తూరితిలకము— ఆపెదవులసొగసు— ఆవిపుల వక్షస్థలపొందిక— ఆబాహువులనిడుపు— ఆహర్యక్షుని భమధ్యము—ఆపదములసొంపు— ఆహాహా! ఆమహామహుని వర్ణింపనాతరమా? వేయేల? ఒక్కమారాదివ్యసుందరమన్మథ విగ్రహమును దనివారగాంచిన నెట్టి పతివ్రతామణియైనను తనసతీత్వమునకుఁ దిలోదకము లర్పించి యాతవి బాహువల్లరులఁ జిక్కకొనకుండునా?

చంద్ర—మాలినీ! నిన్నుబోలు చిత్తభ్రాంతిగలవారి కాతఁడట్టియందగాఁడై గాన్పించునేమోగాని నావంటియుత్తమరాలికంటి కాతఁ డధమాధముని బోలె గన్పడును.

మాలి—నీవాతనినొక్కమారుగాంచి యట్లనినచో నేనంగీకరింతును. నీవెన్నియన్నను సరియెగాని— నీవంటి విద్యావతికి— నీవంటి మించుబోడికి—నీవంటియందకత్తియకు—ఆశ్రీకృష్ణుఁడే పతియైనచో నెంతయోబాగుండెడిది.

చంద్ర—ఛీఛీ! జారచోర శిఖామణియని జగత్ప్రసిద్ధిగన్న యానీచుని నామము నాకు వినిపింపకుము.

మాల—అమ్మా! క్షమింపుము.

చంద్ర—మాలతీ! చక్కనివాఁడైనచో భర్తగానంగీకరింపవలయునని యు, లేనియెడల లేదనియు దలంపకుము. మనతలిదండ్రు లెవ్వనిని దెచ్చి మనకు గూర్తురో యాతఁడు—

* కం. ధని యధనుఁడు రూపసి యొ
ప్పనివాఁడు, వివేకి, మూఢ ! భావుఁ డరోగుం

డనుగతరోగుఁ డనక యం
గన పతిఁ బాటింపవలయు । గామధ్వంసీ.

అనిధర్మ శాస్త్రములు బలుకుచున్నవి. నావంటిపతివ్రతలంద ఱాధర్మ శాస్త్రమునకు గట్టుబడి యుండవలయును.

కృష్ణు — (అపవారించి) నారదా! ఈమెశ్రోత్కర్ష వినజాలకున్నాను. నీవుచెప్పినదంతయు సత్యమై గన్పట్టుచున్నది. నీవనిన ట్లీమెకు శృంగభంగ మొక్కమారొనరింప వలసినదే.

నార — దేవదేవా! అహంభావత్వమడపకున్న పట్టపగ్గము లుండునా?

మాలి — (తనలో) అబ్బా! ఈమె తనకు దానెంతగాబొగడుకొనుచున్నది. (పైకి) అమ్మా! ఇప్పట్టుననీవు దక్క నాకింకెవ్వరును • పతివ్రతామణులు గన్పట్టుటలేదు. ముందెవ్వరైన జన్మింతురేమో చెప్పఁజాలను.

చంద్ర — మాలినీ! నానిశ్చితాభిప్రాయమెఱింగించెదను వినుము.

సీ. బ్రహ్మాభవాదుల । బాలురగాఁజేసి
శుభములందిన యన । సూయకంటె
చిచ్చునంజొరబడి । చెక్కుచెదరకుండ
చిచ్చువెల్వడియున్న । సీతకంటె
యొంటిమై పైఁబడ । నుంకించు యెరుకను
నట్టెమాడ్చిన దమ । యంతికంటె
యముని వెంటనె బోయి । యతనిమెప్పును బొంది
విభునిబడసిన సా । విత్రికంటె
సూర్యునకు శాపమిచ్చిన । సుమతికంటె
రహిగలట్టి తక్కినపతి । వ్రతలకంటె
చంద్రముఖయే పతివ్రత । జగతిననుచు
లోకులనుకొను నటులుండ । లోఁదలంతు.

నాకట్టి ముఖ్యోద్దేశముగల్గుట కేమికారణమో నీవెఱుంగకున్న నన్నెగ తాళి జేయసమకట్టెదవు? అనసూయ విగతవస్త్రయైనది. సీత రామునిచే విసర్జింపఁబడినది. దమయంతి దాస్యమొనరించినది. సావిత్రి పరపురుషుని వెన్నాడినది. సుమతి తనభర్తకొకముండను దెచ్చినది. ఒక్కొక్కచెంత నెన్నుటకైన లోపములున్నవి. అట్టిలోప మావంతయు లేకుండ నేనీతనువు వెళ్లబుచ్చితినేని మహాపతివ్రతలకందరకును శిరోమానికము నగుదును. ఇది నాయాశయము. ఇందు నేను కృతార్థురాలనైతినేని నాజన్మ తరించినట్లెంచవచ్చును. పతివ్రతాలక్షణము లేమియు లేకున్న నాకట్టియాశ జనించుట కవకాశము లేదుగాని యిప్పుడట్టి యవకాశముబూర్ణముగా లభియింప నేలవిసర్జించుకొనవలయును. నేను మహాపతివ్రతనను విఖ్యాతి నార్జించితినయేని యామెదాసియు ప్రతిభావంతురాలే యని లోకు లనుకొనక మానరు. నామరూపములు లేకుండ బోవలసిన నీవుగూడ నామూలమున జిరస్మరణీయ వయ్యెదవు? అంతకంటె నీకింకేమిగావలయును. దమయంతి పైబడబోయివ యెరుక దుర్మార్గుడైనను వాఁడు చిరస్మరణీయుఁడయ్యెను. అట్టిది సన్మార్గురాల వగు నీవు చిరస్మరణీయవు కాకపోవుదువా?

కం. మనచారిత్రమె కథగా
గొని విరచించుచునుందు \ గొప్పకవీంద్రుల్
ఘనతరకార్యము లెన్నియొ
వనితా! మనకంతకంటె \ వలసినదేదే.

మాలి—అమ్మా! నీవనినట్లు జరిగినచో మనకంతకంటె వలసినదింకేమున్నది? చతుర్దశభువనంబులయందును పేరెన్నిక గన్న సత్సతీమణియను విఖ్యాతి నీకును, ఆమహాపతివ్రతచే నాదరింపఁబడి

నదను కీర్తినాకును వచ్చినచో సంతసించగావలసిన దేమియు లేదుగాని యట్టివిఖ్యాతి గణించుకొంటయే దుష్కరమని భావించుచున్నాను. అందున నహంభావముగలవారి కది గగన కుసుమమేయనవచ్చును.

చంద్రి—అనఁగా నే నహంభావముగలదాన ననియటే నీ యభిప్రాయము.

మాలి—కాదమ్మా! అత్యాచారసంపన్నుఁడెత్తి యెత్తి యోగిలాకుపై ననే యమగునైచునట్లు-శాస్త్రయుక్తముగా మాట్లాడదలచిన వాఁడే యూదియూది యపశబ్దములాడునట్లు- తప్పువ్రాయు దునేమో యని పట్టిఁబట్టి వ్రాయువాఁడే తప్పువ్రాయునట్లు-నిరోగిగానుండవలయునని నిరంతరమును మందులుమ్రింగువాఁడే నిరంతరరోగపీడితుఁడైనట్లు-నీపట్టుదల తారుమారై నీకు శృంగభంగమొనఁగూర్చునేమోయని నాకు భయముగానున్నది.

కృష్ణ —(అపవారించి) నారదా! మాలిని మిగుల ధైర్యముగా మాట్లాడుచున్నదే.

చంద్రి—మాలినీ! నీకు మతిభ్రమణమొదవుచున్నది. ఏదేనొక కార్యమొనర్పవలయునని లక్ష్యముంచి పనిజేయువాని కాలక్ష్యము గుదురునట్లు—నాకార్యదీక్ష నాకు సహకారియై తీరును. నాకంను జయము లభించితీరును.

సీ. దేవదేవునిగాంచు । దీక్షమై కానల
జేరిధ్రువుఁడు కార్య । సిద్ధిగాంచె,
సావిత్రి మగనికై । జమునితో సాధించి
సాధించి వెంటాడి । జయము గాంచె

సత్యహరిశ్చంద్ర । సార్వభౌముఁడు తన
వ్రతమందు సుస్థిర । ఫలముగాంచె
దమయంతి యెరుకను । దగ్ధంబుగావించి
తనసతీత్వమునిల్పి । ఘనతగాంచె
వీరలెల్లరు నావంటి । వారెగారె
జయముబొందంగ యత్నముల్ । సలుపలేదె
యత్నములొనర్చి యపజయ । మందినారె ?
పట్టుదలయున్న కార్యలా । భంబులేదె ?

మాలినీ ! ఏకార్యమునకైనను మనము వెఱవరాదు. అట్లు వెఱచుట ధీరలక్షణముగాదు.

తే. గీ. తలపడేపని కాదని । తలచి జడుఁడు
తలఁచి వెంటనే విడచును । ధ్యముఁడు వెఱచి
తలఁచి నటుజేసి ఫలమును । త్తముఁడు బొందు
స్వప్రయత్నము విడరు ప్ర । జ్ఞాధికు లిల.

కాఁబట్టి నాయెడ నీవు సంశయింపకుము. అన్నట్లు నెచ్చెలీ ! నేను నాపుట్టింటికి వెడలవలయుననుకొంటిని గదా ? నీవువెడలి మనసోమశర్మను దోడ్కొనిరమ్ము.

కృష్ణ—(అపవారించి) నారదా ! మనము వెడలి యీమె ప్రయాణమాపవలయును. ఆ వెనుక నీమె మనోధైర్య మెట్టిదో పరిశోధింతము. రమ్ము. (ఇరువురు వెడలుదురు.)

[అప్పు డక్షయపాత్రతో, పంచాంగముతో సోమశర్మ ప్రవేశించుచున్నాడు.]

సోమ—సీతారామాభ్యాన్నమః-ఈ-ఈ-వె-వె-వే-శ...దదదదశమీ సోవా-వా-వారం. రే-రే-రే-వతీ నక్షత్రం ప-ప-పప-గలు పన్నెండు ఘడియలకు వ-వ-వ-ర్జం.

చంద్రి—(లేచి) బ్రాహ్మణోత్తమా ! నమస్కారము.

సోమ—ధి-ధి-దీర్ఘాయురస్తు. శశశతకోటి-పిపిపిల్లలుగలిగి-అ-అ-అనంతకోటి--ఆదాయముగల్గి-వ-వ-వ-వర్ధిల్లుము.

మాలి —(నవ్వును)

సోమ—(కోపముతో) నినినీననవ్వుకుకుకూలిపోను. దదదాసీ ముండవు. నననన్నెక్కిజీపిస్తావ వ-వ-వ-షె-మిడిమే-మే-మే-లపుము-ముం-డ.

మాలి—స్వామీ ! మీనత్తికి నేను నవ్వలేదు.

చంద్రి—స్వామీ ! దానిమాట కేమిగాని, మాపుట్టినింటికి వెడలవలయునని యున్నది. ముహూర్తముంచి చెప్పుడు.

సోమ –(పంచాంగమును జూచుచు) యి-యి యీసంవత్సరము ముముమాఘమి ముముమ్మాఘనెలలు. అ-ఆఅ-నతల ఆషాఢం ఇ-ఇ-ఇల్లుకదలకూడదు. శశశ శ్రావణ భాద్రపదములు వవ వర్షాకాలము. అఅఆశ్వీయుజము ఆ అఅనుకూలము క క కాదు క-క-కార్తికము కకకకదలరాదు. మార్గశీర్షముచుచుచుక్కెదురు. పుపుపుపుష్యము చుచుచు క్కెదురు. సూ-సూసూన్యం. మమమాఘములో మమమాఘ-పుపుపుబ్బ. వుపువుత్తర-కుకు-కూడను. ఫఫఫ ఫాల్గునంలో (చూచుచు) బాబాబాగుంది సససప్తమి...ఆఆఆదివారం భభభరణీ నక్షత్రం-నినినీ ప్రయాణం-బా-బా-బాగుంది.

చంద్రి—చాల తక్కువ కాలము ముహూర్తముంచితిరి. (అనిబహుమానమిచ్చును.)

సోమ—(వెడలును.)

చంద్రి—మాలినీ ! ప్రయాణము సాగినదికాదు. నీవొకమారు నీపుట్టింటికి వెడలవలయు. ఉత్తరము వ్రాసి యిచ్చెదరమ్ము.

(ఇర్వురును నిష్క్రమింతురు)

తృతీయ రంగము.

—స్థలము—రాధగృహము—

[రాధ కూర్చొనియుండఁగాఁ దెర లేచును.]

రాధ—(తనలో) ఓ శ్రీకృష్ణా! నీదివ్యదర్శనభాగ్య మెన్నఁడు లభించును?....ఆహా!

*ఉ. చక్కనివారి నెల్ల నెక । సక్కెము లాడెడు చక్కనయ్యవై
చొక్కఁ దానమానలయ । శోభితగానరసామృతంబు న
ల్దిక్కులఁబిక్కటిల్ల మురళింబలికించెడి బాలు నెన్నఁడో
గ్రక్కునఁగాంచి యెత్తికొని । కన్నుల నొత్తుదు దత్పదాబ్జముల్.

స్వామీ! నిమురమేల్కాంచినదిమొదలు నిదురించువఱకును గూడ నీపాదసేవ యొనర్చుకొనుటకుఁ దగినయవకాశమే చిక్కకున్నది. హృదయప్రియా! నీవు నాయందనుగ్రహించి యొకమారీటు రాఁగూడదా? నేనేమి ద్రోహముజేసితిని. (ఒక్క నిముషమూరి) అయ్యో! నేనెంత వెఱ్ఱిదానను. గోపాంగనామృదుమధురభాషణముల వినఁగోరి నిదురించువానికైవడి నటించుచు, మధ్యమధ్య చిఱునవ్వుబఱపుచు, వారియందు గలిగిన ప్రేమాతిశయమునఁ గలిగినగగుర్పాటచే నొడలు నిండిన దేవకీనందనునకు నాబోటి దీనురాలియందు ప్రేమ జనించునా?

3 వ అనుబంధము.

బాలకృష్ణా! నీవెంత మరుగు జేయుచున్నను నీచేష్టలన్నియు నాకన్నుల యెదుట స్పష్టముగ గాన్పించుచున్నవి. నీయనిర్వాచ్యములగు శృంగార చేష్ట లందముగా నాహృదయమునం దాండవమాడుచున్నవి. స్వామీ! తేనెలొలుకు చిరునగవుతో-కలకలలాడు నెమ్మొగముతో-నన్నెప్పుడు జూడవచ్చెదవో యని నీరాక కెదురు

జూచుచుంటిని. కృష్ణా ! ఒక్కముహూర్త కాలము నాతో ముచ్చటించి నీవాగామృత మించు కీయభాగ్యురాలిని గ్రోలనీయవా ? నీ దయారసమగు జూడ్కులు నాపైఁ బ్రసరింపనీయవా ? నీప్రేమ నా పైలేనిచో బ్రదుకఁజాల. రుక్మిణీ సత్యభామాదులపైఁగల కూర్మి నాపైఁగూడ కొంత నుంచుము. సకల ధర్మాధర్మస్వరూపుండవగు నీకు బక్షపాతబుద్ధి యుండఁగూడదు. నాకు నీయెడలనుండుకున్న ప్రేమంబెట్టిదో నీవెఱుంగవా స్వామీ ! సకల ధర్మశాస్త్రవిశారదుండవగు నీవు నీప్రియురాండ్ర నందఱ నేకభావంబునఁ జూడవలదా ? దేవా ! ఈనీచరణదాసియం దాదరభావముంచి నన్నుఁగరుణింపవా ?

*ఉ. వేమఱుఁ గేలుమోడ్చి నిను । వేఁడెద నే నెలుగెత్తియుత్తిజన్
నామొఱలాలకింపు కరు । ణానిధి ! దీనశరణ్యా! సంతతో
ద్దామభవత్కృపారసను । ధామధురాబ్ధి తరంగపాళిలో
నేమికొఱంత నాపయి నో । కించుక నుంచిన నందనందనా !

నాపై మీఱలేని ప్రేమాతిశయము నీకుఁగలదని లోకులెల్ల రనుచుండ విని యెంతయో సంతసించితిని. తేపు నీయింటికి తప్పకవచ్చెదనని నిన్నటిదినమున నీవెంతయో బాసజేసితివే. ప్రామాణిక మొనర్చితివే. ఇదివఱ కేలరావైతివి ? నాపై నీకు నిజముగా దయగలదా ? ఉన్నచో నన్నిట్లు దుఃఖాంబుధిఁ బడద్రోతువా ? ఇట్టిమోసగాడవగు-ఇట్టిమాయకాఁడవగు నిన్ను నమ్మవచ్చునా ? రాధాకృష్ణుఁడని లోకులను వాక్యము మృషావాక్యమట్లొనరించితివే. నాయెడ నీవింతటినిర్దయ వహించిన నేను మనియుండఁగలనా ? ఒక్కనిముషము నీ ముఖారవిందము నాకు దూరమైనచో నాకీ విపులప్రపంచమంతయు నంధకారబంధురమువోలె గాన్పించును. నిన్నెడబాయనినాఁడు-నీదండ వసించిననాఁడు- నీకైదండప్రాప్తి నాకు లభించిననాఁడు- శరత్కాలపూర్ణిమనాఁటి వెన్నెలలో విహరించినట్లు నామనము బ్రహ్మానం

దమైయుండును. నాసఖీజనముతో నీకథలే చెప్పుచుందును. ఎల్లవేళల నీనామసంకీర్తనమే చేయుచుందునే. నిదురించునప్పుడుగూడ నీ మనోహరాకారమునే నాహృదయఫలకమునఁ జిత్రించుకొని-యామహనీయరూపమునే నామనోనేత్రముతో జూచి యానందించుచుంటినే.

4 వ అనుబంధము.

అయ్యో ! నేనెంత నిర్భాగ్యురాలను. ఎంతమందమతిని. ఎంతదురదృష్టవంతురాలను. నాకా మహనీయసందర్శనానందభాగ్య మెట్లొదవును ? శ్రీకృష్ణుని దోడితెమ్మని యుదయముననే బంపినగోపికతిరిగి యింతవఱకేల రాలేదు జెపుమా ? ఆమహామహుని దర్శనభాగ్యమానిర్భాగ్యురాలికైనదో లేదో ? ఆదివ్యతేజుని దర్శించుట కిల్లిల్లు దిరుగుచున్నది కాబోలు ? ఓశ్రీకృష్ణా ! నాయెడల నీకీ నిర్దాక్షిణ్య మేల ?

తే. గీ. పదియునార్వేల గోపికల్ । పడవలగతి
ప్రియసతీమణులోడలై । విచ్చలవిడి
నీదుమోహాబ్ధిలోఁబడి । నిండుముదము
బడయుచుండంగ నాకట్టి । ప్రాప్తిలేదె ?

[అప్పుడు గోపిక ప్రవేశించుచున్నది]

గోపి—(తనలో) ఔరా ! శ్రీకృష్ణు డెంతమోసగాడు. రాధమనోవేదనఁ జూడఁజాలక యామహానుభావునిదోడితెచ్చెదమని పోయితినే గాని యాతఁడు నావంటిదానికి జిక్కునా ? కానిమ్ము. నా కాతఁడు దొరకలేదని యామెకుఁ జెప్పివేసెదను (అని సమీపించును.)

రాధ—(గోపికనుగాంచి చటాలున లేచి)

శా. ఏడే యానవనీతచోరుఁ డగు శ్రీ। కృష్ణుండు? నావార్త వి
న్నాడే? మోదముతోడ వత్తునని య। న్నాడే? మఱేమైన న
న్నాడే? భార్యలు వెళ్లవద్దనుచు న। న్నారే? దయారాశి నీ
తోడన్ రాడయె నేమి కారణమొ? నా। తో జెప్పవేమే సఖీ!

గోపి—అంత తత్తఱమేలనమ్మా! ఒకనాఁటికి గాకున్న నింకొక నాఁటికైన నీసమక్షమున కాతఁడు రాకుండఁ బోయెనా?

రాధ—అట్లయిన నీనా డాతని దర్శనభాగ్యము నాకొదవదా?

గోపి—ఒదవునో యొదవదో నేనెట్లు చెప్పఁగలను?

రాధ—ఆతఁడేమనెను?

గోపి—అమ్మా! ఏమని విన్నవింతును. ఆనీరజపత్రనేత్రుఁడు సత్యభామ గృహంబున నున్నాఁ డని విని యచ్చటకుఁ బోయి యాతనిని గాంచితిని.

రాధ—తరువాత?

గోపి—తరువాత నీసందేశ మాతనికి వినిపింప వలయునని "దేవా" అని పిల్చితిని. ఇంతలోనే యామహానీయుఁడు మఱుమాయ మైపోయెను. ఇల్లంతయును వెదకితిని. వృథాయాసమే యయ్యెనుగాని లాభకారి కాలేదు.

రాధ—అట్లయిన సత్య నడుగక పోయితివా?

గోపి—అడిగితిని.

రాధ—ఏమన్నది?

గోపి—"నీకనుల కేరైన గంతలుగట్టిరా? ఇచ్చున్నచో గాన్పింపరా" అని యన్నది.

రాధ—దుర్మార్గురాలగు సత్యయే నీకండ్లలో గారముజల్లి కృష్ణుని మాయ మొనర్చినది.

గోపి—ఆమెచేసిన దేమున్నది? ఆస్వామియే మాయమయ్యెను.

రాధ— ఇది సత్య యభిప్రాయమా?

గోపి—కాదు నాయభిప్రాయమే.

రాధ — నీవు తెలివితక్కువదానవు. ఆపె కుటిలాలోచన మెఱుంగుటకుఁ దగిన శక్తియుక్తులు గలదానవు కావు గావుననే నిన్ను మోసపుచ్చినది. తనమనోహరుఁ డొరులతో మాట్లాడ గూడదనియు నెల్లప్పుడును దన యధరామృతమే గ్రోలుచుండవలయుననియు నామె తలంపు.

గోపి—అట్టిభావము స్త్రీజనంబునకుంట సహజమే.

రాధ—తా నెట్లాతని చెట్టఁ బట్టినదో మేమును నట్లే యాతని చెట్టఁ బట్టినవారము గదా? అట్టియెడ నామెకున్న యధికారము మాకేల లేదు.

గోపి—అమ్మా! ఆమెననుటకంటె కృష్ణుననుట మంచిది.

రాధ— ఎందుచేత?

గోపి—కట్టుకొన్న వారియందును— వలచి తెచ్చుకొన్నవారియందును సమానమగు నాదరభావ మాతఁ డుంచి తీరవలయును. కోరినదానిని స్వాధీన మొనర్చుకొనుటకై యెక్కడలేని తహతహ— స్వాధీనమైన వెనుక నొక్కముద్దు. ఆద్యంతముల కదే ముద్దు. అదియైనవెను కయ్యామొగ మింకొకవైపు, అమ్మమొగము భూమివైపు. సవతుల నిందచేతను— విరహవేదనచేతను— పతిచేత తిరస్కరింపఁ బడితినే యను విచారముచేతను— బొడమిు కన్నీరు సెలయేరులై గండభాగములపైనుండి—యురస్థలినుండి— యూరువులపైనుండి— యుర్విపైఁబడుట- సవతినిందలు నెత్తిపైఁ బడుట— పైవారి యాక్షేపణాలంతరిక్షమున కెగురుట— ఛీ— ఛీ— ఏవి యైహికసౌఖ్య

మమ్మా ! ఐహికమున సౌఖ్యమున్న దన్న చవటదద్దమ్మ నీద
వుడ నాదవుడ మనసుదీర వాయించినను బాపమున్నదా ?

రాధ — నాకిప్పు డావేదాంత మెందుకే ?

గోపి విభునిచే విసర్జింపబడిన వనితకు వేదాంతము కంటె సమ్యగ్ద
ర్శన మేమున్నది ?

రాధ – (ఏడ్చుచు) విభునిచే విసర్జింపఁ బడితినందువా ?

గోపి . నీయం దాతని కనురాగమే యున్నచో—నీదూతికనగు
నన్నాతఁ డెంత గౌరవింపవలయు నందువు? నీసందేశ మాలిం
చుట కాతఁ డెంత యుత్సాహపడవలయునందువు ? నిన్నుఁ
గాంచుట కాతఁ డెంత తత్తరపడవలయునందువు ? నిన్నుఁ
గూడుట కాతఁ డెంత ముచ్చట పడవలయునందువు ? నిన్ను
సంతోష బెట్టుటకై నీదాసి కాతఁడెట్టి బహుమాన మీయవ
లయు నందువు ? పక్కనున్న భార్యకైనను దెలియకుండ
నర్మగర్భముగనో—నయనావధానముననో—నెట్టి సందేశ
ము నీయవలయు నందువు ? .... అట్టిదేమైన నున్నదా?
నన్నుజూచుట కసహ్యపడియెనే ? నీయనుగ్రహ సంపాదన
మొనర్చుకొనఁ దలఁచిన వాఁడు నీదూతిక యనుగ్రహ సంపా
దనము దొలుత జేసికొనవలయునుగదా ? అట్లు చేయనివాఁడు
నిన్ను నిరసించెననుట కభ్యంతర మున్నదా ? నీలెక్క యాత
నికి లేనట్లేగదా ? నీలెక్క లేనివాఁడు — నీయం దాదరభా
వము లేనివాఁడు—నిన్ను జూచుట కిచ్చగింపనివాఁడు—
నిన్ను విసర్జింపనుండెననుట కేమైన సందియమా ? నీగడప
దొక్కనివాఁడు నిన్నుఁ బ్రోత్సాహపెప్పుకంటె కనికిష్టముగా
విడచెననుటయే గాదా ? ఇంకేల నీకీ సందియము?

రాధ—అహా ! ఇంకెట్లు నే మనియుండఁ గలను ?

5 వ అనుబాధము.

గోపికా ! ఆశ్రీకృష్ణభగవానుఁ డిట్లు నన్నునాదరణచేయునని నేనెన్నఁ డూహించియైన నుండలేదు. కానిమ్ము. తరువాత వృత్తాంతమేమి ?

గోపి—అచ్చటనుండి జాంబవతీదేవి గృహమున కరిగితిని. లోనతలుపు బిగించియున్నది. స్పష్టముగా శ్రీకృష్ణునిమాట లీవలకు వినంబడుచున్నవి. నే నెలుగెత్తి పిలచితిని. జవాబులేదు. పిలిచి పిలిచి విసివి వేసారితిని మఱల మిత్రవింద గృహంబున కరిగితిని.

రాధ—అచ్చటనైన నా మనోనాథుని దర్శనమైనదా ?

గోపి—అదిగో ! నీమనోనాథుఁడని గొప్పగాఁ జెప్పెదవేమి ? నీమనోనాథుఁడే యైనచో నీచెంతనే బడియుండును గాని కొంపకొంపకును నిట్లుదూరునా ? అతని కొఱకు నీవిట్లు పరితపించుచుండ— నీమాటైన నాతఁడు తలపెట్టుచుండెనా ? ఆతఁడెంత మాయకాఁడో చూడుము. నే నేయింటి కరిగిన యాయింటనెల్ల నాతని దర్శనమైనదే. ఇన్నియిండ్లలో నున్నవాఁడు నీయింటి యందేల నుండరాదు. నిన్నుఁ గూడుట కాతని కెంతమాత్రమిష్టము లేదు గనుకనే—నిన్నుఁ జూచుటకైన నంగీకారములేదు గావుననే నీగడపనైన నాతఁడు త్రొక్కఁడయ్యెను. వేయిండ్ల పూజారియైన యామాయకాని కొఱకు వెదకుచుండెడి కష్టము నాకును—లేనిపోనివిచారము పెట్టుకొని కృశించుట నీకును—ఇందున్న ఫలములై యున్నవి గాని కార్యలాభ మెంతమాత్రమును లేదు.

రాధ—గోపికా ! నీవిరసపు బల్కు లెప్పుడును నున్నవే. చివర మాటయేమి ?

గోపి—చివరకు రుక్మిణీదేవి గృహమం దాయయ్యవారు బరుండి యుండఁగా గాంచితిని. రుక్మిణీదేవిగారితో మీసంగతి మనవి జేసి కృష్ణుని బాపించుమని యామెను మిగుల బ్రార్థించితిని.

రాధ—అందుల కామె యేమనెను?

గోపి—వెంటనే యాస్వామివారి నాయిల్లాలు మేల్కొలిపి యావృత్తాంతమాయన కెఱింగించి నన్నాయనకు జూపించెను.

రాధ—(తనలో) ఈమెబుద్ధి మెచ్చఁదగినదై యున్నది. న్యాయాన్యాయములు చక్కఁగా విమర్శించును. తనభర్తపై తన కెంత యనురాగ మున్నదో యొరులకును నంతియేయని తలంచును. కావుననే యీమె మాయాదరకును నిష్టురాలు. ఈమెయాజ్ఞ మేమెల్లరమును శిరసావహింతుముగా. (ప్రకాశముగా) అప్పుడా స్వామివారేమన్నారు?

గోపి—మీ విన్నపమంతయు నాలించి "గోపికా! నీ వెనువెంటనే వచ్చెదను. నీవు వెడలుము" అనిరి. నేను సరేయని వచ్చితిని.

రాధ—నీవు వెంతనుండి దీసికొనిరావలసినది.

గోపి—నాకంత యూహ తోఁచినదికాదు.

రాధ—గోపికా! నీవువచ్చియే యొకటిరెండు ఝాములైనదిగదా? ఆతఁ డింతవఱకేల రాలేదందువు?

గోపి—ఆయనకు నీబోటి దాసీజన మెందరున్నారో యెఱుఁగ మున వశమా? వారిలో నెవ్వరైన నడ్డుకొనిరేమో?

రాధ—గోపికా! నీవుచెప్పినది సత్యము. నీవు పొమ్ము. నేను స్వయముగా వెడలి నామనోహరుని దోడితెచ్చుకొందును.

గోపి—అమ్మా! నీవుమాత్ర మెక్కడకని పోవఁగలవు?

రాధ—(ఆమాట వినిపించుకొనకయే) కృష్ణా! కృష్ణా!

క. ఇక్కడ నీవిరహానల
మక్కట భరియింపలేక । హా! వెతగొనున
న్నిక్కరణి నుఱచి యేసతి
పక్కను బడియుంటివయ్య । పద్మదళాక్షా.

(అని లేచి) మనోహరా! మనోహరా!! నన్నాదరింపుము. నీకై పరితపించుచున్న నాయటమట మాపి నాకు ముదంబొనర్పుము. నీదివ్యసుందర వదనారవింద సందర్శన భాగ్యంబు నాకొసంగి నన్ను రక్షింపుము.

సీ. ఎచ్చోటనున్నను నిన్ను । నీనాఁడె వెసఁబట్టి
తనివిదీరఁగ ముద్దు । గొనకయున్న
ఏయింతిపక్కలో । నిమిడియున్నను నిన్నుఁ
గనుఁగొని కౌఁగిలి । బెనుపకున్న
ఏతన్వియాజ్ఞలో । నీవున్నసరియె నీ
యధరామృతం బెల్లి । నానకున్న
ఏకాంత లేమన్న । నేమియు వెఱువక
నినుఁబట్టి నాయింట । నిలుపకున్న
తలచినట్టుల నీతోడఁ । గలసిమెలసి
దివ్యతరసౌఖ్యవారాసి । దేలకున్న

మెలమి నీదివ్యదర్శన । మిడకయున్న
రాధ కృశియించి చచ్చు న । నాథనాథ !

(పరిక్రమించి రెండడుగులు వైచి) నందనందనా !

చ. నిను సతతంబునమ్ముకొను । నిక్కపు భక్తులపజ్జ దాగితో
నిను వరియించుకొన్న రమ । నీమణి కౌఁగిలిలోన జిక్కితో
గనఁబడ వెందు దాగితివో । కంజదళేక్షణ వేగరమ్ము, రా
ధన బ్రతికించుకొ మ్మరగి । తల్ప! దయానిధ ! దీనవత్సలా !!

కృష్ణా ! కృష్ణా !! (అని నిష్క్రమించును.)

గోపి.—మోహోన్మాదముతో నీమె వీధింబడిపోవుచున్నది. ఈమె కేరివలనను బరాభవము రాకుండ నేను వెన్నాడి గాపాడెద గాక.

(అని నిష్క్రమించును.)

ఇది ప్రథమాంకము.

శ్రీ

రాధాకృష్ణలీల

అను

చంద్రముఖీగర్వభంగము.

ద్వితీయాంకము.

ప్రథమరంగము.

—(స్థలము:—చంద్రముఖి గృహమునకు ముందఱిభాగము)—

[చంద్రముఖి ద్వారముచెంతఁ గూర్చుండి యుండఁగాఁ దెర లేచును.]

చంద్ర—(తనలో) ప్రాణేశ్వరునకు ప్రాతఃకాలభోజనము బంపించుటకై మాలినిని శీఘ్రముగా రమ్మనమని యనుజ్ఞనీయ నామె యింతవఱకు రాలే దెందుదడసినదోగదా? అయ్యో! అపరాహ్ణము దిరిగిపోయినది. నా యాత్మేశుఁ డాకల నకనకలాడుచుండును. ఈదౌర్భాగ్యురా లింకను రాదయ్యె. నేనిప్పు డేమి చేయుదును?

[అప్పుడు మాలిని ప్రవేశించుచున్నది.]

చంద్ర—(చూచి) ఏమే నీచురాలా! ఇంతయాలస్యం బేలయొనర్చితివి? నాప్రాణనాథున కాహారము బట్టుకొని వెడలవలయునను మాట మఱచితివటే మూఢురాలా!

మాలి—అమ్మా! క్షమింపుము.

చ. వనితయొకర్తు కొప్పువిడి పైఁబడ పైట సతంబుజారి యు
ర్వినిబడ మంచిచెడ్డల వివేకము లేకయె వాడవాడలం
మునఁబడి "కృష్ణ! కృష్ణ!! దయతోడ ననుం గనరావె" యంచు న
ల్లన బరుగెత్తుచుండిన విలాసిని గాంచుచు నిల్చిపోయితిన్.

చంద్ర—మాలినీ! ఎవ్వతెయో జారస్త్రీ యట్లు సిగ్గుబిడియములు విసర్జించి పోవుచుండ నందేమి విచిత్రమున్నదని చూచుచుంటివే. నీవినోదములు ముందనుకొంటివా? నావిభున కాహారము ముందనుకొంటివా?

మాలి—అమ్మా! నీవిభున కాహారము గొనిపోవుటే ముందుగాని—నేఁటి యీ దృశ్యము తేపురమ్మన్నను వచ్చునా?

చంద్ర—మదోన్మత్తురాలయి యామె యట్లు జారునకై పర్విడుచుండ నీకేమి వినోదమే వెఱ్ఱిదానా!

మాలి—అమ్మమ్మా! అస్ఖలితబ్రహ్మచారి యగు శ్రీకృష్ణుఁడు జారుఁడా? ఎంతమాటంటివి తల్లీ!

చంద్ర—పదునాఱువేల గోపికలును, యెనమండ్రు పట్టపుదేవులును జాలక- మేనత్తయను వావివిడచి రాధనొడిలో వైచుకొనినది జాలక- సాధ్వీమణియని విఖ్యాతిగనిన వనితామణికి మాన భంగం బొనరించుటకై యత్నించు శ్రీకృష్ణుఁ డస్ఖలిత బ్రహ్మచారియా? నీ వివేక మిట్లు నీరుగారినదేమే భ్రష్టురాలా! నిరంతర రోగపీడితుఁ డారోగ్యవంతుఁ డందు వేమి వివేకమే! నిత్య మేదోయొకటిమెక్కు నిర్భాగ్యుఁడు నిత్యోపవాసియని వాదింతువేమే మతిలేనిదానా! పవలే రాత్రియనియు, రాత్రియే పవలనియు, వాదింతువేమే తలతిక్కముండా! పలువురు

సంతానముం బడసిన వనిత కలనైన మగవానిని జూడలేదందు వేమిపాపమే!

మాలి—అమ్మా! నీకుఁ గన్నులున్నవి గాని నీకు నీగర్వము దక్క దక్కఁగల ప్రపంచము నీకు గనంబడదు. వీనులున్నవిగాని నిస్తూర్చి పొగడు వాక్యములే నీకు వినంబడునుగాని లోకో త్తరవిషయంబు లేమియు నీకు వినంబడవు. నన్ను జావమం దువా? రుక్మిణి యమునానది దాటవలసి వచ్చినప్పు డామె యానదినిజూచి నమస్కరించి "అస్ఖలితబ్రహ్మచారియగు శ్రీకృష్ణుని యాజ్ఞయైనది నాకు బాటనిమ్ము" అని గోరగనే యమున పాయలై బాటనివ్వలేదా? అది విని మఱచిపోయి తివా?

[తెరలో]

శా. ఓదేవోత్తమ! యోరమేశ! దయితా! యోలోకరక్షామణీ
యోదామోదర! కృష్ణ! చంచలహరీ! యోసత్కృపాంభోనిధీ!
యోదీనావన! నాథ! యోరమణ! నిన్నొప్పారు రమ్యాకృతిన్
మోదంబొప్పఁగఁ జూతునెన్నటికి నా మోహంబు సంధిల్లఁగన్.

మాలి—(ఆలించి) అమ్మా! ఆకాంత యీప్రాంతమునకే వచ్చు చున్నది.

[అప్పుడు రాధ ప్రవేశించుచున్నది.]

రాధ—ఓచిన్నికృష్ణా! నాపై నీకింతటిపంతమేల? సాయంతనము గా వచ్చినదే. ఇంకను రాకుంటివేమి? నామొర యాలింపవా? నన్నుఁ గరుణింపవా?

మ. బళిరా కన్నులబెళ్కు లొమ్ముజగి చెప్పన్ రాదు వేణుధ్వనుల్
దలమాయెంచఁగఁ గావిమోవి రుచివింతల్ దేటలేనవ్వుని

గ్గుబు మాజ్జారె సుధామనోహరమృదూక్తుల్ మాయు రేయిట్టిరొ
ప్పులకుప్పం దిలకింపు భాగ్య మహిమంబుల్ మాకునిం కెన్నఁడో.

ఓనీరజదళనేత్రా! నిత్యకళ్యాణమూర్తీ! నీపై మోహంబున నిట్లహో
రాత్రంబు లిట్లు దిరుగుచున్నదానను. నీకటాక్షవీక్షణములు
నాపైఁ బ్రసరింపఁజేసి నీదివ్యదర్శనభాగ్యము నాకొసంగవా?

(అని నిష్క్రమించును.)

చంద్రి—మాలినీ! ఈగార్భాగ్య జారస్త్రీ గాథ గాదా?

మాలి—అమ్మా! ఈమె రాధయే గాని- జారిణియాదువా?

చంద్రి—ఒకరనుటయేల? పతికన్నుల కారముగొట్టి- యుపపతికై
ప్రాకులాడునది జారిణి కాక మరెవ్వరందురు?

మాలి—కృష్ణుఁ డస్ఖలితబ్రహ్మచారియని యున్నదిగదా? అట్టిదే
యీమహాభాగవతమున కేమేని చిద్రహస్యమొకటి యుండి
యుండును. దాని నల్పజ్ఞానసమేతులమగు మన మెఱుంగఁ
జాలము.

చంద్రి—నీవుకూడ వారి దుర్మార్గకృత్యముల కించుమించుగా నంగీ
కరించుచుంటివి గాన నందేదియో చిద్రహస్య మున్నదను
చుంటివి. అట్టిదేదైన నందున్నచో నా రహస్యము నాకవగ
తము గావలసినదే.

మాలి—ఎందుచేత?

చంద్రి—ఎందుచేతనని ప్రశ్నింతువేమే యభాగ్యురాలా? నేను
మహాపతివ్రతను మహాపతివ్రతలకును — మహర్షులకును
దేవతలని యంశంబులీ రేడులోకంబులయందును నుండవని
యెఱుంగవా?

మాలి—(తనలో) అబ్బ! ఈమెగర్వోక్తులు వినఁజాలకున్నాను. ఈమె
గర్వపరిహార మెప్పుడగునో గదా?

చంద్ర—మాలినీ! ఈమె నందునకు స్వయముగా జెల్లెలటగాదా?

మాలి—కాదమ్మా! ఈమె చిన్ననాఁటినుండియు నందుని జననీజనకులచెంతఁ బెరిగినది. ఆకారణమున నందుని "అన్నా! అన్నా!" యని బిల్చెడిది.

చంద్ర—ఎట్లయినను వానికి మేనత్తయేగదా? పరపురుషుని గామించుటయే మహాదోషమై బరగుచుండ- మేనల్లుని- తనకంటె జిన్నవానిని- ఈచెడిపె యెట్లుగూడుచున్నదో? హరిహరీ! ఎంతపాపము!!

[పునఃప్రవేశము:—రాధ]

రాధ—మనోహరా!

*మ. యమునాతీరవనాంతసంజనితదా । వాగ్నిస్ఫూర్జార్చిశ్శిఖా
యము నానాజనభీకర బగుచుండా । యన్ వ్రేలలేకాచు నె
య్యము నాయుంబని దానినానెనఁట ని । త్యాంబున్ హరిన్ గుప్తసం
యము నారాధనసేయు నాకిపుడభీ । ష్టావాప్తి గాకుండునే.

* శ్లో॥ విదగ్ధగోపాల విలాసినీనాం
సంభోగచిహ్నాఙ్కితసర్వగాత్రం
పవిత్రమామ్నాయగిరా మగమ్యం
బ్రహ్మప్రపద్యే నవనీతచోరమ్॥

మాలి—అమ్మా! కర్ణానందముగా వినుమమ్మా! ఆమె యెంతటి భక్తురాలోగనుగొనుమమ్మా! అట్టిమహాభక్తురాలికి పాపమొకటి యుండునటమ్మా!

చంద్ర—ఆశ్లోకార్థ మేమైన నాలోచించితివా? "విదగ్ధగోపాలవిలాసినీనాం" అనఁగా నవలావణ్యావిలాసినులైన గోపస్త్రీలయొక్క "సంభోగ చిహ్నాఙ్కితసర్వగాత్రమ్" అనఁగా రతియొక్క గుఱుతులచేత గుఱుతిడబడిన "సర్వగాత్రమ్" ఎల్లశరీరమును

అనగా నవలావణ్యా విలాసిను లైనగోపస్త్రీలతో రమించిన గుర్తులు శరీరమందంతటను గాన్పించుచున్నవాఁడా! అనియర్థము. ఈసంబోధన మెవరికో తెలియునా? అస్ఖలిత బ్రహ్మచారియని నీవింతవఱ కెవ్వని గూర్చియంటివో యాతనికే. అస్ఖలితబ్రహ్మచారీ! యనిసంబోధించు టానందం బౌనగూర్చును గాని "అనవరతగోపాంగనా పృష్ఠవిలోకనా" అనియసందర్భముగా సంబోధింపవచ్చునా? ఇట్టి దిక్కుమాలిన బిరుదులే యాకృష్ణునకుఁ గర్ణపేయమగునా?

రాధ—(చంద్రముఖిని సమీపించి) అమ్మా! శ్రీకృష్ణభగవాను డిందున్నాఁడా ?

చంద్ర—(క్రోధముతో) ఓసీ కులపాంసురాలా ! నేను నీవలె వ్యభిచారిణిననుకొంటివా ? ఆదార్భాగ్యశిరోమణియగు కృష్ణుండు నాయింటి కేలవచ్చును.

రాధ—అమ్మా! లెంపలువాయించుకొమ్ము. ఆతని నిందించినందులకదియే సిద్ధాపథము. ఆమహామహుని మహాత్మ్య మీ వేమెఱుంగుదువు తల్లీ !

చంద్ర—ఆతని మహామహిమమే నెల్లెఱుంగుదునే కులటా ! ఆమిండకాడొక కొండనెత్తెను. నీవాతని నెత్తి విలాసముగా మోసితివి. అట్టి మాయిదుప్పరి మాహాత్మ్యమును నేనెఱుంగగలనా? ఇంచుకైనను సిగ్గులేక విటకత్తెవై నీవిటకానికొఱకు వీధివీధులంబడి తిరుగుచుంటివా? నీచురాలా! స్త్రీజనంబునకుఁ దలవంపులుగూర్చు నీదియునొక జన్మమేనట. నీముద్దుకృష్ణుఁడు మున్నీటిపాలుగాను.

రాధ—(చెవులుమూసుకొని) అమంగళము ప్రతిహతమగుఁగాక.

చంద్ర—(క్రోధముతో) ఓసీ! మాయలాడీ ! కులటా! ఇంతలోననే

నాతిట్లు మీజారచోరశిఖామణికి దవులునటుకొంటివా? ఇంత మాత్రమునకే చచ్చెడివాఁడుగాఁడులెమ్ము. జన్మమెత్తినందుల కు జ్ఞానముండవలయును. అగ్నిసాక్షిగా పాణిగ్రహణమొనర్చి న భర్తను విడనాడి పైపురుషుని బతిగాజేసుకొంటివేమే నీచు రాలా! సతీధర్మమును విడచి—మానవతులకెల్లను దలవంపు గూర్చి పతినివిడచి పైవానిపజ్జజేరి కులుకుచుండెడి నీయట్టి పతితురాలను.—పరమనీచురాలను—కులటను నాయట్టి మ హాపతివ్రత చూడదటస్థించినచో ఘోరనరకము దటస్థించును.

రాధ — (నమస్కరించుచు) అమ్మా! నీవు మహాపతివ్రతవా? అట్ల యిన నీమగనితో నీవు స్వర్గపురంబునకేగుము. అంతియేకాని ని తరుల నేలదూషించెదవు? నన్నేమిచేయమందువు? నాపతి నా కనుకూలవర్తనుఁడుగాఁడు. అందుచే జగతీనాథుని నాథునిగా బడసితిని. అట్లు బడయుగల్గుట నాభాగ్యమని గర్వించుచు న్నాను. అట్టినన్నేల దూషించెదవు! అమ్మా! నాకు దెలియ కడుగుచున్నాను. నీవీ పురంబునకుఁ గ్రొత్తగా కాపురమునకు వచ్చినట్లున్నావు. అగునా?

మాలి—నీవెట్లు గ్రహించితివి?

చంద్ర—మాలినీ! నీకేమి పిచ్చియా?

తే. గీ. గ్రామమందున నడచుసం । గతులు నెల్ల
జారకాంత యింటు, నడి బ । జారునాదు
కల్లుపాకను పల్వురు । గలియుచోట
విశదమగుచుండు ననుమాట । వినఁగలేదె?

ఈమెజారిణిగదా? గ్రామమున కెవ్వతె క్రొత్తగవచ్చినదో యెవతె యెవనితో బొరలుచున్నదో గ్రహించుట కేమిలోపము. అం తియేనా రాధా?

రాధ — ఓవివేకవంతురాలా! అదిగాను.

శా. శ్రీకృష్ణప్రభుచర్య లెల్లఁగని యీ । రేపల్లె వారెల్లరున్
లోకాతీతుఁ డనాదిమధ్యమయుడం । చున్ నమ్మి సర్వంసహా
శ్రీకృష్ణార్పణమస్తటం చతని యా । శీర్వాదమున్ బొందఁగా
నాకాంక్షింపఁగ నీవు కాదనుట కొ్రి । స్త్రైయుంటచే గాదొకో.

చంద్రి — చాలుచాలు. "సర్వంసహా శ్రీకృష్ణార్పణమస్తు" అని యన వలయునా? ఇదెట్టిన్యాయమె మూఢురాలా !

తే. గీ. ధరమహాపతివ్రితకేను । దాసుఁడనని
యాదిమధ్యాంత రహితుఁడే । యనినయప్డు
తనపతికిగాక దేవదే । వునకునైన
నొడలొసఁగు స్త్రీసతిత్వమె । య్యెడల నిలచు
నిలచుగాక లాభంబేమి । గలదె లలన ?

రాధ — అమ్మా! నీ, నా, భేదమున్న నీవంటివారికే నీజెప్పిన నీతి వర్తించును. ప్రపంచమంతయు బరమాత్మ స్వరూపముగాఁ దలంచి, నీ, నా, భేదమునేవిడచి వర్తించువారికే నానీతి వర్తించును. ఇందున్న పరమరహస్యం బిదియే.

చంద్రి — అట్లయిన నేను పతివ్రితనుగదా ? నాకాదేవదేవుఁడు దాసుడుగాడందువా ?

రాధ — నీది కేవలమడియాస.

చంద్రి — ఎందుచేత ?

రాధ — నేను మహాపతివ్రితను అను మహాగర్వము నీకున్నది. నీవనగ నెవ్వతవో నీవెఱుంగువటికా దేవదేవుఁడు నీకుదాసుఁడుగాఁడు.

చంద్రి — నీబోటి నీచకులాంగనా పాదదాసుండగు నీశ్రీకృష్ణుఁడు దేవదేవుడెన్నటికిగాఁజాలఁడు. ఒకానొకవేళనైనను నాతఁడు

నాబోటి మహాపతివ్రతకు దాసుఁడు గాదగదు. అగునుగాని స్త్రీకలంకార మెద్ది ?

రాధ—లజ్జ.

చంద్రి—స్త్రీ లెవరిని ప్రేమింపవలయును ?

రాధ—మనోహరుని.

చంద్రి—స్త్రీలకు ముక్తిసాధన మెద్ది ?

రాధ—మనోహరు పాదారవిందసేవనము.

చంద్రి—మనోహరుఁ డన నెవ్వఁడు ?

రాధ—మనస్సును హరించినవాఁడు.

చంద్రి—అది తెలియును. దాని కింకొక యర్థమేమి ?

రాధ—ప్రాణనాథుఁడు.

చంద్రి—అనఁగా పతియనియా? ఉపపతియనియా నీయర్థము.

రాధ—నీ రెండవయర్థమిచ్చుట నుపకరింపదు. నీది కేవలము భ్రాంతి.

చంద్ర—ఓయభాగ్యశిరోమణీ ! నా రెండవయర్థ మిచ్చుట నేలవర్తింపదు. "మనస్సుహరించినవాఁడు" అను యర్థమటుంచుము. స్త్రీలకుదాళిగట్టినవాఁడుభర్త. అట్టిభర్త కండ్లలోఁ గారమును గొట్టి పెరవానితోఁ గూడుట నీకుభావ్యమా ? అదిసాధ్వీలక్షణమా ? నామాటవినుము. నీచేసినపాపమునకుఁ బశ్చాత్తాప పడుము. క్షమించుమని నీభర్త పాదములపై వ్రాలుము. పతివ్రతలలోఁ లెక్కింపబడుట కవకాశము గల్గించుకొమ్ము.

రాధ—నీది మొండిపట్టు. సత్యము నీతలకెక్కదు. నీవనుకొనినట్లిది వ్యభిచారముగాదు. ఆశ్రీకృష్ణపరబ్రహ్మలీలలు వర్ణింప నీబోటి మందురాలికి దుస్సాధ్యము. వినదలంచితివేని యామహాత్ముని లీలల వర్ణించెదను విందువా ?

సీ. తినలేదు మన్నని । తనవక్త్రమునఁ జూపి
సర్వప్రపంచముల్ । జనని కెలమి
శకటాసురాది రా । క్షసులను జిఱుతరా
బాల్యంబునందునఁ । బట్టిచంపె
మహితలీలల నెన్నొ । మాతకున్ జూపుచు
నలకూబరుల శాప । ముల నడంచె
కాళీయఫణిఫణా । గ్రము నెక్కి తాండవం
బాడి లోకంబుల । నరసి గాచె
జ్ఞానులైనట్టి సనకాది । మౌనులెల్ల
దేవదేవుఁ డితఁడని ను । తింతు రితని
యట్టి శ్రీకృష్ణచారిత్ర । మిట్టి దెలుప
పడతి! నను బోలు కాంతకు । వశమె చెపుమ.

ఆదేవదేవుని దివ్యచరిత్రంబు లన్నియును విని కండ్లారగని యానందించు మహాభాగ్య మెంతటివారికి లభ్యంబగును! ఆకృష్ణస్వామి జననకాలమున నడచిన విపరీతపుచర్య లీ వేమెఱుంగుదువు ? సర్వజగదోద్ధారకుండగు నానారాయణమూర్తి లీలామానుషవిగ్రహుండై శ్రీకృష్ణావతారమెత్తుచున్న తరుణంబున

సీ. స్వచ్ఛంబులై పొంగె । జలరాసులేడును
గలఘోషణముల మే । ఘంబు లుఱిమె
గ్రహతారకలతోడ । గగనంబు రాజిల్లె
దిక్కులు మిక్కిలి । తెలివిదాల్చె
గమ్మని చల్లని । గాలి మెల్లన వీచె
హోమానలంబు సె । న్నొంది వెలిఁగెఁ
గొలఁకులు కమలాళి । కులములై సిరినొప్పె
బ్రవిమలతోయలై । పాఱెనదులు

వరపురగ్రామఘోషమై । వసుధయొప్పె
విహగరవపుష్పఫలముల । వెలసెవనము
లలరుసోనలు గురిసి ర । య్యమరవరులు
దేవదేవుని దేవకీ । దేవి గనగ.

అట్లు జన్మించిన శ్రీకృష్ణుఁడు అవతారపురుషుఁడని యెఱింగి—ఆతని దివ్యచరిత్రలన్నియు లీలలనియెఱింగి అమ్మహనీయుని సందర్శనం బలవడినంతమాత్రమున జన్మరాహిత్యంబు గలుగునని గ్రహించి—మానిజనదుర్లభంబైన యామహామహుని దివ్యపాదారవిందసేవ లభించుచుండెనని యెఱింగి...(అర్ధోక్తిలో)

చంద్ర) ఓదుర్మదాంధురాలా! స్త్రీకులకలంకినీ!! ఏమే నీవాచాలత్వము మేఱమీఱుచున్నది? నీకృష్ణుని విపరీతచర్యలలోఁ గొన్నికాకున్న గొన్నియైన నేవినియుంటివి. అవియన్నియు భగవంతుని లీలలని భ్రమయకుము.

సీ. మిసిమిముద్దులు మెక్క । మిక్కిలి వేడ్కతో
నిల్లిల్లుదూఱుట । నెట్టిలీల
పెఱభామినులఁ బట్టి । సరసంబులాడఁగా
నిట్టె పర్వెత్తుట । దెట్టిలీల
జలకేళిదేలెడి । లలనలకోకలఁ
బట్టి చెట్లెక్కుట । దెట్టిలీల
పురుషు లిండ్లనులేని । తరుణంబుననుఁబోయి
యిల్లాండ్ర నేచుట । దెట్టిలీల
యిట్టివన్నియు లీలలై । యెసఁగునేని
దైవకృత్యంబు లిట్టివై । దనరునేని
యెండ వెన్నెల చీఁకట । దెంతొ వెలుఁగు
గాంచుమను మూర్ఖవాదంబు । కాకయున్నె.

రాధ—అమ్మా! ఆమహామహుని చర్య లర్థము జేసికొనలేక మూర్ఖురాలవై పోవుచుంటివేమి? నీబోటి తెలిసియు దెలియని దానికి దెలియఁజెప్ప బ్రహ్మదేవుని తరమగునా? నాకేల నీతో వృథావాదము. ఆసర్వజగద్రక్షకుని నిందించుట నీకు మిగుల పాపము.

చంద్ర— దుష్టులదూరుట తప్పా?

రాధ—దుష్టుఁడో దుష్టుల శిక్షించు దేవుఁడో నీకెఱుగఁజాల వనుచుంటిని.

చంద్ర—(హేళనగా) ఆహాహా! ఆతఁడొక దేవదేవుఁడు. నీవొక మహాపతివ్రతామణివి. అంతకుం దగిన గోత్రయనిన్నట్లు మీ యిద్దరకును సరిపోయినది. నీవలపుకాఁడు నీపాలిటికి నీకు దేవుఁడై గాన్పింపఁడా? నీదేవుని నీవు గొల్చుకొనుచు- తప్పు జేసితినని యిల్లు దూరవలయునుగాని- యూరిమిండకానినే మమ్మందఱుఁ గొల్వుమందువేమి? అట్లు చెప్పుటకు నీకు సిగ్గు బిడెములు లేవా? పడవుకత్తియవగు నీవు నాగడప తొక్కినందులకు నిన్నును, నీపతినిగూడ నానాథునితో జెప్పి శిక్షింపచెద నుండుము.

రాధ—కృష్ణునితో జెప్పి నేను నీగర్వపరిహార మొనరింతును.

చంద్ర—ఛీ! పో బానిసముండా! (అని లేచి) మాలినీ! రమ్ము లోనికి. (అని నిష్క్రమించును.)

రాధ—నందనందనా! రుక్మిణీవల్లభా!

సీ. దేవదేవుఁడవంచు । దెలియక దుర్భాష
లాడు రుక్మిగర్వంబు । నణచినావు
వసుధ నస్ఖలితపు । బ్రహ్మచారి నటంచు
నలరు నారదుగర్వ । మణచినావు

రాళ్ళవర్షము గుప్పి । రాపెట్టు, నముచిసూ
దనుగర్వ మొక్కట । నణచినావు
బలశాలినని గర్వ । పడిపోవుచుండెడి
యాఖగేంద్రుని గర్వ । మణచినావు
నిన్ను దెలియక నిందించు । నిఖిలజనుల
నరసి వారలగర్వంబు । లణగద్రొక్కి
యలరు నోసామి నాకోర్కె । నాదరించి
దీనిగర్వంబు నణచుమో । దేవదేవ.

(అని నిష్క్రమించును.

ద్వితీయరంగము.

స్థలము —చంద్రముఖి గృహమునం దొకభాగము.

[చంద్రముఖి కూర్చుండియుండఁగాఁ దెఱలేచును.]

చంద్ర—(తనలో) నిశ్చయముగా రాధ జారిణిగావుననే నేనెన్ని యన్నను విననియట్లు నటించి మొండిసమాధానము లిచ్చినది. అయ్యో! ఇది యెక్కడి పాపకాలమోగాని యగ్నిసాక్షిగ గైకొన్న భర్తను విడచి పైవానికై ప్రాకులాడుటయే న్యాయమనుచుండిరి. తాను జేసినదెంతయో మహత్కార్యమనుకొని విఱ్ఱవీగు నీదుర్మదాంధురాలి గర్వమడంచి దాసోహమనిపించిన గాని నామన మూరటజెందదు. దీనికింత కండకావరమా? వ్యభిచార మహార్ణవంబునఁ బడి యలయక - యంతుదఱిలేక - నీకులాడు నీవ్రజబాలుఁడు దేవదేవుఁడా? ఆతనిని గొలువవలయునా? - కొలుచుటనిన పోనీ నిర్జీవప్రతిమను గొల్చునట్లు గొలువవచ్చును గాని - మానమర్పించిన గాని మోక్షములేదనుట మౌఢ్యముగాదా? నాప్రాణే

శ్వరునితోఁ జెప్పి దీనిని బులుసుఁబోని కెనుక లేకుండ తన్నిం
చి తీరెదను.

[అప్పుడు వేదవ్రుఁడు ప్రివేశించుచున్నాఁడు.]

వేద—(తనలో) పొద్దుటాల లెగిసిందిమొదలు పొలంలో నెక్కులా పని సేత్తున్నానుగందా ? నాకట్ట మాలోసింపకుండా- నా క్కూడంపకుండా- సేటపెయ్యనా గింటికాడ కూరకు నిదేం జేత్తోందో కనుక్కోవాలి (అని సమీపించి పైకి) ఏంయే. ఏం టాలోసిత్తున్నావు. ఈడికి కూడంపకపోతే సత్తాడా ? సావడా అనా ? అంతేనా నీయాలోశన.

చంద్రి—(భర్తకు నమస్కరించి) పాపము శమించుగాక- నాథా ! మీకాకాహారము బంపుచుండ నొక దుర్మార్గురాలితో నకారణ కలహము సంభవించినది ! ఆ కారణమున మనసు చెదరిపోయి నది. తప్పు క్షమించుఁడు.

వేద—ఏకో ఒంక. నీసదు వేంటి ? నువ్వేంటి ? నీపుత్తకాలేంటి ? నీ దంతా దొంగాత్తు.

చంద్రి - (ఏడ్చుచు) నాథా ! మీపాదమాన. నిజము వచించు చున్నాను.

వేద — ఓసెందు కేడుత్తవే. నీ కేరితోటే యిరోద మొత్త. సెప్పేసి (తనచేతిలోని కర్రి చూపుచు) ఆళ్ళెవళ్లో సెప్పంవెందే. సెప్పు సెప్పినావంటే దీనితో వాళ్ళతలకాయ పగలనూకా నన్న మాటే. సెప్పమంటే సెప్పకుండా యేడుత్తావెందుకే యెట్టి మొగమా ? (వీపుపై దట్టుచు) ఏదన్నంటే యెట్టిశాగులో డనుకున్నావేంటి. ఎనిమిదొందలమంది నేనా పుచ్చొ లెగ రేత్తా నీఒక్కచెయ్యితో. నామజాకా నీ కేం తెలుసు. ఆ ళ్ళెవళ్లో సెప్పు. ఆపైన సూడు నాతమాచా.

6 వ అనుబంధము.

ఇనుకో నాబుద్దినుకో. నిన్నన్న దోరో సెప్పు.

చంద్రి—ఇంతకుబూర్వము మాలినితో నేనేమో మాట్లాడుచుండ నింతలో జారిణియగు రాధ పిచ్చయెత్తినట్లు వాడవాడలంబడి 'కృష్ణా! బాలకృష్ణా! నాచిన్నికృష్ణా! రమ్మా! కౌఁగిలిమ్మా!' యని యార్చుచు సిగ్గుబిడెములు విసర్జించి పోవుచుండెను. అట్లుపోవుచు బోవుచు గుమ్మములోనున్న నన్నుఁ గాంచి బిరబిర నాయింటికి వచ్చి "నాకృష్ణుఁడు నీయింటిలో నున్నాఁడా?" అని యడిగినది.

వేద—సరి. సరి. సరసంగానేయుంది. నువ్వేమన్నా?

చంద్రి—అప్పుడు నే నాపతితురాలిం గాంచి స్త్రీజనంబులకు పతిని సేవించుటయే పరమధర్మమనియు, పరపురుషునిగూడిన కాంతకు ఘోరనరకంబు ప్రాప్తించుననియు- కావున మంచిబుద్ధి గలిగియుండుమనియు- నీపతినే నీవు దైవమట్ల భావించుకొమ్మనియు- బోధించి- అటుపైన శ్రీకృష్ణుఁడు నీకు మేనల్లుఁడు గదా? అట్టివానిని గవయు టధర్మమనియు హెచ్చరించితిని. "యథార్థవాదీ బహుజనవిరోధీ" యను న్యాయము నాపట్ల నిజమైనది.

వేద—సచ్చీటట్టు సెప్పావే నీసిగదరగ. పుత్తకాలు సదివితే బుద్ధు లొత్తయిగావ్రాసు. దానికేంగాని నీమాట విని యేవందేంటి?

చంద్రి—నాహితవాక్యము లామె తలకెక్కినవిగావు. నావాక్యము లాలించి చేతులతో మాతులతో నన్నుఁ బొడుచుచు, "ఇది యనవచ్చు, నిది యనరాదను వివక్షతలేక సమయాసమయము లెఱుంగక నోటికివచ్చినట్లుగా నన్నాడిపోసినది. తనమిండగానితో జెప్పి నాసతీత్వము బాడుచేయించెద నన్నది. దాని

ప్రతిజ్ఞ కాలిపోను. దానిమిండకాఁడు రాలిపోను. నిన్నుఁ జూడక, నీవంశమునుజూడక, నీచెట్టఁబట్టి సుఖించుచు మహా పతివ్రతనై విరాజిల్లుచున్న నన్నేడిపించునా? అన్యాయము గా నావంటి సతీరత్నము నేడ్పించిన మహాపాప మూరక పోవునా? దానివంశము నిర్ధూమధామమై పోవదా? నేనెట్టి మహోత్కృష్టవంశమున జన్మించితినో చూడవలదా? నే మెట్టిన వంశమునైనను గణింపవలదా?

వేద—అదల్లా తెయితక్కలాడితే నువ్వూరకున్నావంటె.

చంద్ర—ఊరకొనక దానితోఁబాటు నన్నును పైతక్కలాడుమం టిరా? అది మగనాలికి ధర్మమగునా? నే నూరకొన్న కొలఁది యు. నది పెచ్చుపెరిగి మీఁదమీఁదకు వచ్చుటగాంచి యొక్కమాటమాత్రి మంటిని. "నాప్రాణేశ్వరుఁడు వచ్చిన తరువాత నీదురంత మెఱింగించి నీకును, నీకృష్ణునకునుఁ దగి నట్లు బుద్ధిచెప్పించెద" ఇదియే నేనన్నమాట. ఆమాటతో నీశ్వరవేరుచూచిన సర్పంబుభాతి తలవాల్చుకొని వెడలి పోయినది.

వేద—నేనంటే దానికొ్కంచెము బయముందిలే.

చంద్ర—నాథా! మీరా పాపురాలి నించుక శిక్షించినఁగాని దానికి బుద్ధిరాదు. దాని మిడిమిడిపా టడంగదు. దానితోఁ బాటామె మిండనికిఁగూడ తగినట్లు బుద్ధిసెప్పుడు. నాథా! ఇట్లుజేసి— నాప్రతిజ్ఞ మీరు బరిపాలించి- నాకెనలేని యానంద మొసంగి నన్నాదరింపరా?

వేద—అదెంతభాగ్గెంగాని- గడ్డిదినే కూతలు వో రెన్నునుకుంటె నీకేం. నీగుణం- నీబుద్ధి- నీపతిరతతనము నాకు జెల్సులాదె. ఆరాదబతుక్కి- నిన్ను తిడద్దా? దానిమొగుఁ డున్నాఁడేం

సవటదద్దమ్మ. యెఱ్ఱిముండాకొడుకు. నాయట్టి పవురోసం గల వాండ్రైతేనా తునకలు, తునకలుజేసి మెడగుళ్ళట్టు కావలికి గెంటేసేద్దును. ఆయెదవదాని బతుక్కు_లోడ నిన్నెగతా లాడిందా? నాతావునంటే బుఱ్ఱ సితగమొదుద్దును.

చంద్రి—సుష్టుండగు కృష్ణునిజూచి యది మిడిసిమిడిసి పడుచున్నది.

వేద—అవునుగాని కుట్టం డెప్పుడేనా నిన్ను సూశాడంటే.

చంద్రి—వానిబొంద. వానికి నావంటిమహాపతివ్రిత కనుపించునా? నాసంగతి దెలిసికొన నాయింటికాతండు వచ్చినను భస్మము చేసివేయనా? నాపాతివ్రిత్య మాహాత్మ్యము ముందాతం డాగగలండా? వెఱ్ఱిమాట.

వేద—నువ్వు సదువుకున్నావు గందా? మావోళ్ళాడిని దేవుడంటా రేంటే.

చంద్రి—మీకును పిచ్చియా యేమి?

కం. ఇటువంటి జారులందరు
పటుతర దైవంబులైన । వసుధాతల మె
ట్లటమట బడిపోవునొ? సం
కట బడిపోవునొ గ్రిహింప । గలమే నాథా?

వేద—అయితే. ఆండు దేవుండు గాండటవా?

చంద్రి—కాండు. కాండు.

వేద—మఱి మావోళ్లంతా వాణ్ణి కొలుత్తారెందుకే.

చంద్రి—అట్టి వెఱ్ఱితనమునకే గొల్లవెఱ్ఱి యందురు.

వేద—నువ్వాల్లా గంటావుగదా? ఆడు సాలా గొప్పగొప్ప పనులు సేశాడే.

చంద్రి—అంతకంటె గొప్పపనులు జేయవచ్చును. ఏవియో కొన్ని మందులును కొన్నిమంత్రములును నేర్చినం జాలును.

సీ. ఈశ్వరువేరుచే । నిట్టి పామునుబట్టి
గడతొ్రొక్క వాని దే । వు డనఁదగునె?
కట్టుమోతునుబెట్టి । కంసాదులను జంప
జాలుట దేవుని । శక్తియగునె?
విప్రవినోదుని । విధముగా మాయల
నొనరింపఁ బరమేశుఁ । డనఁగఁదగునె?
మంత్రతంత్రంబుల । మహిమచే జేసిన
పనులెల్ల దేవుని । పనులెయగునె?
వలపుమందుల నిడి గోప । వనితల నెటొ
వశముజేసుక నున్నంతఁ । బరుఁడటంచు
తలఁచి, మీరెల్ల పొగడఁగాఁ । భళిభళీ, య
టంచు గర్వించి యున్నవాఁ । డతఁడు నాథ.

వేద—ఈమారు నచ్చిందే. నాకు కూడెట్టు. తినెల్లి రాదబాదేంటో
కనుక్కొత్తా.

చంద్ర—మంచిది రండు.

(నిష్క్రమింతురు.)

తృతీయ రంగము.

—। స్థలము:— రుక్మిణియంతఃపురము. ।—

[కృష్ణుఁ డొకచోఁ గూర్చుండి యుండును.]

కృష్ణు—(తనలో) చంద్రముఖి నన్ననవరతమును దూషించుచుం
డెను. ఆమె వివేకవంతురాలేగాని యీవిషయంబున మా
త్రమామె మాహాత్మ్యమునకు మేరలేకుండనున్నది. నాలీలల
న్నియు నెఱింగియు, నేనొనర్చిన యద్భుతంబులన్నియు విని
యు నేనే యాదినారాయణుండనని యెఱుంగకుండ నున్నది.

నామహాత్మ్యమెల్ల వినినపిదపఁగూడ నామె మూర్ఖత నడఁగకున్నదే. ఈమె కొకమారు నామహాత్మ్యముఁజూపి యీమె గర్వపరిహారమొనర్పవలయును. ఆహాహా! ఏమి యీ జనులమౌఢ్యత! నాచే సృష్టింపఁబడిన యనంతకోటి జనరాసుల యందును మానవులకే జ్ఞానమొసంగియున్నాను. అట్టిజ్ఞానమును వారన్యథా వ్యయపుచ్చి మహత్త్వవర్తనులయినీ, నా, యను సకురదాసులై, సృష్టిని, నన్నును, గూడ మఱచి, ప్రపంచమేమఱచి, నాయాధిక్యతసంతయు వారిపై వైచుకొని నన్ను స్మరించుట మానివైచిరి. సరిగదా నన్ను దూషింపఁ గడఁగిరి. అట్టివారల కొక్కొక్కరికి కొక్కొక్క గుణపాఠముఁ జెప్పి వారల సన్మార్గవర్తనులఁగావించితిని. అప్పటికిని నాహితవాలింపక, నన్ను గణింపక లోకంబుల లయింపఁజేడి దుష్టులబట్టి వధించి వారికి ముక్తినొసంగితిని. ఇప్పుడీచంద్రముఖి లోకద్రోహిని కాలేదు గాని భగవద్దూషణ మొనరించుచున్నది. ఈమె మౌఢ్యమును హరించి భక్తురాలినిగా జేయవలయును. అట్లుచేయుటకొక కష్టములోని యాశముగాదు.

తే. గీ. చూడ సత్సతీమణికి దా । సుఁడనె గాని
పతియె దైవము, దైవమే । పతియటంచు
భేదభావము లేక వి । వేకమతిని
జూడనట్టువంటిసతికి దా । సుఁడనుగాను.

ఈచంద్రముఖి తననాథుఁడే తనకు దైవమని నమ్మికొనియున్నదే గాని దైవమే తననాథుఁడై యుండెనని గ్రహింపఁజాలకున్నది. ఆనీతి నీమెకు గఱపి పతిభక్తియు దైవభక్తియు బోధించి యీమె వెనుకటి గర్వభంజన మొనరింపవలయును. ఇందుల

కేదేని యొకయుక్తిం బన్ని యామె గర్వపరిహారమొనర్చి రాధకు మనశ్శాంతి చేకూర్పవలయును. ఆమెకు వివేక మొసంగవలయును. (అని యాలోచించుచుండును)

[అప్పుడు రుక్మిణి ప్రవేశించుచున్నది]

రుక్మి—(తనలో) నారదునివలన నీమాట వినినప్పటినుండియు నా మనసు కలవరమానమై యున్నది. పతివ్రతకు గర్వభంజనమొనరించుటనిన సామాన్యకృత్యము గాదు.

తే. గీ. వెరుకనో కనూరు బృందకై । వెడలి ఘోర
శాపమునుబొందె, నసూయ । సగసకరిగి
శాలుకైబోయె. వెనుకటి । భాగ్యమటంచి
గిడగించుచున్న చద్రికా । గర్వముడుగ.

మఱల నిందేమి యనర్థంబులుత్పన్నంబులగునో యనుభయము నన్ను విడువకున్నది. కాని యాచంద్రముఖి కింతగర్వము గూడదు.

శా. శ్రీకృష్ణుండన నాదిదేవుఁడనుచున్ । జయింపఁగాలేక, యా
లోకారాధ్యు ననంతశీలగుణు నా । లోకింపఁగాలేక, యీ
శ్రీకృష్ణుండు నగాండటంచు మదిలో । చింతించి యేమేమియో
యీకన్ బ్రేలెడి దానిగర్వమిదియో । పేక్షించుటే న్యాయమా.

కానియామె మానభంగము బొనర్చుట పాడికాదు. ఆమె సతీత్వమునకు భంగము రాకుండ శ్రీకృష్ణుండే లోకారాధ్యుండగు నాదిదేవుడని గ్రహించి వెనుకటిగర్వమెల్ల నడంగిన దని పాదములపై వ్రాలునట్లొనర్పవలయును. (అని నాధునిసమీపించి) నాధా! యాలోచించుచున్నారు.

కృష్ణు— (ఎరుగనట్లుండి) ఏమియు లేదు. నీముఖకాంతిం గని యా తమ్మిచూలి నిన్నెట్లు సృష్టింపఁగలిగెనా యని యక్కజపడుచుంటిని.

రుక్మి—నాథా! నన్నేల నెకసక్కెములాడెదరు. మీ హృదయేశ్వరి యగు సత్యభామ కంటెను నేనెక్కుడుదాననా ? ఆమాట కేమి గాని నాదియొక మనవి. మీకంటె నేనెక్కువ తెలిసిన దాననుగాను గాని —

తే. గీ. ఘనపతివ్రతతోఁ జెల । గాటమన్న
సాటిలేనట్టి యాపద । సంభవించు
ననుచు దెలిసియు చంద్రము । ఖని స్పృశింప
దలఁచి నారఁట భావ్యమే । జలజనయన !

కృష్ణు—ఈ వార్త నారదుఁడు నీకెఱిగించెనా ?

రుక్మి—సర్వజగద్రక్షకా ! నీవెఱుఁగని యాశంబులేమియుండును ?

కృష్ణు —సరే. అంతియు విఁటివిగదా? ఇందు నీయభిమతమేమి ?

రుక్మి—ఆమె గర్వాంధురాలయి పరంధాముండవగు నిన్నెఱుఁగకుం డనున్నది. సామాన్యవ్రజబాలుండవని దలంచి యనేకగతుల నిందించుచున్నది. అట్టిగర్వముడిపి శ్రీకృష్ణుఁడే లోకారాధ్యుఁడగు నారాయణుఁడని గ్రహించునట్లు లొనరింపవ సినదేగాని యామె సతీత్వమునకు భంగము దేరాదు.

తే. గీ. మానభంగంబు జేయఁగా । బూనుకొనక
యాదిదేవుండె శ్రీకృష్ణు । డనుచుఁ దెలిసి
కొంటి నాదుగర్వమడఁచు । కొంటిననుచుఁ
గాళ్ళపై వ్రాలునటు జేయ । కర్జమరయ.

శ్రీకృ—వెఱ్ఱిదానా ! నాబిడ్డలయందున నాకెన్నటికిని భేదభావము లేదు. ఆసత్సతీమణి మానభంగం బొనరించుటకే నేలయత్నింతును. నామనోభావ మెట్టిదియో, యామె గర్వభంజన మెట్లగునో జూతము. (అని నేత్రములు మూట్టుచున్నాఁడు.)

రుక్మి—(చూచి) హే! మహాత్మా! ఆదిమధ్యాంతరహితా! అనంతా! నీమహామహిమ నెఱుంగ నాకు వశమా?

7 వ అనుబంధము.

తే. గీ. దేవదేవుని మహిమంబు । దెలియలేక
కన్నుమిన్నునుఁగానక । గర్వపడితి
చంద్రముఖి నీదు దయచేత । జ్ఞానముగొని
పతితపావనురాలవయ్యె । పరమపురుష.

[అప్పుడు వృద్ధుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

ఉద్ధ—(చేతులు జోడించి)

శ్లో॥ మునిశ్రేణీవన్ద్యాం మదభరలసద్వల్లవవధూ
స్తనశ్రోణీబిమ్బ స్తిమిత నయనాంభోజసుభగమ్
పున శ్లాఘాభూమింపులకితగిరాంనైగమగిరాం
ఘనశ్యామంవన్దేకిమపికమనీయాకృతిమహః॥

(అని నమస్కరించుచున్నాఁడు.)

కృష్ణు — ఉద్ధవా! ఎక్కడనుండి వచ్చుచున్నావు?

ఉద్ధ—స్వామీ! సత్యభామ గృహంబుననుండి.

కృష్ణు—క్రొత్తవింత లేమియును లేవుగదా?

ఉద్ధ—దేవా! క్రొత్తలేమియును లేవు. మీరేకారణముననో రాధను మఱచిపోయిరఁట. ఆమె మీకొఱకై రేపల్లెవాడ యెల్లనున్మాదినియై దిరిగినది. నన్నుఁ బంపినది. ఇచ్చట నుందురని వచ్చితిని. దేవా! ఆమె మిగుల విచారించుచు మీకొకసందేశ మంపినది. వినుఁడు ఆమె వాక్యరత్నము లివి.

సీ. తనుఁబాసి యొక్కింత । తడవైన నిటమీఁద
నేలపై మేనులు । నిలువ వనుము

నేలపై మేనులు । నిలువక యటమున్న
ధైర్యంబులొక్కటఁ । దలఁగుననుము
ధైర్యంబులొక్కటఁ । దలఁగినపిమ్మటఁ
జిత్తంబులిక్కడ । చిక్కవనుము
చిత్తంబులిక్కడఁ । జిక్కకవచ్చినఁ
బ్రాణంబులుండక । పాయుననుము
ప్రాణములు వోవ మఱివచ్చి । ప్రాణవిభుఁడు
పాణిరక్షకుఁడగు తన్ను । బ్రాణులెల్లఁ
జేరి దూఱఁగ మఱియేమి । సేయువాఁడు
వేగ విన్నపమొనరింప । వేమహాత్మ!

కృష్ణు—ఉద్ధవా! నీవరిగి నేనిప్పుడే వచ్చుచున్నానని యెఱిగింపుము. కాలవిలంబన మెంతమాత్రమును జేయనని చెప్పుము. పొమ్ము.

ఉద్ధ—చిత్తము.

(అని నిష్క్రమించును.)

తెర వ్రాలును.

ఇది ద్వితీయాంకము.

శ్రీ

రాధాకృష్ణలీల.

అను

చంద్రముఖీగర్వభంగము.

తృతీయాంకము.

ప్రథమరంగము.

—! స్థలము— రాధశయనాగారము. !—

[రాధాకృష్ణులు గూర్చుండియుండఁగాఁ దెఱలేచును]

కృష్ణు— అత్తా! నీవేల నాప్రేమను గూర్చి సంశయించుచున్నావో నే నూహింపజాలకున్నాను.

ఆ. వె. ఆలివచ్చినంత । చాలప్రేముడి బెంచు
కొనినజననినైన । గననియటుల
యీవు వచ్చినంత । నిన్నాళ్ళనాఁకున్న
నాప్రియసతుల విడ । నాడలేదె?

రాధ— నీమాయ మాటలెవ్వరు నమ్మెదరనుకొంటివి? నీకే నాయెడల నట్టియభిమాన మున్నచో నాకీయవస్థ యేమి?

ఉ. నీదువియోగమోర్వదగు । నిక్కపుశక్తియొకింత లేమి నీ
మీఁదనె దృష్టినుంచుకొని । మిక్కిలి నేడ్చుచు వాడవాడలం

"దోదర హాసచంద్రి! సుగుణోజ్వల! కృష్ణ! యనుగ్రహింపుమీ
రాధ"నటంచు బోయెడితి। రంబగుదుర్గతియేల మాధవా ?

నాబ్రతుకంతటితో సరిపోయినదా? నవ్వేడివారికి నవ్వసందును దెప్పె
డివారికి దెప్పసందును నైనదే. అధిక్యమైన సంతోషముతో
భరియింతునే. నన్నుంగాంచి పరిహసించుటయా? నిందించుట
యా? మీకొరకట్లు నేను దిరుగుచుండఁగా నన్నొక చెడిపె
గాంచి

మత్తకోకిల.

ఆఁడుదానవుగావటే మరి। యాదసుంతయులేదటే
వాడవాడల యుందు నిట్లుప। భర్తకై పలవించుచున్
దాడుఁ దీసెదవేమి పాతకి। తప్పుగాదటె కాంతకున్
దాత్రిడు గట్టినవాఁడు భర్తను। ధర్మమగ్నిని ద్రోసితే.

అంతతో నూరకున్నదా ? తానేమో మహాపతివ్రతయఁట. తన్నుమిం
చినవారీ నేడు లోకంబులయందును లేరట. ఆత్మస్తుతి పరనిం
దాపరాయణు రాలైన నీమెతోడిదేమని నేననుకొన్నను

ధృవకోకిల.

తనకు మించినమాటలాడకు। దైవమెట్లగు నాలమం
దలనుగాచుక గొల్లబోట్లల। దాసుఁడై పడియుండి పే
శలము మాపును దాల్చియెప్పుడు। జారచోరుఁడు కూత్రిరుఁడై
మెలగు కృష్ణుఁడవేటిమాటలు। మిన్నకుండుము జారిణీ.

ఒకటియా? రెండా? ఎన్నియనిచెప్పఁగలను? నాకవియన్నియు జ్ఞప్తి
యందుండునా?

కృష్ణు—అత్తా! అన్నియు నీకు జ్ఞాపకముండక పోయిననే పోనిమ్ము.
దానిమాటలు మనమేల లెక్కింపవలయును?

రాధ—చిన్నికృష్ణా! దానిమాటలు మనమే లెక్కింపవలయునందు

వా? దానికింతటి యహంభావత్వము దగునా? అంత యహంభావము దానికున్నప్పు డాయహంభావ మడపవలదా? అట్లడప నుపేక్షించినచో మనకు బ్రమాదము గాదా?

కృష్ణు—మన కేమి ప్రమాదమున్నది? ఏకట్లను నిప్పున్న నాకట్లయే గాలునుగాదా?

రాధ—అట్లు సరిపోవునా? చుట్టుప్రక్కలనున్న కట్టెలన్నియు గ్రమముగా రాజి మండిపోవును.

కృష్ణు—అట్లే యనుకొమ్ము. నన్నిప్పుడేమి చేయమందువు?

రాధ—ఏమి చేయనుందునా? నిన్ను నిందించిన హిరణ్యాక్ష హిరణ్యకశ్యపులను మర్దించితివి. కంసాదులం బోకార్చితివి. చాణూరమల్లుల సంహరించితివి. నిన్ను బరిభవింపదలంచి రాళ్లవర్షము గురిపించిన నింద్రుని గోవర్ధనం బెత్తి పరిభవింపఁజేసితివి. ఇట్లెన్నియని వచింపఁ గలను. నిన్నునిందించినవారికి దగినట్లు బుద్ధిసెప్పి నీమహామహిమమును నిలువం బెట్టుకొమ్మందును.

కృష్ణు—అత్తా! దూషణభూషణ తిరస్కారంబులు దేహీవా? ఆత్మవా?

రాధ—దేహమునకే.

కృష్ణు—అట్లయిన నభిమాన మెందులకు? కంసాదులను వధించుటకుఁ గలకారణం బేమియో యెఱుంగవా?

రాధ—నిన్ననవరతంబును ద్వేషించుటచేత.

కృష్ణు—రాధా! ఇంచుకాలోచించి సమాధాన మిమ్ము.

రాధ—ఇందాలోచింపవలసిన పనియేమున్నది?

క. తనువున విఱిగిన యమ్ములు
 ననువున బుచ్చంగవచ్చు । నతినిష్ఠురతన్

మనమున నాటినమాటల
వినుమెన్నియుపాయములను । వెడలునె యధిపా.

కృష్ణు — వెడలవు నిజమే అందుల కిప్పుడేమందువు?

రాధ — ఆమెగర్వ మడపమందును.

కృష్ణు — నన్ను ద్వేషించుటచేతనే యామెగర్వ మడపవలయునా?

రాధ — ఆహా!

కృష్ణు — రాధా! కంసాదులు లోకద్రోహులగుటచే వారిని వధించితిని గాని కేవలము నాకు ద్రోహులుగదా యని ఖండింపలేదు. ఇప్పుడాచంద్రముఖి నన్ను ద్వేషించుచున్నది గానిలోకమును ద్వేషించుటలేదు. లోకమును ద్వేషించి నప్పుడు గాని యూమె గర్వమడపరాదు. అందుల కాలోచించుచున్నాను.

రాధ — (విన్నదనముతో) అట్లయిన నేనీ నిందభరించుచుండవలసినదేనా? నీ యట్టివానిని వరించి యొక కొఱమాలినదానిచే ననరాని మాటలనిపించుకొని మొండికట్టెయనై పడియుండవలసినదేనా?

కృష్ణు — (తనలో) ఈమె నీ సమయమున నించుక పరిహసించుకొనుగాక. (పైకి) అత్తా!

క. తగదని మొఱఁగక మమ్ముం
దగిలితివి మృగాక్షి దీనఁ । దప్పగు నీకుం
దగిన మదుజేంద్రు నొక్కనిఁ
దగులుము గుణహీనజనుల । దగునే తగులన్.

రాధ — (విచారముతో) ప్రాణేశ్వరా! ఇదివఱకే పరిభవింపఁబడితినని విచారించుచుండ మీరాదుఃఖము నినుమడింపఁ జేయుచున్నారా? ప్రాణేశ్వరా! క్షమింపుము.

* సీ. యాఖ్యమై బ్రకృతి పూ । రుష కాలములకు నీ
శ్వరుఁడ వై భవదీయ । చారుదివ్య
లలితకళాకౌశ । లమున నభిరతుఁడై
గడఁగు నీరూప మె । క్కడమహాత్మ!
సత్వాదిగుణసము । చ్చయయుక్త మూర్తాత్మ
నయిన నే నెక్కడ । ననఘచరిత
కోరినమంగళ । గుణభూతిదానంబు
సేయంగబడునని । చెందుభీతి
నంబునిధిమధ్యభాగమం । దమృతఫేన
పటలపాండుర నిభమూర్తి । పన్నగేంద్ర
భోగశయ్యను బవ్వళిం । పుచును దనరు
నట్టియున్నతలీల ది । వ్యంబుదలఁప.

దేవా! నన్నేల నిష్కారణముగా జిన్నబుచ్చెదరు? మీరు పేరు వహించితిరయేని బలాత్కారముగా జచ్చుట నిక్కము. (విచారముతో)

తే. గీ. ఈపరిభవానలము రేగి । యిట్లెనన్ను
మాడ్చివేయుట సత్యమో । మహితచంద్రి
వలచి పరమేశుచెట్టను । బట్టినట్టి
రాధ కయ్యయ్యొ యెట్టి దు । ర్గతిలభించె.

కృష్ణు—(రాధ నక్కునఁజేర్చుకొని)

* చ. అలికులవేణి! నవ్వులకు । నాడినమాటల కింత సీమదిం
గలఁగఁగనేల? వేఁటలను । గయ్యములన్ రతులందు నొవ్వఁగాఁ
బలికినబల్కు లెగ్గులని । పట్టుదురే భవదీయచిత్తముం
దెలియఁగఁగోరియే బలికి । తిన్ మదిలోనిటు గుందనేటికిన్.

అత్తా! ఈ నా భావమేఱుంగక నీ విట్లు చింతించుట వాడియా?

నీపై నాకున్న యభిమానమెఱుఁగవా? నేను నిన్నాదరించు చందం బెఱుఁగవా? అట్లెఱింగియు నన్నవ్యథాదలంచుట నీకు యుక్తమా?

ఉ. నిన్ననరాని మాటలని । నింద మొనర్చినదాని గర్వమే
నెన్నటికేని దుస్సహింపక స । హించెద నంచెద నెంచికొంటివే
పన్నగవేణి! చంద్రముఖి । వచ్చి నినుఁ శరణంబు వేడి ని
న్నెన్ని యొయంటి దానిఫల । మిద్దిక్షమింపు మనంగఁజేసెదన్.

రాధ—శేషశయనా! దాని కెంతకాలవిలంబము గావలయును?

కృష్ణు—అత్తా! అక్రూరుఁడు పాండవుల చెంతనుండి నేటి రేపట వచ్చును. చంద్రముఖి పుట్టింటికి ప్రయాణోన్ముఖురాలయి యున్నది. ఆమె సకుటుంబముగా సుమ్మసుదిగుచుండ నక్రూరుఁ డెదురగును. ఒంటిమనుజుఁ డెదురయ్యెనను రోషంబున నాతనినిందించును. అతఁడు పరమభక్తాగ్రేసరుఁడు గాన భక్తనిందయు నొనర్చును. ఆయవకాశము గొని యామెగర్వపరిహార మొనర్తును. ఈస్వల్పకాల మోరిమివహింపుము.

రాధ—అప్పుడైన నాయాశాలత ఫలించునా?

కృష్ణు—అత్తా! నీ మేనల్లునియందు నీ కీసందియమేల?

తే. గీ. తివిరిభక్తుల నెల్ల వే । ధించువారి
నిష్టమైనట్లు లోకంబు । లేచువారి
నెంచిద్విజులను మునుల నిం । దించువారి
నెన్నటికి నేను క్షమియింప । నిదినిజంబు.

కావున నాయందనుగ్రహముంచి యిక నేని ప్రసన్నవుగమ్ము.

రాధ—దేవా! లీలామానుషవిగ్రహా! నా యవివేకమునకు క్షమించి యుద్యానవనములోనికిఁ బోదమురమ్ము.

(అని యిరువురును నిష్క్రమింతురు.)

ద్వితీయ రంగము.

స్థలము:—రాజబాట.

[మ్లానవదనుఁడై యక్రూరుఁడు ప్రవేశించుచున్నాఁడు]

అక్రూ—(తనలో) ఆహా ! ఎంతదుర్దశసంప్రాప్తించినది.

మ. కులమర్యాదనశించె, స్త్రీపురుషసం । కోచంబు నమ్మయ్యె, పె
ద్దలపైభక్తితొలంగ, భక్తుగని నిం । దల్సేయుటెచ్చయ్యె, ప్ర
శ్నలు మెండయ్యెను దైవభీతి లవలే । శంబైన లేదయ్యె దు
ష్కలికాలంపుమహాత్మ్యమీయుగమునన్ । గన్పట్టెడిన్ జోద్యమై.

ఆహాహా ! చంద్రముఖి కెంతగర్వమున్నది. తానేమో పుట్టినింటికి వెడలుచుండఁగా నేనెదురు వచ్చితినని నన్నెంతెంత లాడిపోసెను. నాదైవము నెన్నిగతుల నిందించిపోసెను. ఆమె యెంతగర్వోన్మత్తురాలైయుండెను ? దీనికింతగర్వమా ? ఈమె పతివ్రతామణియైననగుఁగాక. ఇంతభగవద్విరోధమెందులకు? భక్తద్వేషమును, భుక్తిద్వేషమును గల్గిన వారాలోకప్రయాణమునకు సంసిద్ధలైయుండవలసినదే గదా ? నే నేవేగఁ జని పాండవవాక్యంబులాశ్రీకృష్ణభగవానునకెఱింగించి యాపైన చంద్రముఖి దురాలాపంబులాతనికి వినిపించెదఁగాక ఓభక్తజనమందారా ! నిన్ను నమ్మినవాని కేకొఱంత.

*ఉ. కొందఱు యోగదృష్టినొక । కొందఱు వేదవిచారవాసనం
గందుఱు నిన్ను నెప్పుడోయొ । కానొకవేళ నభిజ్ఞులైన వా
రందఱు నిట్టిసీవు కరు । ణాంబుధి ! ప్రాకృతదృష్టిఁ జెందు నా
ముందట నిల్చియెన్నఁడుప్ర । మోదమొనర్తువు నందనందనా ?

*ఉ. విశ్వములీలఁద్రిప్పుచు న । విద్యకుఁ జుట్టమవైననీకుఁ దా
శాశ్వతమైన కాలమిది । సర్వము వేడబమందురట్టి వి

శ్వేశ్వర మేలుకుప్ప నిను। నెవ్వఁడు గొరిభజించు వాఁడెపో
శాశ్వతలక్ష్మి మృత్యుజయ। సౌఖ్యయుతుండభయుండుమాధవా!
నేను లోనికరిగి శ్రీకృష్ణుని దర్శించెదఁగాక. (అనినిష్క్రమించును)

[తెర లేచును]

[కృష్ణుఁడు కూర్చుండియుండును. అకూరుఁడు నిలువంబడియుండును]

కృష్ణు — అకూరా ! ఏమంటివి?

అకూ—దేవా ! నేను నేజేసికొనిన ప్రారబ్ధవిశేషంబున నాచంద్రముఖ గుమ్మము దిగుచుండఁగా నేనదురైతిని. అదియామె క మంగళమఁట. వెంటనే నవమాస్త పారాయణబ్రారంభించినది.

"కం. నేరుపుమై కూరుండను
పేరే నీపితలు నీకుఁ। బెట్టిరి నీకా
పేరు రుచింపమిచే య
కూరుండని యిట్టె దిద్ది। కొంటివి నీచా!

చం. ఖలమతి పుట్టినింటికిరు। గన్ దలపోసిగృహంబువీడి ని
శ్చలముగ గుమ్మముఁ దిగెడి। సంగతి నీవుగ్రహింపబోక ని
వలతిగి నాకునిప్పుడెదు। రైతివి నిందున నేమి కీడు వా
టిలినను నేదిదిక్కు ? తల। డెక్కిన పాపము లేదుదుర్మతీ !

జడమతీ ! ఎవ్వరెట్టిమహత్కార్యముల మనమునందుంచుకొని గుమ్మముదిగుదురో కనిపెట్టవలదా ? దృష్టిపిడతవోలె చటాలున నెదురౌటయా? వారికార్యమంతటితో భస్మముగావలసిన దేనా ? ఇట్టిదుశ్శకునమే నీకైన నెట్లుండునో నీవు గ్రహింపలేవా బాలిశాధమా ! భక్తాగ్రేసరుఁడనని పట్టివర్ధనములు మాత్రము దిద్దితివా ? నీభక్తిపాడుగాను. జగదేకారాధ్యుండగు శ్రీమన్నారాయణుని గొలువరాదా ? గోపికారాధ్యుండగు గొల్లవానిని గొల్తువేమి పాపము ? నీకు మతిలేదా ?

కం. సతతము శంకరుఁగొల్చిన
గతిగలుగనుగాని గొల్ల । కాంతలకొఱకై
మతిలేక దిరుగునాఁడు
ర్మతిసేవించిన సురితము । అయునననిదలతే.

ఛీఛీ! నాఁబోటి మహాపతివ్రత లిట్టిగ్రామములందుండరాదు. మ
త్తుమందుజల్లిన ట్లుందఱూకచేవిధము. పాపో పాపాత్మా! ఇం
కను నిలిచితివేమి? శాటయందు నాకాపదలురావలయునని
గోరుచుంటివా! నేను మహాపతివ్రతనని యెఱుంగవా? ఆప
దలునన్నంటవని యెఱుంగవా? దిక్కుమాలిన దుష్కుకునమై
నంతమాత్రమున నాకు వచ్చిన బ్రమాదము లేదు. నీబ్రతుకు
తగ్గులంబడ. నేనుతలంచుకొంటినేని నిన్నును, నీశ్రీకృష్ణుని
గూడ మూఁడు చెఱుపుల నీళ్లుత్రాగింపఁగలను. ఈయూరనం
దఱును వ్యభిచారిణులే. అందఱును దొంగభక్తులే" అనియిం
కనెన్నెన్నియో దిట్టి యంతతో నూరకొనక తానుస్త్రీనను
మాటయే మఱచి పోయి పురుషుండనగునన్నుఁగొట్టవచ్చినది.
నేనామెను గాంచి నిర్విణ్ణుండ నైపోయి కొట్టవచ్చుటచే యిం
క తప్పుకొంటిని. తప్పుకొనినను నామెకు సంకోచముగలుగ
లేదు. పురుషునిగొట్టగలనా యను ధైర్యము లేదే? తప్పు
కొనిన నన్ను తాళ్లతో గొట్టినది.

సీ. గొల్లవానిని భక్తి । గొల్చుటమానవే
రా యటంచని యొక । తాయియువ్వ
యేనాఁడు నెవ్వరి । కెదురు రాకుండుచు
వా యని యొకరాయి । బలిమివిసరె
పట్టివర్ధనమేల । పాపుఁడా యని "తుబు
క్కునమమ్మి" రాయిచే । దొట్టిమరల

మగవాడనైయుండి । మగిడెదవేలరా
తులవాయని రాయి । తోడగొట్టె
నోటవచియుంపరానట్టి । మాటలనుచు
పిచ్చియెత్తినట్లన తల । విరియబోసి
రాలుఱువ్వెను నెన్నాడి । చాలవఱకు
కాంతగాదది ఘోరరా । కాసిగాని.

తుట్టతుద కెట్లో యామెను దప్పించుకొని మారుమార్గంబున మిమ్ము దర్శింపవచ్చితిని. దేవా! దానియాగడ మడపకున్న చిలికిచిలికి గాలివానయైనట్లు క్రమక్రమముగా లోకములెల్ల నేచునను కొందును.

కృష్ణ—భర్తాగ్రేసరా! విచారింపకుము. ఆమెగర్వపాత్రియశ్చిత్తమొనర్చెదను. ఇదిగో! నీశోకపక్షముదినములు బోయినపిమ్మట చంద్రముఖి తండ్రియగు పుంగవుని గృహంబునకు రాధను దోడ్కొనిరమ్ము. అచ్చటచంద్రిముఖిచే మీకుక్షమాపణము జెప్పించెదను. చంద్రిముఖి ప్రాయాణమాపినదా ? పుట్టింటికి వెడలినదా ?

అక్రూ—వెడలినది.

కృష్ణ—ఆమె భర్తయగు వేదప్రుడో.

అక్రూ—ఆమెను కొంతవఱకు సాగనంపి వెనుకకు వచ్చినైచును.

కృష్ణ—అట్లయిన మరియుమేలయ్యె. నీవింకబొమ్ము.

అక్రూ—శ్లో. మురళినినదలోలం ముగ్ధమాయూరచూడం
దళితదనుజజాలం ధన్యసౌజన్యలీలం
పరహితనవహేలం పద్మసద్మానుకూలం
నవజల ధరనీలం నేమిగోపాలబాలం॥

నెలవాప్రిలును.

తృతీయ రంగము.

స్థలము:— బాటమధ్య.

[చంద్రముఖి, గోపబాలుఁడు, మాలిని నడచుచుండఁగాఁ దెర లేచును.]

చంద్రి— మాలినీ! మన్మనోహరుఁడు మనలను విడచి వెనుకను వెడలినప్పటినుండియు నామనం బే కారణముననో గాని కళవళపడుచున్నది. కాని కారణమిదియని యూహింపఁజాలకున్నాను.

కం. గడపదిగిదిగకుండఁగ
నడివడి నక్రూరుఁడెదురు । వచ్చుటచేతన్
బొడమిన దుశ్శకునఫలం
బుడుగునె యేనాఁటికైన । నూరకమనలన్.

మాలి— అమ్మా! నీవు మహాపతివ్రతవు. పతివ్రతను భగవంతుఁడే బాధింపలేనప్పుడు పాడుశకునంబు లేమి చేయఁగలవు?

చంద్రి— నెచ్చెలీ!

తే. గీ. శకునమనునది భావిసూ । చనముసుమ్మ
కర్మసూత్ర ప్రకారంబు । గా శకునము
లొదవుచుండును వానిచే । బాదుమబడక
దాటుటది దేవదేవుని । తరముగాదు.

మాలి— దేవదేవునకు వశముగాకపోయిన పోవచ్చును. ఆదేవదేవుఁడు పతివ్రతలకు దాసుఁడంటివిగదా? నీవు మహాపతివ్రతవు గావున దేవదేవునికంటె నెక్కుడుదానవు గనుక నిన్నాశకునము లేమి చేయఁగలవు ?

చంద్రి— మాలినీ! ఆదేవదేవుఁడు పతివ్రతకు దాసుఁడేగాని— కర్మసూత్రము మాత్రము పతివ్రతకు లొంగదు.

గోప—చకునమంటూ వుూ స్తెటుకొని నడకమానేశారు. సేనాదూర మెల్లాలి. నడండి.

చంద్రి-- మాలినీ ! నాహృదయమునం దేమియు స్థిమితముగా లేదు. నాప్రాణేశ్వరుఁ డీపాటికి గృహంబున కరగియుండును. మనము గూడ వెనుకకు బోదము. గోపకుమారా! సందియింపక తిరుగుము. (అని వెనుదిరుగును.)

[అప్పుడు కృష్ణుఁడు వేదవుని రూపముతో బ్రవేశించును.]

కృష్ణు — ఇప్పుడీ విచిత్రనాటకమునకు బ్రస్తావన ప్రారంభింపవలయును. ఈమె తిరిగి రేపల్లె వచ్చినచో నాప్రయత్నము నెఱవేరదు. కావున నేనే యామెభర్తయగు వేదవుని యట్ల నటించి యీమెను పుట్టింటికి దోడ్కొనిపోయెదగాక. ఈమెపతివోలె నే నేనును నిరక్షరకుక్షివోలెనే ప్రస్తుతము మాట్లాడెదగాక. (అని నడచును.)

గోప —(ముందుకుచూచి) ఎందమ్మా ! వేదయ్య మల్లొత్తుండాడు. సూడు. సూడు. ఇంటికాడేం గలిభీయైందోయేంటో?

చంద్రి— ఇంటియొద్ద గలిభీయగుట కేమున్నది? నాప్రాణేశ్వరుని విడచివెడలుటకు నాకెట్టి యాటంకమున్నదంటినో, నన్నువిడచి యుండుటకు నా ప్రాణేశ్వరునకు నట్టి కారణమే యుండియుండును.

[అప్పుడు మాయావేదవుఁడు సమీపించును.]

మా-వే—(ఆయాసమభినయించుచు) ఓలిసిందిరీ ! మనంకట్టుకున్నేల మెల్లాంటివో గాని నిన్నిడిసి యింటికాడుండలేక సక్కొచ్చినానే.

చంద్రి—అట్లయిన నాతో కూడ రాలేకపోయితిరా ? మాటల వెనుకకేల వెడలితిరి?

మా-వే.—పెళ్లాన్నిడిసి పదిరోజులుండ లేనానిన్నీ—మనవోరు లేకుంటే పసుధనాలగతేంటనిన్నీ—ఆలోసించి యెనక్కి పోయాను. నువ్వు కనపడకుండా నున్న ఒక్కగడియ సీకటందకారమై పోయింది. మరేంసేసేది? కూడుతిందామంటే ఆపో లేదు. పసువులని సూద్దారంటే బుద్దేపుట్టనేదు. ఇల్లయోమయపోయింది. ఇదేంటి యెదవబాదని వైరందెచ్చుకొని పసుధనాలకిగంటే కూలోణ్ణి ప్పగింసి, ఆమణ్ణితెగిసి యెకాయెకిని సక్కావొచ్చి యిప్పటికి గంటే మీలోపడ్డాను. ఏతే ఒలే! తెలకడుగుతాను. పిలందే ఒళ్ళనని మీయయ్య నన్ను సూసి కోంపడమగందా?

చంద్రి—ప్రాణేశ్వరా! ఎన్నడులేనిదిట్లాడుచుంటిరేమి? హాస్యమాడుచుంటిరా? నిజమాడుచుంటిరా?

మా-వే—ఎన్నడూ లేని మాటలేంటి? మీయయ్య మంచోడేంటి? ఆణ్ణెరగనా? మాటిమ్మని రమ్మంటే మీరంతావొళ్ళరు నేకూట్టగలనా? పొమ్మంటేయేమనేది? మీసెల్లెలు పెళ్లికగంటే బోయినాలకి పిలనోళ్ళొళ్ళరసి పొమ్మన్నాడుగాడంటే. అల్లాగ అల్లుడోణ్ణి పొమ్మంటే నాగమేంటిసెప్పు. అప్పు డుసూరుమంటూ యెనక్కిరానా?

చంద్రి—ప్రాణేశ్వరా! ఎంతమాటంటిరి.

తే. గీ. వేనవేలకు భోజనాల్ । బెట్టలేక
పొమ్మనెనుగాని మిమ్మేల । పొమ్మనియను
పిసుగు బడ్డప్పు బిక్షుకై । వెడలునప్పు
చదువు సుంత్రిమొక్కటగునే । స్వామి చెపుమ.

మా-వే—మీబాబుమీద నీకబిమానం గనకల్లా గంటావుగాని తీరా పొమ్మంటే నేనేంజేసేది?

చంద్రి—ఆ భయము మీకగత్యము లేదు.

మా-వే — పోనీ ముందీసిన్నయ్యాను బంపుదారి.

చంద్రి - ఎందులకు ?

మా-వే — మనవొత్తున్నామని యింటికాడసెపితే ఆళ్లుకూడా వొండిసెడతారు. అసలుసంగతేంటంటే మీఅయ్యామూలిగితే తిరిగొస్సిమనకిసెపుతాడు. యిక్కణ్ణుంచే యెనక్కెళ్లవచ్చు.

చంద్రి మీపట్టినపట్టు మీరు విడువరు. అట్లే పంపించుచున్నాను.

మా-వే - గోపన్నా ! ఎల్తావా ?

గోప - ఎల్లమంటే యెల్తాను. మీమామకోప్పడితే తిరిగొస్సి సెబుతాను.

మా-వే — ఎల్లు. బేగెల్లు.

(గోపన్న నిష్క్రమించును.)

తెఱవ్రాలును.

ఇది తృతీయాంకము.

శ్రీ

రాధాకృష్ణలీల

అను

చంద్రముఖీగర్వభంగము.

తురీయాంకము.

ప్రథమరంగము.

—[స్థలము:— పుంగవుని యింటిముందఱిభాగము]—

[మాయావేదపుని రూపమున కృష్ణుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

కృష్ణు—(తనలో)

తే. గీ. తనవఱకు రాకయున్నంత । దనుక వరుఁసఁ
బూని శ్రీరంగనీతులె । న్నని నుడువు
దనవఱకు వచ్చినప్పుడం । తయును మఱచి
"పప్పులోన నడుగువైచు" । తప్పకుండ.

ఈచంద్రముఖి చారిత్రి మింపులకు నిదర్శనమై యున్నది. వెనుక బృంద తనభర్తయగు జాలంధరరూపమున వచ్చినశ్రీమహావిష్ణునిఁ గౌఁగిలించుకొనినదనియు నందుచే నామె పతివ్రతగాదనియు జెప్పినదే. తానుగూడ నిప్పుడట్టి మోసముననే ఉపులుకొన్నదే. ఇప్పుడు తనవివేకమేమైనదో? నామాయారూపము

నుగాంచి నిజము గ్రహింపక నే నే దనపతి ననుకొని నాసేవఁగా నరించుచున్నది. కానిమ్ము. పుంగవునకుఁ గృత్రిమజామాతనగు నామీఁదననిమిత్తాగ్రహంబు దెప్పించి నీజనకుఁడు నన్ను నిందించెగాన నీవు నీపుట్టింట నున్నంతకాలమును నీతో గవయనని జెప్పి యామె నంటకుండ దూరమునం దుంచితినిగదా? ఇంక నీపై నా విచిత్రనాటకము ప్రయోగించి యీామె గర్వభంగ మొనరింపవలయును. నీజనకుఁడు నన్న గౌరవ మొనర్చుచుండెనను నెపంబున నీమెను బయలుదేఱ దీసి నాతంత్రముపయోగింపవలయును.........

సీ. పతినాజ్ఞలోఁ బెట్ట । భావించు టొక్కటి
          ధవునిపై బిట్టల్క । దాల్చుటొకటి•
యదిజేసి తిది చేసి । తనిపోరుటొక్కటి
          తననాథు హితవెంచ । కునికియొకటి
అత్తమామలభక్తి । నరయమియొక్కటి
          కన్నుమిన్నుగనని । గర్వమొకటి
అతిథియభ్యాగతి । నాదరింపమియొక్క
          టనయంబు పరుషోక్తు । లాడుటొకటి
మగనియాజ్ఞల నెల్ల । మన్నింపమియొకటి
          దైవంబుపై భక్తి । తలగుటొకటి
పరనిందఁ జేయగాఁ । బరగుటయొక్కటి
          తనుదానె స్తుతియించు । కొనుటయొకటి
పతియె దైవంబని । భావింపమియొకటి
          పెద్దలపైభక్తి । విడచుటొకటి
తనకులాచారముల్ । దగవీడుటొక్కటి
          విపులసత్యంబును । విడుచుటొకటి

యనెడిపదునాలు చెడుగుణా । లరసివిడచి
ఘువపతివ్రతమైగాల్రిలు । కాంత యొకనె
సత్పతీమణీబిరుదంబు । జగతి బడయు
నట్టిరుల కెప్పుడాసుఁడ । నగుదునేను.

పైపదునాలుదుర్గుణంబులలో నేగుం మామె చెంతనున్నను నేనా మెకు దాసుఁడనుగాను. ఇప్పుడీ చంద్రముఖి పతివ్రతయే గాని-సత్పతీమణినను గర్వము-ఆగర్వము దలకెక్కుటచే నెల్లరపరుషోక్తులాడుట-పరనిందజేయుట-తన్నుదా పొగడుకొనుట-దైవభక్తి విడుచుట-పతియొదైవమని భావింపకుండుట-మొదలగుదుర్గుణంబులచే గట్టుబడియుండుటచే నీమెగర్వమడంచి, యీమె యీదుర్గుణంబులనుండి వెల్వడి తిరిగించుటకొరకు పలయును. (ముందునకుజూచి) అదిగో ! పుంగపుండరుదెంచుచున్నాఁడు. మాపరియానముననకీతసినదునుత్రింపఁజేసి యాపైన నాచిత్రిప్రియోగము జేయవలయును.

[అప్పుడు పుంగవుఁడు బ్రివేశించుచున్నాఁడు]

పుంగ—(తనలో) అల్లుఖోడొస్సి నెల్లాళైంది. ఏళతప్పకుండా కూటికి కూకుంటాడు. ఏదేనా పనిసెయ్యమంటె మిడుకుతాడు. "తిండికి తిమ్మరాజు, పనికిపోతిరాజు"అన్నైవన్నాలంటు సెందరమ్మో డుత్తుంది. ఆళ్లనలుగురికి పెట్టలేక నేనేడుత్తున్నాను. ఈడిజిమ్మడ పోతానని మాటవరుచకైనా అనఁడేఁ పాపము. ఈడియాలనకపోతే ఆకూంతనూటాఁ నేనేఅంటాను. (ముందుకుచూచి) ఇదిగో ! ఇక్కడుండేంటో ఆలోసిత్తుండాడు. సంగతేంటో కనుక్కుంటా(అని సమీపించి) ఏంటాలోసిత్తున్నావు యేదన్నా !

మా-వే—ఆలోసనేముంది? ఇప్పుడే కూడుతినిల్లాగొశ్శా.

పుంగ—మీవూరెళ్ళతాని కాలోసిత్తన్నావేమో అనుకుంటున్నాను లే.

మా-వే—ఎల్తాను. తొందరేం.

పుంగ—తొందఱ కాదేంటి? పశుదనాలని సూసుకోక బో తేనట్టారాదు.

మా-వే—కూలోడున్నాఁడు బయుంనేదు.

పుంగ—కూలోడు యజమానిలా పనిసేత్తాఁడా?

మా-వే—కూలి కావలసినోడు సెయ్యకేంజేత్తాఁడు.

పుంగ—ఆడికూ లెక్కడికిపోతది. మాసెందరమ్మ యెల్లాలంటూంది లే.

మా-వే—రేపెల్తానులే. అల్లా అనుకున్నాము.

పుంగ—రేపే.

మా-వే—ఔ.

పుంగ—ఎల్లదలుసుకున్నోళ్ళుంటగా నేంటి? ఎల్లండి.

(నిష్క్రమించును.)

మా-వే—అన్నియు ననుకూలముగానున్నవి. ఇంక జంద్రముఖిని బ్రియాణమొనర్చి యీప్రియాణములోననే నీమె గర్వభంజన మొనర్పవలయును. (తెరవైపుజూచి) మాలీ!

మాలి—(ప్రవేశించి) ఏమి?

మా-వే—రేపు పొద్దుటేలలెగిసి మనవూరికెల్లిపోదారని మాసెందిరితో సెప్పు. ఆళ్ళయ్య ఒప్పుకున్నాడనికూడ సెప్పు.

మాలి—చిత్తము.

(అని నిష్క్రమించును.)

తెఱవ్రాలును.

ద్వితీయ రంగము.

స్థలము: పుంగనూరునియింటిముంగలిభాగము.

[చంద్రికుఖి నిలువబడియుండఁగాఁ తెర లేచును.]

చంద్రి (తనలో) నేఁడు ప్రియాణనుని తెల్పిన నామనోహరుఁ డిం కను భోజనమునకే రాలే దెక్కడకుబోయెను జెప్పుమా? (అని యాలోచించుచుండెను.)

[అప్పుడు 1 వ మాయావేదపుడు ప్రవేశించును.]

మా-వే - ఏందే-నిలబడ్డావు. బేగి కూడ్దెట్టు.

చంద్రి - నాధా! మీకొఱకే చూచుచున్నాను. రండు. (అని లోనికి దీసికొనిబోవును.)

[2 వ మాయావేదపుడు ప్రవేశించును]

2. మా-వే -(తనలో)

శా. ఈమాయన్ గనిపెట్టనేంచి మదిలో । నెంతేని తబ్బిబ్బుతో
నేమాత్రంబును నెంచలేక మదినెం । తే జింతకున్నక్కి యో
స్వామీ! నీమహిమంబుయూహమతి నే । ఫక్కిన్ గనుంగొందు న
న్నోమన్ రావె దయానిధీయనుచు నో । హో వేడెదన్ దీనతన్.

(ప్రకాశముగా) సెందిరీ! లో నేంజేత్తున్నావే.

[తెరలో] ఎవరువారు?

2. మా-వే-ఎవనేంటి మొర్రిమొగవా? నేను. తలుపుతియ్యి. బేగిరా.

చంద్రి—(ప్రవేశించిచూచి నిర్ఘాంతపోయితనలో) ఏమిది? నాకన్ను లను నేను నమ్మవచ్చునా? నాప్రాణేశ్వరుఁ డాహారించుటకై వంటశాలలోని కిప్పుడే వెడలి యింతలోననే భోజనమైనఁ జేయక బయటికేల వెడలెను జెప్పుమా?

2. మా-వే - ఎందే. అల్లాగాలోసిత్తావు. నీవుగేంటి?

చంద్రి — ప్రాణేశ్వరా! మీరాహారము దీసికొనుటకై లోనికి వెడలితి రిగదా? మరల బయటకెప్పు డెందులకు వెడలితిరి.

2 మా-వే——నువ్వెవరినిసూసి నన్ననుకొన్నావో గాని నేనిప్పుడే గావచ్చింది.

చంద్రి—(తనలో) ఇప్పుడే ధైర్యమూనవలయును. (పైకి) పాదప్రక్షాళనమునకు జలముదెచ్చెద. (అని వెడలి జలకలశముతో బ్రవేశించి తనలో) ఈతఁడు నిశ్చయముగా నాపతియే. నా జనకునిచే బరిభవింపబడిరి గావున నన్ను బరిభవింపనెంచి యుండెను. మహాపతివ్రతనగు నేనీ స్వల్పాశయమునే గని పెట్టలేకుందునా? నేనును నేమియు నెఱుంగ నట్లే నటించెదను. ప్రాణేశ్వరా!

ఆ. వె. భర్తవోట నిన్ను । బరిహాసమాడితి
దానికిట్టులాడఁ । దగునెమీకు
పరునిజూచినంత । పతియని యెంచఁగా
మతియు సుతియులేని । మగువనోకొ.

2. మా-వే——నేనూ చరచమాడాననుకో. మానెద్దాక లేత్తోంది కూడెయ్యే.

చంద్రి——లోనికిరండు. (అని తీసికొనిపోవును.)

[3 వ మాయావేదప్రుఁడు ప్రవేశించి]

3 మా-వే —(తలుపులుతట్టుచు) తలుపు తలుపు.

[తెరలో]

ఎవరువారు? ఇప్పుడు తీయుటకు వీలులేదు.

3. మా-వే——సచ్చినేనొత్తే యేరంటావెందే. పుట్టింటికెళ్ళి నన్నేమరిసిపోనావంటే నీ సిగదరగ, రావే. తలుపుదియ్యే. ఆయా చంగావుంది.

చంద్రి—(ఈపలకువచ్చి చూచి నిర్ఘాంతపడి) ఏమిది?

3 మా-వే—ఏంటే. (అని సమీపించి భుజముపైఁ జేయివైచును.)

చంద్రి—(తనలో) రూపయావనములందుగాని- వేషభాషలయందు గాని యించుకేనియు భేదములేక నామనోహరునివలెనే గన్పట్టెడిని. అట్లయినలో ననున్నవారి మాటయేమి?

[తెరలో]

సెందిరీ! కూస్టెట్టి పెత్తినాలకెల్లాయుంటే!

3 మా-వే—లో నెవ్వరో పిలుత్తుండారు?

[తెరలో] ఓ లెందే రావు?

చంద్రి—ప్రాణేశ్వరా! లోన మీ మామగారు భుజించుచున్నారు. ఇప్పుడే వచ్చెద నిందుండుఁడు. (అని రెండడుగులు వైచి తనలో) ఓపరమేశ్వరా! ఇదియేమిపాపము!

మ. పతిగాఁడంచు నెటాడఁజాలుదును నీ । పాపిష్ఠినక్త్రింబుతో
పతియేయానను కొండమన్న, గదిలో । వాఁడెవ్వఁడైయుండు? సం
గతి సందర్భమదేమొ నాకు తెలియం। గారాదె? యెవ్వాఁడిక్కనా
మతినూహించి గ్రహింతు నాపతిని। యీమాయన్గనఁజాలుదున్.

కానిమ్మిది యేదియో యద్భుతంబుగానున్నది. లోనికరిగి చూచి వచ్చెదఁగాక. (అని నిష్క్రమించును.)

3. మా-వే—ఇప్పుడిప్పుడీమెకు బరమేశ్వరుఁ డగుపించుచున్నాఁడు. ఆహా! ఈ ప్రపంచమెంత మాహాత్మ్యంబుతో నిండియున్నది.

తే. గీ. తమకుగల్గెడి సర్వసౌ । ఖ్యములు తమదు
ప్రజ్ఞచేగల్గెనని గర్వ । పడుదు రెలమి
కష్టమొదవంగ దైవమో । గంబటంచుఁ
కనుగొనంగ ప్రస్తుతమిది । కాలమహిమ.

(చూచి) అదిగో! చంద్రముఖి వచ్చుచున్నది. (పైకి) ఎందే. నన్నీడ కూలేసి నువ్వెల్లిపోనావు.

చంద్ర—(ప్రవేశించి) ప్రస్తుతమాతని నొకచో దాటవచ్చితినిగదా? ఈతనిలో నాథ స్వరూపమున నున్న వారిలోన ముప్పురున్నట్లు గదా? కాని మ్మేమిజరుగునో జూచెదగాక. (పైకి) ప్రాణేశ్వ రా! లోనికి రండు.

3 మా-వే—అప్పుడనగా వొచ్చినో ణ్ణిప్పటికీలందాలో నకు రమ్మన డానికి. మఱీపద. (ఇరువురు నిష్క్రమింతురు.)

[4 వ మాయావేదపుడు ప్రవేశించును]

4. మా-వే—(తలుపులుదట్టుచు) ఎందేవ్వూసాడవు. పుట్టకొక్కునా గ పుట్టింటికిసేరి మొగుణ్ణి మరిసిపోయినావంటే మొద్దా!

[తెరలో] ఎవరది?

4 మా-వే—పెళ్లొన్ని పుట్టింటికిపంపినయెట్టియేదన్నని. పలక వెందే పాడుముండా!

చంద్ర—(ప్రవేశించి తనలో) ఓయిశంకరా! కానిరోజులు సంభవిం చినవి. ఇంక నాసతీత్వము జల్లారినట్లె. ఇప్పటికింటిలో ముప్వ రొకరికి తెలియకుండ నొకరుండిరి. వీధిలో నాల్గవవాడు సిద్ధ మయ్యెను. ఈవార్త విన్నచో లోకులు నన్నాడిపోయరా? ప్రజలాడిపోయు టటుంచినను నీ నల్వురిలో నను నాపతిని నే గన్పెట్టుటెట్లు?

8 వ అనుబంధము.

తే. గీ. పరులదూషించియున్నట్టి । పాపఫలము
ఊరక నకూ్రురునిందించి । యున్న ఫలము
ఆముకుందుని చెడదిట్టి । నట్టిఫలము
కట్టికుడుపుచునుండె ని । క్కరణి నకట.

అదిగో మఱల పొరబాటుపడుచున్నాను. పాపులను నిందించుట పాతకముగాదు. ముకుందుఁడు దేవదేవుఁడుగాఁడు. కృష్ణుఁడే దేవదేవుఁడైనచో దన్ను నిందించిన నన్నింతకాల మిట్లుండనిచ్చునా? (ఆలోచించి) ఆఁ! నానాథుఁడొకనాఁడొక కలవచ్చినదనియు, నందొకజడదారి గాన్పించి నీయభీష్టమెట్లున్న నట్లగుచుండునని వరంబొసంగెననియు జెప్పియున్నాఁడుగదా? నామనోవృత్తి యెట్టున్నదో గనుంగొనుటకై నాపతియే యిట్టిమాఱువేషంబుల నన్నలయించుచున్నాఁడు. అమ్మయ్యా! నేను మహాపతివ్రతను గావున నీరహస్య మిప్పటికైనఁ గనిపెట్టగల్గితిని గాని లేనిచో నభాసుగావలసినదేగదా? ఈతని కపటనాటకమునకన్నగుణ్యముగా నేనునుఁ గపటతాళమువైచెదను. ఆతడనంతరంబేమిజరుగునో చూచెదఁగాక.

4 మా-వే—ఓలెందే. దెయ్యంపెట్టేదానిగిల్లా సూత్తావేమే. ఒండుకొనితినలేక కూటికిమొగమాచి నేనొత్తే-కూకోమనడం-దాగమియ్యడం-కూడెట్టడం-కుచలప్రిచ్చలడగడం పోయిందీ. మిఱుతు మిడుతూ గుడ్లెట్టుకు సూత్తున్నావా? పుట్టింటికొళ్ళాసికాబుద్ధి మారిందేంటి?

చంద్ర—జీవితేశ్వరా? ఎంతమాటంటిరి. నేనట్లు మిడుతు మిడుతు చూచుటకు కారణమేమంటిరా?

తే. గీ. వంటజేసుక తినుటకు । బద్ధకించి
యున్నచో దిని లేకున్న । నూరకుండి
వాడివత్తియైయున్న మీ । వరుసఁగాంచ
నోడలు కంపించి మాటరా । కుండె నాథ.

4 మా-వే—'దయగలమొగుఁడు తలుపు దగ్గిఱేసి సురికొట్టాడంట' యిల్లాంటిదే. సచ్చినేనొత్తే నువ్వొగుత్తున్నావా?

చంద్రి—నాథా! లోనికిరండు. (అని తీసికొనిపోవును)

[5 వ మాయావేదవ్రుడు బ్రవేశించును.]

5 వ మా-వే—తనదోషము దాగ్రహించియు నాతలోననే మఱల వెనుకటిపుంతలోబడి గర్వించుచున్నది. కానిమ్ము. దీనికిబూర్తిగా శృంగభంగ మొనర్చినగాని బుద్ధిరాదు. (ఆయాస మభినయించుచు) సుందరీ! ఎందున్నావే ?

చంద్రి—(ప్రవేశించి చూచి) ఎంతమాత్రి మనుమానములేదు. నా నాథుండే యిన్ని వేషములు వేయుచున్నాడు. ఈతని యభిమతమేమియో తెలియుదనుక నేనేమియు నెఱుంగనట్లే నటియించెద. ఆపై చరిత్రమేమియో గనుంగొనెద. (పైకి) నాథా! లోనికి దయచేయుండు.

5 మా-వే—ఓసి నీయెట్టిగూల. పుట్టింటికాడ పప్పు బువ్వ తింటూ కూసుండావెందే. యింటికాడెల్లాగుందో - సంసారమేమైందో చూసుకోనక్కఱలేదంటే దెష్టముండా. నీకొక్కమారు పాయశ్చిత్తంసెయ్యాల. అప్పుడుగాని నీకు బుద్ధిరాదు. నువ్వెంతో మంసిదానవనుకున్నాను. ఈడవోర్నో మరిగి నామాటే మరిసి పొయ్యావు. పెద్దోళ్లు సెప్పిందూరికేపోద్దా ?

కం. ఎంతోటిబలమదున్నను
కాంతను తన పుట్టినింటి । కాడనెయుంపక
కాంతాపడుసుకు బ్రతుకని
సంతసమున మగడెబంప । జాలినయట్లా.

చంద్రి— హర హర! ఎంతమాటంటిరి? తొలుతనుండియు జూచుచు నాగుణమింకను గనిపెట్టరేలిరిగదా? మీకిట్టియనుమానమేల? మీచిత్తమువచ్చిన పరీక్షచేయుండు. నాసతీత్వము నిల్చియు

న్నటుల మీకు దృష్టాంతము జూపి యశోవంతురాలను కీర్తి గడించెదను.

5 మా-వే— సీతామ్మవారి లాగగ్గిలో బడతా నంటా వేమో ? నా కెందుకా సిక్కు. నీకెందుకీబాధ. నాకాకలేస్తోంది. కూడెట్టు

చంద్రి—రండు. రండు. (అని తీసుకొనిపోవును.)

[6 వ మాయావేదస్త్రీ ప్రవేశించును.]

6 మా-వే—(తనలో) ఔరా! కంఠ్లమెదుట గనంబడుదానినే నమ్మక తానను కొన్నదే సత్యమని యు-ధర్మమనుచు దలంచి విట్టివీ గువా రింక నెందఱుండిరో గదా ? కానిమ్ము. దీనిగర్వమెం త ? ఇది యెంత ? (అనితలుపుదట్టుచు) సెందిరీ! సెందిరీ!! కా ళ్లుడిపోతున్నాయి. రాగానే తలుపుతియ్యి.

చంద్రి—(ప్రవేశించి తనలో) హర! హర! నాకెంతదుర్గతి ప్రాప్తిం చినది. నాకిట్టి విషమపరీక్ష వచ్చుటకు నేజేసిన పాపమేమి ? పరధనకనకవస్తువాహనంబుల కాసింపలేదే. పాపాత్ములం గల నైనం బరికింపలేదే. పతిపూజ నేమరలేదే! నాయట్టిమహాపతి వ్రత లేదనిపించుకొంటిని గాని సామాన్యకాంతను గానే. నా యట్టిసుగుణఖని కిట్టివిషమపరీక్ష వచ్చుట కేమికారణము ?

6 మా-వే - నీసిగదరగ- ఏంటల్లాగాలోస్తున్నావు. నెల్లాళ్లయినదిగ దా నీవు నీపుట్టింటికొచ్చి, యింతవఱకొచ్చినావు గావెందే. ఈడ నేంజేస్తున్నావే దరిద్రపుమూతరా !

చంద్రి—(తనలో) ఇంకిప్పు డేమన్నను లాభములేదు. దొంగను దొం గయేనిగ్రహింపవలయును. (పైకి) నాథా ! వెంట మొగవా రులేకుండ నే బ్రయాణము జేయఁగలనా ? మీరు వచ్చెదరే మోయని యెదురు తెన్నులు జూచుచుంటిని. మీరెప్పు డువచ్చిన నప్పుడే నేసిద్ధముగా నున్నాను.

6 మా-వే—మనిషినిచూచి మనిషిమాట్లాడతావు మాయముండా! నీపుట్టిల్లు నీకు బాగుంటే సేన. అత్తిల్లణగారిపోయినావ రే.

చంద్రి—ప్రాణేశ్వరా! అంతయో ఇంతయో చంద్రిముఖి మహాపతివ్రిత యని యనిపించుకొనుచున్నాను. గౌరవప్రిపత్తులతో బ్రిదుకుచున్నాను. నాసంగతి నెఱింగియు నన్నిట్లనుట భావ్యమా ?

9 వ అనుబంధము.

పిఱికివాఁడగు గోపాలునితోడను, నాబోటి యాఁడుదియే యగు మాలినితోడను బ్రియాణమొనర్చుట కిష్టపడక నే నాగితిని గాని నాయం దేదోషమును లేదు. క్షమించి లోనికిరండు.

6 మా-వే—స రే. క్షమించడానికేం లే. పద. (చెట్టాపట్టాలు వైచుకొని నిష్క్రమింతురు.)

[7 వ మాయావేదప్రుడు ప్రివేశించుచున్నాఁడు]

7 మా-వే—(తనలో) ఒకయాపదనుడి తప్పించుకొనఁదలంచి యింకొక క్రొత్తయాపద నెత్తిబడ వైచకొను మూర్ఖునిచందంబున నీమెనడవడియందేతమాత్రమును లోపము లేకున్నను తన మాయామనోహరున కపనమ్మిక గలుగకుండుటకై యసత్యంబులుగూడ నాఁడుచున్నది. ఇంక నీమెకు బ్రాయశ్చిత్త మొనర్చుట కెంతకానలయును. (అనితలుపుదట్టుచు) లోని వారెవరో తలుపు తెరండి (అనిపిల్చును)

[తెరలో] ఎవరువారు ?

7 మా-వే—ఆమాట్లాడినది చంద్రిముఖియే సందేహము లేదు (పైకి) ఓలే! నీకేంరోగమే. సచ్చుముండా! ఈడబడి సత్తుండాను. రావే తలుపుతీయ్యే. గొంతుకెండిపోయి సత్తుండాను,

చంద్రి—(ప్రవేశించి చూచి తనలో) ఈవరుస బాగున్నది. ఇట్లెన్ని మారులు నన్ను నాపతి పరీక్షింపదలంచెనో గదా? ఇప్పటి కాఱు వర నాఱుస్థలంబుల యందొకరి నొకరెఱుగుట కవకాశము లేకుండ దాచియుంచితిని. ఇంకను నిట్లెంతమందిని దాపవలయునో యేమో యెఱుంగ రాకుండ నున్నది. (సంశయముతో)

ఉ. నన్నిటు మోసపుచ్చుటకు । నాథుని భావ మదెట్టిదానో? యీ మన్నటువంటి సత్య మెది । యో? గన నూహ కతీతమై, మహా పన్నతమూలమై బహుళ । పాపచయంబున కాస్పదంబునై యున్నది గాని నన్నిటు సు । ఖోన్నతిఁ బ్రోవ మనసీయ దెమ్మెయిన్.

కానిమ్ము. జోటుందలదూర్చి యొకటిపోటులకు వెరువనేల? నా యదృష్టమెట్లున్న నట్లగును. (పైకి) మనోహరా! లోనికి దయసేయుము.

7. మా నె - ఓ చెట్టా!

క. పడియుంటివి పుట్టింటని
వడివడి విచ్చేసినట్టి । పతి నెంతో ప్రే
ముడి నాదరమును జేయక
మిడుతు మిడుతు జూచి యిట్లు । మిడుకుదు వేమే?

క. నెల్లాళ్ళయి పుట్టింటికి)
నల్లంగవచ్చేసి యిసట । నస్తివి నీవు
ట్టిల్లను బుగ్గవ య
త్తిల్లును మగడును నైతైన । చెట్టాసరియా?

పతివ్రతనని పలుకాడే దానవుగందా? ఇదేనా నీపతివ్రతతనము? పతి లేడనుకొనే పుట్టింటికాడ సతికలబడ్డావా? మొగుడి లెక్కేంటనుకున్నావా?

చంద్ర—నాథా! మీరిట్లాడిన నెట్లుచత్తును. నేను నాపుట్టింటికి బయలుదేఱి గడపదిగుచుండగ నక్రూరుఁడెదురు వచ్చినప్పుడే నేదియో యొక ప్రమాదము వచ్చునని యనుకొని భయపడుచునే యున్నాను. నేనెట్లు భయపడుచుంటినో యట్లేయైనది. దుశ్శకునఫలంబూరక పోవునా? నాఁటి కాగిపోవుదమను కొన్నను- నాఁడుతప్పిన మఱల మాసత్రియమువఱకు ప్రయాణోచితదినము లేకుండుటచే భగవంతునిపై భారమునైచి వచ్చితిని. వచ్చిన దుష్ఫల మనుభవించుచున్నాను. నాథా! క్షమించి లోనికి దయసేయుము.

7 మా-వే—తప్పుసెయ్యాడం ఆనకేడ్డం ఆఁడోళ్ల కున్నదే పద. (నిష్క్రమింతురు.)

[8 వ మాయావేదవ్యుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

8 మా-వే—ఎవరు లోన?

మాలి—(ప్రవేశించి చూచి తనలో)

చ. ఇది విపరీతమైన నితి। వృత్తము యాదలి యద్భుతంబు నెమ్మదిగ గ్రహింపఁగాఁగలుగు। మార్గము గన్పడునంచు నెంచఁగా దుదకునిగూఢమై, మిగుల। దూరమునై; దరియంచు లేనిదై కదలిక లేనిదైనటుల। గన్పడుచుండె నిదేమిచిత్రమో?

ఇప్పటికే మహాపతివ్రత తనపతిరూపమునను్న వారి నేడుగుర నేడుచోటుల దాచి యీ మాయనుండి తరించి బైటఁబడి లోకనింద లేకుండఁ జేసుకొను టెట్లాయని యాలోచించుచుండ నింకొకఁడు సిద్ధమయ్యెను. ఈమెకీదుర్గతి తటస్థించుటకు మూఁడుమార్గములు గాన్పించుచున్నవి. ఒకటి రాధాకృష్ణులను నిందించుట రెండు భక్తదూషణము. మూఁడు గర్వాంధత. ఇందలి ప్రతిఫలము బూర్ణముగా నీమె బడయవలయు

నని యే పరమేశ్వరసంకల్పము. ఇది తన నాథుని మహాత్మ్య మనుకొనుచున్నది గాని పరమేశ్వరుఁడే తన గర్వభంజన మొనరించుట కిట్టిపన్నుఁగడ బన్నెనని గ్రహింపఁజాలకున్నది. (శిరఃకంపన మాచరించుచు) దీని పర్యవసాన మెట్లుండునను దుద కంటజూడవలయునేగాని యూహింప నాతరము గాదు.

8 మా-వే — మాలినీ! నూసెంది రేం జేత్తుండాదే?

మాలి — ఇంతవఱకు లోన మీతోడనేగదా మాట్లాడుచున్నది.

8 మా-వే — ఇదెందే. నే నూరినుం చిప్పుడొత్తుండానుగిందా? నాతో వూసాడుతూందంట్రా వేం.

మాలి — భక్తత్రాణపరాయణా! ఆదినారాయణ!! నీమహామహిమ గనిపెట్ట నెవ్వారితరము!

8 మా-వే — నాతో మాట్టాడుతోందన్నావుగిందా? అల్లా మాట్లాడుతోంటె నువ్వుసూశావా?

మాలి — స్వామీ! నేనేమియు దెలియనిమూఢురాలను. క్షమింపుఁడు. అదిగో! ఆసాధ్వీమణియే యిటువచ్చుచున్నదానె నే యడుగుఁడు. (నమస్కరించి వెడలును.)

8 మా-వే — (తనలో) ఈమె యింగున్న రహస్య మించుక గ్రహించినది.

చంద్రి — (ప్రవేశించి) నాథా! ఇట్లు నిలువంబడిపోయితి రేమి? లోనికిదయసేయుఁడు.

8 మా-వే — నువ్వోరితోఁటె మాటాడుతూంట?

చంద్రి — నే నెవరితోడను మాట్లాడుటలేదే?

8 మా-వే — అబద్ధమాడుతున్నావా? లోనకి నడు నీచంగతి కనుక్కుంటాను.

చంద్రి — అది హర్షింప వలసినమాట. దయచేయుఁడు.

(ఇద్దరు నిష్క్రమింతురు.)

[అప్పుడు కృష్ణుఁడు మాయావేదవునిరూపమున బ్రవేశించును.]

మా-వే—(తనలో) నాయాజ్ఞానుసారముగా రాధయు, నకూ్రరుండును విచ్చేసియున్నారు. నారదుఁడు సమయమున కరుదెంచును. మాలినియు నిచ్చటనే యున్నది. ఈమె గర్వమడంచుటకుఁ దగిన యవకాశముగూడ మిక్కిలి సమీపించినది. రేపల్లె నుండి వేదవ్రుఁడుగూడ వచ్చుచున్నాఁడు. ఇప్పటికి లోనఁ బ్రవేశించిన మాయావేదవు లెనముండు్రవు దన ప్రాణేశ్వరుని ఛాయాప్రతిమ లనుకొ"ని విర్రవీగుచున్నదిగాని సత్యం బెఱుంగఁజాలకుండ నున్నయది. తెల్లవారినచో నిందున్న రహస్యమెల్ల వెల్లడియగును. అప్పుడీ చంద్రముఖి తనతప్పు దాగ్రహించుకొని- నాఁటినుండియు భక్తాగ్రగణ్యురాలయి, పతితపావనియై మహాపతివ్రతయై సాటిలేని యశోలక్ష్మి నార్జించుకొని సుఖంబుండును. అదిగో! చంద్రముఖి విచ్చేయుచున్నది. ఏమియుఁ దెలియనట్లే నటించెదఁగాక.

చంద్ర— (తనలో) ఈతఁడు నా నిజమైననాథుఁడు. ఇంతవఱ కరుదెంచినవారెల్ల నానాథుని ప్రతిబింబములు. నానాథుఁడు నన్నా విషయమై ప్రశ్నించువఱకు నేనేమియు నెఱుంగనట్లే నటించెదను. (పైకి) ప్రాణేశ్వరా! ఇంతవఱ కెక్కడ కరిగితిరి? నన్నొంటిఁజేసి వెడలుట భావ్యమా?

మా-వే—ఇంతసేపు నీవీడనే యున్నావంటే.

చంద్ర— ఉండక లోనికరుగుట దోషము గాదా?

మా-వే— నీవు లోని కెల్లనేలేదా?

చంద్ర—లేదు.

మా-వే— చరి. చరి. బాగుంది. నదలోనికెల్దారి. (అని నడచుచు నేను వెళ్ళగా నీవెనుక లో నడచి రాధను గలిసికొందుఁగాక (అని నిష్క్రమింతురు.)

తెరవ్రాలును.

శ్రీ

రాధాకృష్ణలీల

అను

చంద్రముఖీగర్వభంగము.

పంచమాంకము.

— స్థలము:— పురగవుని యింటిముంగలభాగము —

[చంద్రముఖి నిలువబడియుండఁగాఁ దెరలేచును.]

చంద్ర—(తనలో) ఈ యుదయమునఁ బ్రయాణమునకు సిద్ధముగా నుండవలసినదని యాజ్ఞాపించిన ప్రాణనాథుఁ డింతవఱకు కొందరి గనో యేమో యేమియు దెలియదయ్యెను. నిన్నటిరేయి నన్నుఁ బరీక్షించుటకై నాభర్త పన్నినపన్నాగ మత్యద్భుతమై యున్నది. ఆ యెనమండుగుర నెనిమిది స్థలంబులందును దాఁచితిని. నాచే దాఁచఁబడినవారు దాచబడినట్లే యుండిరిగాని యొక్కరుఁడును నంతర్థానముఁ గాలేదు. ఇంకను నానాథుని పరీక్ష ముగియలేనట్లున్నది. రహస్యమేమియో నాకవగతమైపోయినది. ఇంక నేనాతని మాయావాగురులం జిక్కుకొందునా?

1 **మా-వే**—(ప్రవేశించి) సెందిరీ! యెల్తానని నీవందరితోటీ సెప్పి సిద్ధంగా నున్నావంటే.

చంద్ర—నాథా! సిద్ధముగానే యున్నాను.

[అప్పుడు కొంచెముదూరమున రాధాకృష్ణులును, అక్రూర నారదులును ప్రవేశించుచున్నారు.]

కృష్ణు—అదిగో! చంద్రముఖీగర్వభంగంబగు ముహూర్తము దాపై యున్నది.

అక్రూ—స్వామీ! నీమహామహిమ నెఱుంగుటకు మేమెంతవారము.

* శా. కృష్ణా! నీవొనరించుకార్యములు వర్ణింపగా సమర్థుండె వ
రిష్ఠుండైన విధాత మూడుగుణముల్ దీపించులోపించు రో
చిష్ణుత్వంబుననుండు నీవలన నిస్సీమంబు నీరూపు సీ
విష్ణుఁ జిష్ణు, సహిష్ణు, నీశు నమితుఁ విశ్వేశ్వరుఁ మ్రొక్కెదన్.

చంద్ర—(రాధాకృష్ణాదులనుజూచి తనలో) నాఁడక్రూరుండాడు మాటచే నీదుర్గతి వచ్చినదని గుందుచుండ నేఁడు మఱల వీరెల్ల రెదురైరేమిపాపము. ఇందువలన నాకింకను నెట్టిదుర్గతి సంభవించునోగదా?

1 **మా-వే**—నిలబడిపోనావేమే. నడు. నడు.

చంద్ర—శకునము మంచిదిగాదని చూచుచున్నాను.

1 **మా-వే**—శకునమూ లే దేమీలేదు. దిగు. గుమ్మను దిగు.

2 **మా-వే**—(ప్రవేశించి) సెందిరీ! (అని పిలచి 1 మా-వేదవుని చూచి) సెందిరీ! అచ్చంగా నాకుమల్లేయున్న వీడోడే?

1. **మా-వే** - నువ్వోడివోరే- దానితో వుసాట్టానికి.

2 **మా-వే**—పోపోరాబైతా! గుండెలు కుళ్ళబొడగలను.

1 **మా-వే**—తెగనీలకొరే, సెప్పుదెబ్బలు తినగలవు,

3 మా-వే—(ప్రవేశించి) ఓ రెండిరయ్యా! మీరు గుద్దులాడుతారు. ఇది నాపెళ్లాం. దీన్నిడిసి దూరంగాపొండి. (చంద్రముఖితో) రాయే పెళ్లామా! లేపల్లెపోదారి.

10. అనుబంధము.

ఎందే సూత్తావు. రా. రా. (అని చేయిఁబట్టిలాగును.)

చంద్రి—(నిర్ఘాంతపోవును.)

1 మా-వే—ఓ రిదేంటిరోరయ్యా! ఇల్లాగ ఉసాలేశావంటే చితిక మొకుత్తాను.

2 మా-వే—ఏంటేముండా మాటాడవు? ఈళ్ళేవళ్ళే. ఈళ్లందఱూ నీమొగుళ్ళేనంటే.

11 వ అనుబంధము.

[అప్పుడు 4, 5, 6, 7, 8 మాయావేదవులు ప్రవేశించు చున్నారు.]

4 మా-వే—సొందిరీ! ఏంజేత్తున్నావే?

5 మా-వే—నా పెళ్లాన్ని పిలుత్తా వెందోరయ్యా!

6 మా-వే — నీ పెళ్లామేంటిరోరయ్యా! సిన్ను తన్తాసల్లాగన్నావంటే. జాగరత.

7 మా-వే —(చంద్రముఖిఁ గాంచి క్రోధముతో) ఏయు ముచ్చు ముండా!

12 వ అనుబంధము.

8 మా-వే —ఓరబ్బ! ఇదేంటి రిగోటన, సెందిరీ! పుత్తిముజేసినోణ్ణి నేను. ఈళ్ళంతా దెయ్యాలుగావోసు. నేనే నీ కసలైన మొగుణ్ణి. అవునో కాదో నీకానమాలు సెప్పుతానిను. (రహస్యముగా) నీ తొడలో పుట్టుమచ్చ వుంది. (పైకి) ఏమంటావు. ఈళ్ళనొదుల్సుకు పోదారిరా! (అని రెక్కబట్టి లాగును.)

2 మా-వే ఓరెందిరయ్యా దాన్ని లాగుతావు. నువ్వేగాని నేనెఱగ నేంట పుట్టుమచ్చ. నేను నిద్దట్లో పలవరిత్తె నువ్వినిలా చేత్తున్నావా? డొక్క సిరగ మొకుత్తాను సూడు.

5 మా-వే ఓ రాడాలితస్సాగొయ్యా! మీాయేసాలు బాగున్నాయరా! అసలోన్ణే నేనిల్లా గతమారిపోవాలసిందే గామోసు. మీారంతా దీన్నను బగిత్తారు కామోసు. సడసంగానే వుంది. ఇంకేం. (చంద్రముఖితో) ఏవేం. ఈళ్లంతా నిన్ను పెళ్లామంటూంటే వూరుకుంటా వేం. ఈళ్లంతా నీమొగు లేనాయేంటి? పుట్టింటికి రాగానే నీబుద్దిల్లా మారిందేమే యెదవా? ఈళ్లు నీమొగులుగాకపోతే తొడలో పుట్టుమచ్చున్న ట్టీళ్లకెల్లా తెలిసిందే దెట్టా! యీా నెల్లాళ్ళల్లోనూ యింతమంది మొగుళ్లని సంపాయించావే నంజా! నోరెత్తె కొత్తావా! తన్ననా! (అని కొట్టును.)

6 మా-వే— తన్నుకో తన్ను. ఎల్లాతన్తావో సూత్తాను. నాపెళ్లాన్ని తన్నడానికి నువ్వెవడవోరే. మానోరు జేత్తున్నావు?

8 మా-వే— సూసినావంటే యెదవ. యీాయెదవతో నేస్తం కట్టావు గావోసు. నీబలం సూసుకుని నన్నే తన్తానంటున్నాడు, ఇల్లాంటెదవవని తెల్సింది గాదే. నీసిగదరగ. (అని చంద్రముఖిని గొట్టును.)

రాధ— (వికావిక నవ్వును.)

చంద్ర— (విచారముతో దనలో) కట్టా! ఎట్టిదురవస్థ వచ్చినది. ఇది నా మనోహరుని మాయావిలాసంబని యనుకొనియుండ- నిట్టి విపరీత ముత్పన్నమైన దేమిపాపము? ఈ యెనమండుగు రెవ్వరైయుందురు? వీరిలో నాపతి యెవ్వరై యుండును? మహాపతివ్రతనగు నాకిట్టి దురవస్థ వచ్చుట కేమికారణము. శంకరా!

నాకిట్టి దురవస్థవచ్చుటకుఁ గలకారణ మెయ్యదియో నాకు దెలియకున్న మాన నిది తొలంగి నేను వొంటియట్లు సుఖం చుమార్గం బైనను నాకుఁ జూపింపుము. నేను పతివ్రతనని యెంతమిడిసి మిడిసిరాలిపడిపోయితినో యంతకుఁ తైనది. నిక్క మునకు నాగర్వమే నన్నిట్టి దుర్గతికి దెచ్చినది. ఇది నిశ్చయ ము. అట్టిగర్వమే కన్నుమిన్ను గానకుండఁ జేసినది. భర్తల నిందింపఁజేసినది. పూజ్యురాలయిన రాధ ననరాని మాటలని పించినది. ఏపాప మెఱుంగని యకూ్రరు ననరాని మాట లని దూషింపఁజేసినది. శ్రీమన్నారాయణావతారములలో నొకటి యగు శ్రీకృష్ణావతారము గాంచియు, గర్వాంధురాలనయి భగవన్నింద యొనర్చితిని. లేనిపోని బీరంబులాడితిని. అసత్యం బులాడితిని. ఏతత్పాపఫల మనుభవింపకుండఁ బోవునా? పరమేశ్వరుఁడు గర్వబోతుల నెన్నఁటికేని క్షమించునా? ఓ నందనందనా! అబలను. అనాథురాలను. మూఢురాలను. పతితురాలను. నన్నురక్షించి- నన్నను గ్రహింపుము. దేవా! నీవనుగ్రహించినచో దృణము మేరువగును. నీయనుగ్రహము లేనినాఁడు మేరువే దృణమగును. నిన్నుదెలియక దుర్భాష లాడితిని. నిభక్తుల దూఱితిని. దేవా! నాగర్వ మడంచితివి. ఇది నీమాయయేగాని మఱియొండుగాదు. మానవమాత్రుం డగు నామనోహరున కిట్టిసామర్థ్య మెట్లులవడును. దేవా! ఇంత కాలమునకుఁ గన్నులుదెఱచి నీమహామహిమయని దెలిసికొంటిని. హిరణ్యకశ్యపాదిరాక్షసులెల్ల రంత్యకాలంబుననే నీమహామహి మఁ గనిపెట్టి నీచే ముక్తినిఁ బడసిరి. దేవా! నేనంతకంటె కూ్రరదానవిని. పాపురాలను. అంత్యకాలంబునందైన నిమహా మహిమ గనిపెట్టఁదగు సామర్థ్యము లేనిదానను. నన్నురక్షిం

చి- నాగర్వమడంచి- నాపతితో నన్నుఁజేర్చి- నన్నుఁ గాపాడుము. దేవదేవా! నన్ను రక్షింపుము.

సీ. అత్యంతబలశాలి । ననివిష్ణువీగెడి
బలుని గర్వము దుంచి । వరలినావు;
తాలక్ష్మి ననియెప్డు । తగఁబొంగు సత్యభా
మాగర్వమును దుంచి । మనిచినావు;
మునినన్న గర్వంబు । గొనిశక్తునేచిన
దూర్వాసుగర్వంబు । దుంచినావు
భుజబలవిస్ఫూర్తి । బొంగిపోయెడి గరు
త్మంతు గర్వమడచి । మనిచినావు
అల్లితగనితప్పని గర్వ । మందియున్న
నాదుగర్వంబు హరియించి । నాపుసామి!
నేఁటితో బుద్ధివచ్చె మ । న్నింపుమయ్య
రాధికాస్వాంతలోల! ప । రాకిదేల?

3 మా-వే—మాటాడవెందే. మాలో నీమొగు డెవ్వఁడో సేప్పే.

7 మా-వే—దిక్కులు సూత్తా వెందే. రాయే నాయెంట.

4 మా-వే—(అందఱితోడను) ఓరయ్యాలారోయి యినండి. మనమంతా కొట్లాడుకోడ మేమీ లాబంలేదు. యీామొఁవముండ మొండికెత్తింది. ఈచంగతి నలుగురిలో బెడితేనేగాని దీనికి బుద్ధిరాదు. ఆళ్ళెల్లా తీరుపుసెపితే అల్లా మనమంతా యినుకుందారి. పఁతంతారు.

2 మా-వే—ఈడిసుద్ది బాగుందిరా?

5 మా-వే—సాలా బాగుంది.

1 మా-వే—ఓరేంటిరయ్యా యీాగోడవ. నాపెళ్లా మేడితోటో లేసిపోయిందని యెల్లాగోరయ్యా సెప్పుకోవటం. మొగుఁడు పెళ్లాల

పోరు పైవోళ్ళు తీర్సకమేంటోయి యెదవగోల. బుట్ట సిత్తగ మొడితే దానిమొగు డెవఁడో- అదే సెప్తుతుంది.

4 మా-వే.—దానిమొగుఁ డెవఁడో- అది సెప్పుదంటావు. నువ్వుగా వేంటిరా దాని మొగుడివి?

1 మా-వే.—నేను దానిమొగుణ్ణేగాని- నువ్వుగావని నువ్వే సెప్పు కోటున్నాను.

7 మా-వే.—(ముందునకుఁజూచి) ఓరయ్యా! అడుగోరా పేపల్లెవాడ కిట్టప్ప. ఆడికూడా యీకేరో యిద్దలున్నారురా? రాదమ్మ కూడానే వుందిరా! ఆళ్లనీడకు పిలిసి మన యవ్వారమంతా సెప్పి యీసేరు విసారించి నాయం దయసేయమని యడుగు దారి రండిరా!

5 మా-వే.—మామంచోణ్ణి నెలకాసరా? ఆడుగానీ మనతగాయదా యున్నాడంటే మనకళ్లల్లో దుమ్మోసి గీన్నాడే తీసికెళ్లి పోతాడు. ఆనక మనమంతా కూకోని యేడవాలసిందేగాని యేమీ నాబంనేదు. నే సెప్పేదేంటే మనలోమనమే యెల్లాగో సక్కఁపడి కొన్నాళ్లొకళ్లము- కొన్నాళ్లొకళ్లము దీన్నేలుకుం దారి. సొదిరీ! నీకీపద్ద తిట్టమేనా? ఇట్టమైతే సూసుకో. ఒకొక్కఁడిదగ్గఱ నెలాపదేనుదినా లుండవచ్చును. అల్లా గైతే ఒంతులు కుదురుతాయి. దెబ్బలాటలురావు. పేతంతావు. నాసుద్ది నీకు నస్సిందా? నస్సితే సెప్పు. ఈళ్లని నే నెల్లాగో యొప్పించెదను.

8 మా-వే.—ఇల్లాంటి యెదవమాటంటే గుండెలు కుళ్ల మొడుత్తాను. యెల్లాగో పైఓడిపెళ్లాన్ని లాగియ్యాలని మీరంతా సూత్తుం డారు గావోసు. మీయాటలు నాదగ్గఱ సాగవు. యేదన్నంటే యెట్టియెదవనుకున్నావు గావోసు. దూదేకినట్టు మిమ్మందటినీ

యేకేసి నాపిల్లాన్ని నే తీసిక్కెళ్లిపోతాను. మీారెవళ్లత్తారో రండి సూత్తాను.

2 మా-వే—మనలో మనం కొట్టుకుసావడమేం పనిరా యెదవపని. కుట్టణ్ణి వాళ్లని పిలిసి సెప్పుకుందారెహే. ఇంతమాత్రాన్ని దీన్నాండెగ కెయ్యగలడేంటి యెదవమాట.

3 మా-వే—నాకిట్టం లేదు.

5 మా-వే—నాకూాను.

6 మా-వే—పైవోళ్లతో సెప్పుకోడం దద్దమ్మపని. నాకిట్టంలేదు.

7 మా-వే—అంతకంటె నామర్దాపని లేదు.

4 మా-వే—మీారందఱెల్లాగంటే నేనల్లాగే.

1 మా-వే—ఒరేయి. ఈయెదవసెడిపోయిందిరా? దీనితో సంసారం సెయ్యడంకంటే నామర్దాపని యింకలేదురా? కనక నేసెప్పేదేటంటే యిల్లాంటియెదవపని సెయకుండా ఆడోల్లకెల్ల బుద్దొచ్చేనాగ మనమచ్చు దీర దీనిని సావగొట్టి యిక్కడిడిసేసి పోదాం. మనకి పెళ్లామే దొరకదేంటి. తలకోదానిని పెళ్లాడి సుఖంగుందాం.

3 మా-వే—బాగుందిరా నీసెగ.

4 మా-వే—ఎయ్. ఎయ్. దొంగముండని కుల్లమొకిసెయ్.

5 మా-వే—కానియ్యండి బేగి కానియ్యండి.

6 మా-వే—సూత్తారేందిరా? పొడండిపోతు.

చంద్రి—(తనలో) అయ్యో! నాపాపపుబుద్ధి యెంతగడ్డి దిన్నది. గాగర్వము నన్నెంతవఱకు దెచ్చినది. నే నీమహాపాయము నుండి తరింపవలె నన్న నా శ్రీకృష్ణుని పాదసేవయే పరమౌషధము. (అని వడివడి శ్రీకృష్ణునిం జెంతకరుగుచు) కృష్ణా! కృష్ణా!

శా. పాతివ్రత్య మహాత్మ్య మున్నదనుచున్ । భావించి గర్వాంధనై
నీతిన్ బాసి వివేకహీననయి మన్నిం । పన్ దగున్ బెద్దలన్
నాతోఁ బోలరటంచు ప్రేలితిసి కృ । ష్ణా ! తత్ఫలం బిప్పుడీ
రీతిన్ బ్రాపయె నాదుతప్పులను సై । రింపఁ నిన్నుఁ వేఁడుదుఁ.

మ. అపరాధంబులు పెక్కుజేసితిని నే । నజ్ఞాననై యుంట, నా
యపరాధంబులు గుర్తెఱింగి తమపా । దాంభోజముల్ ముట్టినన్
గృపతోఁ బ్రోవుమటంచు వేడితిని శ్రీ । కృష్ణా! దయాసింధు నా
యపరాధంబులు సైచి నాదుపతి నా । కర్పింపుమీసద్దయన్.

మ. కడుగర్వాంధ మనస్కనై తమదు భ । క్తవ్రాతముఁ దిట్టి మీ
యడుగుల్ గొల్చెడిరాధ జారిణియటం । చామెన్ వెసన్ దూఱిమె
ప్పుడు మీమ్ముఁ జెడదిట్టి సూనృతము నే । బోనాడితిన్ నేడు నా
కుడిగెన్ గర్వము నిన్నెఱింగితినినో । హా! స్వామి! నన్బ్రోవవే.

సీ. చేపరూపముదాల్చి । పాపాత్ముసోమకుఁ
మ్రిందించి వేదముల్ । బ్రహ్మకొసఁగి
ఆజగన్మోహినీ । యవతారమునుదాల్చి
తగుసుధనెల్ల త్రి । దశులకొసఁగి
నారసింహుడవయి । క్రూరదానవుఁజంపి
ప్రహ్లాదునకు నీవ । భయము నొసఁగి
రామావతారివై । రావణుఁ బరిమార్చి
సర్వలోకములకు । సౌఖ్యమొసఁగి
పరశురాముండవై క్రూర । నరులజంపి
నేఁడు కృష్ణావతారివై । నిలచి యిచట
శిష్టులనుబ్రోచి దుష్టుల । శిక్షజేయ
బద్ధకంకణము గొనవె । పద్మనాభ.

(అని పదంబులపైవ్రాలి) దేవా! రక్షించుము రక్షించుము. నాబుద్ధి లేమిని క్షమించుము.

కృష్ణు — (చంద్రముఖిని లేవనెత్తి) చంద్రముఖీ! యిప్పుడు నీకువచ్చిన మహాపద యేమి ?

చంద్ర— దేవా! శ్రీమన్నారాయణా !

తే. గీ. అఱగో! యెనముండ్రు యెవ్వరో । యరుగుదెంచి
నీపతిని నేను, నీపతి । నేనటంచు
పైపయింబడి వాదాడి । పట్టి గొట్టి
చంపజూచుచునుండిరో । జలజనాభ.

స్వామీ !

మ. పతియెవ్వాఁడో యెఱుంగఁగా గలుగు నా । ప్రజ్ఞావిశేషంబుసం
తతగర్వంబునపాడొనర్చుకొని యీ । దైన్యస్థితిఁ జిక్కి దు
ర్గతిపాలైతిని నన్నుబ్రోచి మఱినా । కాంతుఁ వెసఁ జూపి నా
వెతజల్లార్పవె దేవదేవ! వరదా! నీ । క్షించి నఁ సద్దయఁ.

ఉ. నీమహిమంబునేనెఱుఁగ । నేరక దుర్మతి నింతకాలముఁ
దామసవృత్తిలో మెలఁగి । తత్ఫలమిప్పుడుబొందియుంటి స
న్నోముము భక్తవత్సల! స । మున్నతి నీదుకృపారసంబులో
నేమిటనీకు లోటొదవు । నీపదదాసినిబ్రోచు నంతలోన్.

కృష్ణు— చంద్రముఖీ! నీమనోహరుని నీవు గుర్తింపగలవా ?

చంద్ర — గుర్తింపఁగలను.

నార — దేవా ! శ్రీమన్నారాయణా! అగొల్లలెవ్వరినో నల్వురదగు మనుజుల దోడ్కొనివచ్చిరి.

కృష్ణు— కానిమ్ము. మనము వారిచెంత కరుగుదమురండు.

[ఒకరి నొకరు సమీపింతురు.]

౩. మా-వే - అయ్యా! మీరు పెద్దమనుజులు. ఇనండి. ఇదినాపెళ్లాం

దీన్నీళ్లలాగెయ్యాలని సూస్తున్నారు. దీనభిప్రాయమేంటో నాకు తెల్దు. మీరిచారించి నాపెళ్లాన్ని నాకిప్పించండి.

4. మా-వే — పెద్దమనుజులయెనుల బాంకను. నాపెళ్ళాన్ని నీపెళ్ళా మాంటాంవేం.

1. పె-మ — మేము విచారించెదము మీరూరకుండుడు. చంద్రముఖీ! వీరిలో నీభర్త యెవ్వండు ?

కృష్ణ — చంద్రముఖీ ! నీభర్తను గుర్తింపఁ గలనంటివి గదా ? గుర్తింపుము.

చంద్రి — నాభర్తకు గుడిపార్శ్వమున నొక పెద్ద పుట్టుమచ్చ గలదు.

2. పె-మ — (అందఱను జూచి) చంద్రముఖీ! అందఱకట్టిపుట్టుమచ్చ సరిగా నచ్చటనేయున్న దిప్పుడేమి చేయుదుము ?

3. పె-మ — శ్రీకృష్ణపరబ్రహ్మ మిట్లు సంశయింపగా మనము నీ యీ మోప తీనిగనిపెట్టుట! నాకేమియు బాగు లేదు. మనమందఱమా మహానుభావుని పదారవిందములపై వ్రాలి వేసుకొందము. ఇదియు నామహాత్ముని లీలయైయుండును.

రాధ — జారచోరుఁడగు శ్రీకృష్ణునివలన నేమగును? అంతయేనా చంద్రముఖీ !

చంద్రి — అమ్మా! చచ్చినపామును నేల గొట్టెదవు ?

కం. తెలియక పరుసములాడితి
తెలిసియు నేకగతుల నిటు । దీనతతో మీ
యడుగుందమ్ములపైఁబడి
లలనా ! మన్నింప బ్రతిమ । లాడుచునుంటిన్.

శా. అమ్మా! మిమ్మనరాని మాటలనియు । న్యాయంబుగాదిట్టి శ్రీ
ఘ్రమ్మె నాథునితోడఁ జెప్పి మాటి నీ । గర్వంబు ఖండింతు నా

చమ్మాడ్కి౯ వచియుంచి యీగతికి లో । నైబోఁతి రక్షింపుమం
చమ్మా ! యంజలి జేసి మొ్రొక్కెదను నా । కానందమున్౯ గూర్పవే.

రాధ—చంద్రముఖీ ! విచారింపకుము. నీతప్పు నీవు దెలిసికొంటివి. ఎవరిదోషము వారెఱుంగుట కష్టము. అట్లెఱింగి రక్షించుమని శ్రీకృష్ణుని చరణారవిందములపై వ్రాలితివిగావున నీవు రక్షింపఁబడియెదవు.

*చ. నగమనిజెట్లు పాపఁడని । నాగరికుల్ మరుఁడంచుఁ గాంత ల
భ్రగపతి విశ్వరూపుఁడని । ప్రాకృతుఁ డంచును గోపబాలురు
గ్రగతిఁ దనర్చు మృత్యువని కంసుఁడు యోగులు స్వామిగాఁగనం
దగిసురలుప్పెరంగమున । దాఁగ్రొను దేవుఁడునిన్ను బ్రోచుత౯.

అక్రూ—అమ్మా! చంద్రముఖి! నీవు పతివ్రతామణి వేయగుదువు. ఆ బలముజూచుకొని తక్కినబలంబుల నిరసించితివి. దానికిట్టిపాటు లభించె. భక్తాగ్రేసరుఁడగు ప్రహ్లాదుని ద్వేషించి యాతని ననేకగతులజంపఁ బ్రయత్నించుటచేత హిరణ్యాకశ్యపునకు మరణము సంప్రాప్తించినది. నీ కట్టిపాటురాకుండ శీఘ్రమే మేల్కొంటివి. ఇంక నీకు శుభంబగుఁగాక.

*ఉ. ఇవ్వలనవ్వల౯ వెదక । నేటికి నవ్యల మాటిమాటికిన్
దవ్వలనుండినైనఁ గరు । ణావరుణాలయ గోపమూర్తియై
నవ్వుచు డాయవచ్చి యద । న౯ శరణాగతవజ్రపంజరుం
డవ్వనజాతనేత్రుఁ డన । యంబు నయంబు నెలంగఁబ్రోవ౯.

నార—చంద్రముఖి! ఇటువినుము. నీ గర్వము నిన్నెంతవఱకుఁ దెచ్చినదో గనుము. నీ చెలికత్తియయగు మాలిని నీకింతగర్వము గూడదనియు, నద్దానివలన నీకు మిగుల ప్రమాదమువాటిల్లు ననియు నీకుపదేశించినది. కాని గర్వము నీతలకెక్కి తాండవించుచుండుటచే దానిహితవాక్యములు నీతలకెక్కలేదు. నీయం

దున్నకళంకగర్వము బోఁగొట్టకున్న నీకు ముక్తిలేదు. ఎచ్చట
నోబుట్టి నీయదృష్టవిశేషంబున రేపల్లెలోఁ బడితివి. అవతార
పురుషుండగు శ్రీకృష్ణునిఁ గన్నులారగాంచి, యాతని నామ
మనవరతంబును జపించి, ముక్తిబడయుటకు మాఱుఁగా నాతఁ
డొక మానవుఁడనుకొని యా శ్రీకృష్ణపరబ్రహ్మను నిందించి
తివి. ఈకృష్ణుఁడెవ్వనిగా దలంచితివి?

క. ధరఁబరబ్రహ్మమనఁగా
బరతత్త్వమనంగఁ బరమ । పదమనఁగను నీ
శ్వరుఁడనఁ గృష్ణుఁడన, జగ
ద్భరితుఁడు నారాయణుఁడు । దావెలుఁగొందున్.

అల్పజ్ఞానసమేతురాలవగుటచేతను, గర్వాంధురాలవగుటచేతను, నీవీ యంశమెఱుఁగక, నీ పూర్వజన్మవాసనా బలమింకను నిన్ను విడనాడకుండుటచే నిట్టిచేటు వాటిల్లినది. అట్టి నీదోషమున కీశిక్ష పరమేశ్వరుఁడు నీకు విధించినాఁడు. నీ యజ్ఞాన మిప్పుడు తొలఁగిపోయినది గాన, యాస్వామిపాదములపైఁ బడి రక్షింపుమని వేడుము. నిజమైన పశ్చాత్తాపముగలవారి నీ పరంధాముఁడు రక్షించితీరును. నీవట్లు ప్రార్థించిన నీ యీ కష్టమెల్లతొలఁగి నీ నిజమనోహరుండు నీకుఁ గాన్పింపనచ్చును. త్వరపడి యాస్వామి నాశ్రయింపుము.

3 పె.మ—అమ్మా! చంద్రముఖీ! ఈ నారదమౌనివాక్యములు సమాదరణీయములు. అట్లొనరించి ముక్తిబడయుము.

4 పె.మ—నీవట్లీ మహామహుని యాదరణంబునకుఁ బాత్రురాలవైతివేని నీయెదుటనున్న నీకష్టపరంపరలెల్ల మంచువిడిపోవునట్లు విడిపోవుట నిక్కము.

చంద్ర—మహాత్ములారా! మీయాజ్ఞానుసార మట్లే ప్రార్థించెదను.

నారదమునీంద్రా! నా పూర్వజన్మవాసనాబలంబింకను నన్ను విడువలేదంటి రదియెద్దియో సెలవీయ వేడెదను.

నార.-- మానినీమణీ! ఈమహానుభావుఁడు రామావతారంబున నున్నప్పుడీవొక బ్రాహ్మణుఁడవై పరమభక్తుండవై యుండి, నాకంటెపరమభక్తాగ్రేసరుం డీరేడులోకంబులయందు లేడని గర్వించి హనుమదాదులభక్తిని నిరసించుటయేగాక లక్ష్మణవిభీషణాదులనుగూడ గణింపని గర్వముతోనుండి ముక్తినొసంగుమని శ్రీరాముని గోరితివి. నీగర్వమడంచిగాని నీకు ముక్తినొసంగుటకు వీలులేదని పరంధాముండు చెల్పెను. తరువాత నీవీజన్మమెత్తి పతివ్రతవైయుండి పతివ్రతామణుల బూరికిఁ గొనవైతివి. వారినెల్ల నిందించితివి. ఇప్పుడు నీగర్వప్రాయశ్చిత్తమైనది. ఇది నీ జన్మరహస్యము. పూర్వజన్మవాసనాబలం బెంతెంతటివారికినిఁ బోదు. ఆపరమేశ్వరుని యనుగ్రహము నీపైనున్నది గావున నీవిప్పటికైనఁ దరించితివి. ఆతనిని సేవించి ముక్తిబడయుము.

చంద్ర--దేవా! దేవకీనందనా!

దండకము.

శ్రీకృష్ణకృష్ణా! జగత్త్రైకనాథా! రమానాథ! యోబాలకృష్ణా! నినుఁ గీర్తిసేయంగ నే నెంతదాన౯ బరంధాముఁడవంచెంచ కెన్నని నిందించితి౯ నిన్ను మూఢాత్మనై గర్వరూఢాత్మనై పాపవారాసిలోఁజిక్కితి౯ నాదుగర్వంబు సర్వంబు సంహారమున్ జేసి రక్షించు మోదేవదేవా! మహామేయరూపా! కృపాసింధు! మాంపాహి మాంపాహి యంచెంతయోదీనత౯ వేడుచున్నాను, స్వామీ! పరాకేల? మీనంబవై వేదముల్ దెచ్చి యావేధకర్పించి లోకంబుల౯ బ్రోచియున్నావె కూర్మంబవై మందరంబాసముద్రంబులో

క్రుంగిపోకుండ నీమూపుపై నిల్పవే, శ్రీజగన్మోహినీరూప ధారుం
డవై క్రూరదైత్యాధముల్ గిండ్లలోగారమున్గొట్టి పీయూషమెల్లన్
సురానీకమే ద్రావగాఁ జేయవే, భూమినిన్ జుట్టి, యీ లేమలోకం
బులన్బట్టి బాధించుచున్నట్టి యాక్రూరదైత్యాధమున్ జంపగా
శ్రీవరాహావతారుండవై లోకముల్ బ్రోవఁగాలేవె? నీభక్తునిన్బట్టి
వేధించి, బాధించి- సాధించిమర్దించుచున్నట్టి యాక్రూరదైత్యాధముం
డౌహిరణ్యాక్షుసోదర్యునిన్బల్లుమార్పంగలో నెంచి శ్రీనారసింహుండవై
స్థంభమందుద్భవింపంగలేదే, మహాభక్తునిన్ గావగాలేవె, యారాక్ష
సున్ ద్రుంపఁగాలేవె సర్వాలోకాళికిన్ సౌఖ్యమున్ గూర్పగాలేదె వా
మ్నావతారుండవైయాబలిన్ ద్రొక్కి పాతాళలోకంబులోనుంచి, ఆ యిం
ద్రునిన్ గావఁగాలేవె, రాముండవై విప్రధర్మంబులన్ వీడి పెన్గొడ్డలిన్
దాల్చియుద్యోమమారుల్ కుమాకాంతులన్ బట్టిసంహారమున్ జేసియీ
భూమినమాసింమునికున్ దానమర్పింపఁగాలేదె? శ్రీరామచంద్రుండవై
లోకవిద్రోహులైనట్టి యారాక్షసాళిన్ వడిన్ ద్రుంచి, లోకంబులం
బట్టి రాపెట్టి సాధించి యేడ్పించుచున్నట్టి యారావణున్గొట్టి సర్వాలో
కంబులన్ శ్రేయమున్ బొందఁగాఁజేసి, కృష్ణావతారుండవై మహా
మోహరూపుండవై యిట్టె కాళీయమర్దంబుగావించి, గోవర్ధనంబెత్తి,
కంసాదులన్ ద్రుంచి, నీభక్తునిన్ బట్టి బాధింపగానెంచి సాధించుచున్నట్టి
దూర్వాసుగర్వంబు సర్వంబు ఖర్వంబుగాఁజేయ నీచక్రమున్ బంపి
దూర్వాసుగర్వంబుబోకార్చితే నిన్ను బ్రాణంబుగా నమ్మియున్నట్టి
భక్తాళికేలోపముల్ గల్గకుండంగ రక్షించుచున్నట్టి యోసామిదీనార్తిదీ
నంబుత్రో నిన్ను బ్రార్థించుచున్నాను నీదాసదాసీమణిన్ నన్ను రక్షిం
చి నాగారవంబున్ వెసన్నిల్పి, నాకాంతునిన్ నాకు జూపించి, రక్షిం
పవే, యాపదల్ బాపవే, మోదముల్గూర్పవే, నీమహామాయ సంతం
బు గావించి నీపాదదాసిన్ ననున్ బ్రోవు మోదేవదేవా! రమాసన్ను

తా! సద్యశోపూరితా! దేవకీనందనా! నమస్తే. నమస్తే. నమః.

13 వ అనుబంధము.

(అని పాదములపై మఱలఁబడును.)

4 పె-మ —కృష్ణా! నీయట్టి మహామహులకు నాబోటి క్షుద్రురాలెంచి గింపవలసినది లేదు.

* క. జనములు నిను సేవింపని
దినములు వ్యర్థంబు లగుచు । దిరుగుచునుండన్
దనువులు నిలకడ గావట
వనములలో నున్ననైన । వనరుహనాభా.

శా. నిన్నున్ జూచుచు నిన్నెగొల్చుచునుని । న్నే ధ్యానముల్ జేయుచున్
యెన్నం డేమఱనట్టి మానివరులే । యీసర్వమున్ మిథ్యయం
చెన్నన్ జాలక మోసపోయెదరు గా । దే యట్టి దీయింతి మి
మ్మెన్నన్ జాలక మోస పోవుటది లె । క్కే బోరివ ధర్మంబగున్.

[శీఘ్రముగా మాలిని ప్రవేశించును.]

మాలి—అమ్మా! నీ తలతిక్క తీరినదా? శ్రీకృష్ణుండు పరంధాముండుగాని కేవల మనుష్యుండుగాడని నేజెప్పలేదా? అట్లుజెప్పినప్పుడు నన్ను నిందించితివిగాదా? ఈనాటికైన నిందున్న రహస్య మెఱింగితివా?

14 వ అనుబంధము.

చంద్ర—దేవా! నన్నురక్షించి నీదివ్యదర్శనం బొసంగుము.

కృష్ణ—(చంద్రముఖిని లేవదీసి) రాధా! ఏమందువు?

రాధ—స్వామీ! నీభక్తురాలికోర్కె నాదరింపుమందును.

*నార—దేవా! ఆమె గర్వపరిహారమైనది గావున క్షమించుట కర్తవ్యము.

3 పె-మ—నారాయణా! నీమహామహిమ కడ్డేమున్నది. ఆమెను రక్షింపుము.

కృష్ణు—చంద్రముఖీ! నీభర్తను నీవు గుర్తింపఁగలవా?

చంద్రి—దేవా! మఱల నన్నుఁ బరీక్షింపదలంచితిరా? నీయనుగ్రహము లేనినాఁడు నాపతిని నేను గుర్తింపఁగలనా? దేవా! నా పతిని నాకు నీవే జూపింపవలయును.

కృష్ణు—చంద్రముఖీ! ఇటురమ్ము.

చంద్రి—(సమీపించి) దేవా! ఏమిసెలవు?

కృష్ణు—(కన్నులుదుడిచి) వీరిలో నీపతి యెవ్వఁడో యిప్పుడు గుర్తింపుము. (ఏనముందుగురు మాయావేదవ్రులుఅంతర్థానముగుదురు)

చంద్రి—కృష్ణా! కృష్ణా!

తే. గీ. నీమహామహిమంబు వర్ణింపఁదరమె
నన్నుబోలిన యజ్ఞాని । కెన్నడైన
నూహనూత్రిన సర్వంబు । నుద్భవించి
నంతలోబోవు నిన్నెన్న । నెంతదాన.

శ్లో॥ లక్ష్మీకళత్రం లలితాబ్జనేత్రం
పూర్ణేందువక్త్రం పురుహూతమిత్రం
కారుణ్యపాత్రం కమనీయగాత్రం
వన్దేపవిత్రం వసుదేవపుత్రమ్॥

కృష్ణు—చంద్రముఖీ! ఇకనైనను జ్ఞానముకలిగి మసలుకొమ్ము ఐహిక మొప్పటికిని శాశ్వతముగాదని యెఱుఁగుము.

తే. గీ. ఘనపతివ్రతలకు నైన । మునులకైన
మరణ మనుమాట తప్పదో । మగువమిన్న
మరణమున్నట్టి యెల్లరున్ । స్థిరముగాను.
బరుని ప్రార్థించి ముక్తిని । బడయవలయు.

నీకు బాళముచెప్పుటకే యిట్టి పన్నుఁగడ బన్నితిని. అంతయు సరియయ్యె. నీభర్త నీయింటియందే వ్రేపల్లెలో నున్నాడు. ఆతఁడును నీకొఱకై వచ్చుచున్నాఁడు. బాటమధ్య నీవృత్తాంతమంతయువినును. ఇంకొక్క ఘడియలో నీభర్త వచ్చి నిన్ను గలిసికొనును. మావచ్చినపని యైనది గావున మేమింక వెడలెదము.

చంద్ర—దేవా ! అనుగ్రహింపఁ బడితిని.

15 వ అనుబంధము.

కృష్ణ—నారదా ! నీమనోభీష్టము దీరినదా ?

నార—దేవా ! నీయనుగ్రహ మున్నవారికి లోపము లెట్లొదవును?

రాధ—దేవా ! ~~ఈ~~మహాసాధ్వి మీదివ్యరూపదర్శనోత్సాహినియై యున్నది. ఆమె యభీష్టశిద్ధి నొనగూర్పరా ?

కృష్ణ—తప్ప కొసంగెదను.

(రాధాకృష్ణులు నిష్క్రమింతురు.)

[వేదవ్రుఁడు ప్రవేశించును.]

వేద—ప్రియా ! నీజన్మ తరించినది. నీవలన నాజన్మ తరించినది. ధన్యుడనైతిని. శ్రీకృష్ణభగవానుఁడు నన్ననుగ్రహించి నాకమితపాండిత్య మొసంగెను.

[తెరలో పెద్ద కలకలము. తెర యెత్తబడును. క్షీరసాగరమున శేషపాన్పుపై శ్రీమన్నారాయణమూర్తి లక్ష్మీసమేతుఁడై యుండును. అందఱును స్తుతింతురు. తెఱ వ్రాలును.]

పెద్ద—అమ్మా ! నీమహామహిమవలన మాజన్మలు తరించినవి. మాయదృష్టమునకు మేరలేదు. మాకు సెలవొసంగుము.

చంద్ర—మంచిది. పోయిరండు.

(పెద్దమనుజులు నిష్క్రమింతురు.)

చంద్రి—కృష్ణా! కృష్ణా!

*మ. సరసాపాంగతరంగరంగితవిలా । స ప్రోక్షచే నగ్గమై
మరుబారిఁ బలగుబ్బలుబ్బి పులకిం । పం గ్రొమ్ముకుల్ పేడఁ ద
త్తరపున్మేల్ సివమెత్తి వృత్తిలిన కాం । తాపాళి లాలించు బి
త్తరపున్నవ్వు మొగంబునుం గలుగు ధూ । ర్తస్వామి గీర్తించెదన్.

*ఉ. నామదినామజంతు భవ । నత్రియ మోహనరూప ధేయు రా
ధామదిరేక్షణాపరిణ । తస్తనభారవిధేయు భోజక
న్యామహనీయ విభ్రమ ర । సాస్పదవిగ్రహ సౌకుమార్య లీ
లామధురాధరస్మితక । లాపుఁ గళాగురువర్యు నెప్పుడున్.

(చేతులు జోడించి)

శ్లో॥ సాయఙ్కాలేవనాన్తే కుసుమితసమయే సైకతే చన్ద్రికాయాం
త్రైలోక్యాకర్షణాఙ్గం సరనరగణికా మోహనాపాఙ్గమూర్తిమ్
సేవ్యం శృఙ్గారభావైర్నవరసభసి త్రైగోపకన్యా సహస్రై
ర్వన్దేఽహం రాసకేళీరతమతి సుభంగం వశ్య గోపాలకృష్ణం॥

తెఱ వ్రాలును.

ఇది పంచమాంకము.

సర్వము సమాప్తము.

అనుబంధములు.

1. వ. అనుబంధము.

నార— దేవగాంధారిరాగము - ఏకతాళము.

ప॥ నారాయణ - నారాయణ - నారాయణా

అ॥ ప॥ దీనావన - దిక్కునీవె - గావరావె॥ నారా॥

చ॥ 1. పతితపావన - భక్తపోషణ

పాపహరణ - గావుమసత్కరుణ॥ నారా॥

2. సతతంబును నీ - చరణకమలములే

మతినమ్మిన నీభక్తుల - మనుపుము పెనుదయ॥ నారా॥

---

2. వ. అనుబంధము.

నార — శంకరాభరణరాగము — ఆదితాళము.

ప॥ సర్వలోకేశా! - ఈశా! సుప్రకాశా!

అ॥ సర్వము నీకే - యెఱుకా! సర్వేశా!॥ సర్వ॥

చ॥ 1. పాపభూయిష్ఠము బరగు లోకంబుల

కాపాడవే యోకరుణాసాగర॥ సర్వ॥

2. తాపసమందారా - తగనిగర్వముతో

నలరు చంద్రముఖి - గర్వ ముడుపరాదే॥ సర్వ॥

3. భక్తజనమందారా - పాపహరా

నీ నామం బెద దలంచిన - నిఖిలపాపము లడగు॥ సర్వ॥

---

3. వ. అనుబంధము.

రాధ— హంసధ్వనిరాగము—ఆదితాళము.

ప॥ ఎన్నడు లభించునో - యీజన్మ తరింపంగ॥ నాక॥

అ॥ ప॥ కంజదళేక్షుని పద - కమలసేవ నా॥ కెన్న॥

చ॥ 1. లీలామాత్రవినోదుండై - లీలల బచరించెడి యా
కాళీయమర్దనుని పద - కమలసేవ నా॥ కెన్న॥

2. సంసారసాగరమును - దరియింపంగ జేసెడి యా
కంససూదనుని పద - కమలసేవ నా॥ కెన్న॥

3. నిత్యానిత్య వివేకియై - నిర్గుణబ్రహ్మమగు నా
సత్యస్వరూపు పద - చరణసేవ నా॥ కెన్న॥

---

4. వ. అనుబంధము.

రాధ — ఫీల్వారాగము — ఆదితాళము.

ప॥ ఎంతపాటి భాగ్యమా! యీనిర్భాగ్యురాలి॥ కంత॥

అ॥ ప॥ చెంతజేరి - శ్రీహరుని సేవించి తరించు॥ నంత॥

చ॥ పతితపావను! పాపవిమోచను పదములంటి
సతతంబును - గొల్చుచు - తరించు॥ నంత॥

సాకీ—మునిజనమందారుఁ
ఘనగుణగణధీరుఁ
మనుజులోకమందారుఁ

మిశ్ర—కనుముదమున సేవించు గనుదమ్ముల గాంచుచు
మొకమొక బూజించుచు. నీకుగొల్చి తరించు॥ నంత॥

---

5. వ. అనుబంధము.

రాధ— పున్నాగరాగము-ఏకతాళము.

ప॥ ఎఱుగనైతినే - నేనెన్నఁడెఱుగనైతినే॥

అ॥ ప॥ చెలియా! నాగతియిట్లగునని కలనైన॥ నేనెఱు॥

చ॥ 1. తనపాదములే నా - మనమునవిల్పి
యనయముసేవించు నా - కయ్యో యిట్లగుననీ॥ యెటు॥

2. మానినీమన్మథుసేవ - మనమునవిడువక
బూనిచేయుచున్న నా - పుణ్య మిట్లగుననీ॥ యెటు॥

3. మన్నించెడి శ్రీకృష్ణుని - నెన్నుచు మోదంబున
నిన్నాళులు సేవించి సేవ - కిట్టిఫలంబని యెటు॥

---

6. వ. అనుబంధము.

వేద — జంఝూటిరాగము — ఏకతాళము.

ప॥ సెప్పవేమె? నాకుసెప్పవేమి?

అ॥ ప॥ ఒప్పులాడివచ్చినట్టి - గొప్పసిక్కదేంగొ నాకు॥ సె॥

చ॥ 1. సెప్పినంత - ఆర్చిబట్టి
ముప్పుతిప్పలాను - బెట్టివత్తు॥ సెప్ప॥

2. యెట్టిదాన - యేమపెందుకు
బుట్టసితక - మొడిచివత్తు॥ సెప్ప॥

3. సెప్పినంత ఆళ్ళబట్టి - సెప్పులతోడసావగొట్టి
తప్పకుండ కాళ్ళకాడ - నిప్పుడె పడవేతువేగ॥ సెప్ప॥

---

7. వ. అనుబంధము.

రుక్మి — ధన్యాసిరాగము — ఏకతాళము.

ప॥ నీమహామహిమెటుగ నాకువశమా!

అ॥ ప॥ నిఖిలలోకేశ - సర్వేశ నిర్గుణ దివ్యతేజ॥ నీమ॥

సాకి — సర్వలోక సృష్టిస్థితిలయకారకా
సాధుజనావనపాలకా

సతతభక్త హృన్నివాసకా
సర్వపాప వినాశకా
మిశ్ర—సాధుహృదయలోలా - రాధికాహృదయలోలా
నీచెంతనె బడియున్నను- నీసేవనే జేయుచున్న॥ నీమ॥

---

8. వ. అనుబంధము.

చంద్ర— నీలాంబరిరాగము — ఏకతాళము.

ప॥ ఎటుబోవునో!

అ॥ ప॥ ఈపాపము నా - కెటుపోవునో॥ ఎట॥

చ॥ 1. ఎఱుగకపరుల - బరుషములాడి
యురకగడియించిన - యీ పాపము నా॥ కెటు॥

2. ఘనపతివ్రతనని - మనమునదలంచుచు
ఘనులనిందించిన - కల్మషమిపుడయ్యో నా॥ కెటు॥

3. నాచరితమువిని - నవ్వరెలోకులు
ఛీఛీ యీబ్రతుకింక - కాల్పనా కూడనిపాపం॥ కెటు॥

చంద్ర— 9 వ. అనుబంధము.

ఫరజురాగము—ఏకతాళము.

ప॥ తగునా! నాథా! త్వాదృశులిటులబలుక॥ తగు॥

అ॥ ప॥ సత్సతీమణియని - నుతికెక్కినదన్నిటులన॥ తగు॥

చ॥ 1. మగండవైన నీమీాదనె - మనముంచుకపై
జగమెఱుగనట్టి - సాధ్వియనుచుం దలంపక॥ తగు॥

2. పలుమాగులు నిటుల - బల్కి పాపంబును నా
దలపైనిఁజూచుట - ధర్మమె తమవారికి॥ తగు॥

3\. గోపాలుఁడు పిటకివాఁడు - మాలిని యబలామణి
నీరలోఁ బయలు దేఱ - వెఱచినసత్సతిని నిటులు తగు॥

10\. వ. అనుబంధము.

3 మా-వే— తోడిరాగము—ఏకతాళము.

ప॥ రామె రామె సిన్నదాన - రామె రామె కుఱ్ఱదాన॥ రా॥

అ॥ ప॥ రామె రామె సిన్నదాన - రామె రామె యింటిదానా॥ రా॥

చ॥ 1. ఎందేవ్వూసాడవు - యిందెవడేనీమగఁడు
సందుం బెదాబెయ్య - జాలియున్నావు॥ రామె॥

2\. పుత్తిగట్టినమొగుడియెంట - ఒత్తేనేమంసిదే
సత్తువపూని తనన్నా - సచ్చినట్టులోత్తావా॥ రామె॥

3\. పైవోళ్ళనిన్నిట్టు - పడలాగుసుంటేని
నేవూరుకుంటూనా - నోటగడ్డిపెట్టుకొని రామె॥

11\. వ. అనుబంధము.

2 మా-వే—యెఱుకులకాంభోజిరాగము—ఏకతాళము.

ప॥ ఏంటేయీవేసము ఇది - యేంటే॥

అ॥ ప॥ యీ-యీ-పలుకులేంటే-యీ - యీకులుకులేంటే
యీ-యీతళుకులేంటే యీ-యీ - యల్లరేంటే॥ ఏంటే॥

చ॥ 1. పతిరతనన్నావు - గతినీవనియన్నావు
సతతమ్ము పైమగల - సరసకుజేరావు॥ యేంటే॥

2\. మగఁడుమగడంచును - వగలెన్నోజూపుచు
మగనికంట్లో కారం - మట్టెజల్లేశావు॥ యేంటే॥

3. పైయేసమేశావు - పాపానికొడిగట్టావు
పైయెదవలందరిని - భమదీరతూశావు! యేం జే!

---

12. వ. అనుబంధము.

7 మా-వే — సింధుకన్నడరాగము — ఆదితాళము.

ప॥ ఎగిసెగిసితన్నగా - సిగబట్టికోయనా
అ ప॥ వగలాడిచెప్పవేమె? - మగండెవ్వడిందులోన॥ ఎగి॥
చ॥ 1. మెడబట్టిగెంటనా - పిడిగుద్దులేయనా
గడుసబ్బకూతురా - కాల్చివాతెట్టనా॥ ఎగి॥
2. గుండపిండిచేయనా - కొఱతవేసిచంపనా
బండముండా నిన్నుబట్టి - పైచర్మమొలవనా? ఎగి॥

---

13. వ. అనుబంధము.

చంది — ఆనందభైరవి రాగము — ఏకతాళము.

ప॥ అనఘపాలన - భువనమోహన! ఆదరింపుమా!॥ అన॥
అ॥ ప॥ మునిమునినుత - సద్కృపకరణ బూనియుంచుమా; అన॥
చ॥ 1. నీలదేహా - కలుషదనుజదాహా
కమలాలయ - హృన్నివాస - కనకచేల॥ అన॥
2. దనుజకంఠీలుంఠనా - తపసిలోకవాసా
ఘనకరుణను - గాపాడుము - నీదాసిని॥ అనఘ॥
3. సతతము నీపద - పద్మంబులభజియింతును
గతియంటిని - కాపాడుము - కరుణాసాగర; అన॥

14. వ. అనుబంధము.

మాలి— కేదారగౌళరాగము—ఆదితాళము.

ప॥ తెలసెనా! నీకు, తెలసెనా!

అ॥ ప॥ శ్రీరమాధవునిచరితము నేటికైన॥ తె॥

చ॥ 1. కలికి యాతనిపద - కమలమందున
తలవాల్చిమ్రొక్కుము - గలుగుశుభములు॥ తెల॥

2. పరునిగొలువని - పాపమతులకు
దురితములునంటి - దుఃఖవార్ధిముంచునని॥ తెల॥

3. ధర బతివ్రతనడి - గిరువమంటనుకలుగు
నురుతరంబగుకష్ట - మురకవిడవనినేడు॥ తెల॥

---

15. వ. అనుబంధము.

చంద్రి—ప॥ సంతసించితినో - దేవా! నే॥ సం॥

అ॥ ప॥ నామందబుద్ధిపోగొట్టి - బోధించితివని॥ సం॥

చ॥ 1. నీనామంబెద - దలచిన
నిన్నే మదినుతి - యించిన
దురితము ల - డంగును
స్థిరయశమది - లభియించును॥ సం॥

2. నిన్నెప్పుడు - గీర్తించెద
నాగర్వంబెద - బోనాడెద
సాదరమతి న - గ్రాహ్యము
సాధుహృదయలోలా - సన్మునిసన్నుతలోల॥ సం॥

ప్రతాపరుద్రీయము

[గ్రంథకర్త:—సోమరాజు రామానుజరావుగారు]

ఇంతట పెరుమాళ్ళశాస్త్రి ఢిల్లీనుండి తురకలచే యవమానింపబడి క్రోధముతో వచ్చుటయు, విద్యానాథకవి ప్రతాపరుద్రమహారాజు దర్శనమునకై బయలుదేరుట, ప్రతాపరుద్రమహారాజు అడవిపేటకై వచ్చెదనుట, యుగంధరమంత్రి తీర్థయాత్రలకు [illegible] రాజ్యతంత్రమంతయు తన తమ్మునికి జనార్దనమంత్రి కప్పగించుట, రాజు [illegible] యవనసేనలను [illegible] ఢిల్లీనుండి తురకదండు కోటకొట్టుటకై వచ్చుట [illegible] అందు ప్రతాపరుద్రుడు [illegible] సమరంబున తురకలకు తురకదండు [illegible] బద్ధుంజేయుట, ప్రతాపరుద్రుడు గొల్కొండ కోటయందు తురకలున్న [illegible] ములను తప్పించి తురకదండుపై [illegible], తురకలు అతిచమత్కారపు మాటలచే [illegible] రాజును పట్టుకొనుట జనార్దనమంత్రి రాజును పట్టుదురన్న [illegible] ముచే [illegible] దొంగలుగాని ఇల్లకట్టులుగాని లేకుండ [illegible] చేయుట, జనార్దనమంత్రి [illegible] దొంగిరి తురకలు మాట్లాడి అందు రాజు చిక్కించుకొని [illegible] గొంపోవుచుండుట, విద్యానాథుండు రాజునుగొంపోవుచుండిరని తెలిసి గోదా[illegible] దాటి రాజున్న పడవనెక్కి రాజుతో రహస్యముగా సంభాషించుట, యుగా[illegible] జనార్దనమంత్రితో చెప్పుట, యుగంధరుడు ప్రవేశము, రాజును తురకలు తీసు[illegible] [illegible] కొంత [illegible] దైర్యమును తెచ్చుకొని చాకలిపేరిగాడని రాజు[illegible] ట, పేరిగాని తమాషాలు [illegible]. రాజును ఏకాంతములలో తెచ్చుటకని [illegible] ప్రతిజ్ఞచేసి పిచ్చివానివేషముతో ఢిల్లీ ప్రవేశించి "ఢిల్లీసుల్తాన్ పట్టపు రాణి" అని కేకలు వేయుచు ఊరంతయు తిరుగుట, పిచ్చిమాటలు [illegible] చేయుట. పెరుమాళ్ళశాస్త్రి రాజుకొరకై మారువేషమున [illegible] ప్రవేశించి [illegible] అనేక [illegible] [illegible], ఢిల్లీలో పిచ్చివాడగు యుగంధరుని కేకలు అల్లరులు తమాషాలు చూ[illegible]. యుగంధరుడు ఢిల్లీప్రవేశించి అనేకమారురూపాంతరములనెత్తి [illegible] తన [illegible] ఢిల్లీరాజుకు [illegible] చేయుట, [illegible] సమయమందు [illegible], [illegible] మందిరములను [illegible] [illegible].

[illegible], బుక్కునెల్లూరు, భీముడోలు, [illegible]

[illegible]

కంచర్ల శ్రీ [illegible] య్య.